నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
శనివారం 10-2-2024 పేజీలు 6
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం శ్రీకాకుళం



# ఘనంగా అప్పన్న తెప్పోత్సవం





**సింహాచలం,ఫిబ్రవరి9 మేజం న్యూస్:** పుష్యబహుళ అమావాస్యని పుర స్కరిం చుకుని శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి తెప్పోత్సవం (నౌకావిహారం) శుక్రవారం సాయంత్రం కొండదిగువ వరాహ పుష్కరిణిలో జరగనుంది. స్వా మి ఉత్సవమూర్తి గోవిందరాజ స్వామికి వేణుగోపాలస్వామి అలంకరణ చేసి శ్రీదేవి, భూదేవి సమేతంగా శుక్రవారం మధ్యాహ్నం 4 గంటలకు సింహగిరి నుంచి కొండదిగువకు మిగతా 2లో

# ఆడుదాం ఆట టాలెంట్ వెలికి తీసే వేట

## రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి ఆర్.కె. రోజా విశాఖ వేదికగా ఐదు రోజుల పాటు సాగనున్న ఆడుదాం - ఆంధ్ర రాష్ట్ర స్థాయి



ఏపీలో క్రీడా రంగానికి పెద్దపీట వేశామని ఉద్ఘాటించిన మంత్రి ఆర్. కె. రోజా



**విశాఖపట్టణం, ఫిబ్రవరి 09, మేజర్‌న్యూస్ :** ఆడుదాం - ఆంధ్ర రాష్ట్ర స్థాయి క్రీడాపోటీలు విశాఖ వేదికగా శుక్రవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. 26 జిల్లాల నుంచి విచ్చేసిన క్రీడాకారులు, అధికారులు మిగతా 2లో

# ఘనంగా రథసప్తమి వేడుకలకు ఏర్పాట్లు

## 80ఫిట్ రోడ్లో వాహనాల పార్కింగ్-రథసప్తమి వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు-80ఫిట్ రోడ్లో వాహనాల పార్కింగ్ పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించండి ఆర్డీఓ సి.హెచ్. రంగయ్య



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** ప్రత్యక్ష దైవం, ఆరోగ్య ప్రదాత శ్రీ సూర్యనారాయణ స్వామివారి రథసప్తమి వేడుకలు పండగ వాతావరణంలో ఘనంగా జరుపుకోవాలని ఆర్డీఓ సి. హెచ్. రంగయ్య పేర్కొన్నారు. ఫిబ్రవరి 16న జరుగునున్న రథసప్తమి వేడుకల ఏర్పాటులో భాగంగా శుక్రవారం అనివేటి మండపంలో ఆర్డీఓ అధ్యక్షతన సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దర్శనం కోసం వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండ చేపట్టనున్న ఏర్పాట్ల పై ఆర్డీఓ రెవిన్యూ, పోలీసు, రవాణాశాఖలకు ఆలయ ఈవో డి.ఎల్.వి.రమేష్ వివరించారు. ఆర్డీఓ మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అరసవిల్లి రథసప్తమి వేడుకలు నిర్వహించనున్నట్లు, క్యూలైన్లు, ప్రసాదాల పంపిణీ తదితర చర్యలు చేపట్టాలని, ఫిబ్రవరి 15వ తేదీ అర్ధరాత్రి నుండి పూజా కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయని, ప్రశాంత వాతావరణంలో వేడుకలు నిర్వహిం చుటకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని పేర్కొన్నారు. రథసప్తమి దృష్ట్యా దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. మెడికల్ క్యాంపులు ఏర్పాటు, నిరంతరం విద్యుత్ అందేలా చర్యలు చేపట్టాలని మిగతా 2లో

# ప్రమాద రహిత జిల్లాగా విశాఖ రూపుదిద్దుకోవాలి

## -ఆకాంక్షించిన జిల్లా కలెక్టర్ మల్లిఖార్జున, పోలీస్ కమిషనర్ రవిశంకర్- సీఎస్ఆర్ నిధులతో కొనుగోలు చేసిన 32 ట్రాఫిక్ మోటార్ సైకిళ్లు, క్రేన్ వాహనం ప్రారంభం




**విశాఖపట్నం, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోనే విశాఖపట్నం ప్రమాద రహిత జిల్లాగా రూపుదిద్దుకోవాలని జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున, పోలీస్ కమిషనర్ డా. ఎ. రవిశంకర్ ఆకాంక్షించారు. ఆర్.కె.బీచ్ కాళీమాత టెంపుల్ వద్ద ఆర్సలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా సిఎస్ఆర్ నిధులు రూ.57 లక్షలతో కొనుగోలు చేసిన 32 మోటార్ సైకిల్స్, ఒక క్రేన్ వాహనం ప్రారంభోత్సవ కార్యక్రమం విశాఖ సిటీ పోలీస్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం జరిగింది. జిల్లా కలెక్టర్ ముఖ్య అతిధిగా హాజరై పోలీస్ కమిషనర్ తో కలిసి 33 (32ం1) వాహనాలకు పచ్చ జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రూ.30 కోట్లు వెచ్చించి రహదారి ప్రమాదాలు, ట్రాఫిక్ నివారణ కొరకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని అన్నారు. పోలీస్, జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యలతో 2022 సం.కంటే గతేడాది రహదారి ప్రమాదాలు, సైబర్ క్రైం గణనీయంగా తగ్గుముఖం పట్టాయన్నారు. 2023సం.రం రహదారి ప్రమాదాలమిగతా 2లో

# ఓటర్ల సవరణకు వచ్చిన దరఖాస్తులను వారం రోజుల్లోగా డిస్పోజ్ చేయాలి



**విజయనగరం బ్యూరో, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్ :** ఓటర్ల సవరణకోసం అందిన ఫారం 6, 7,8, డిస్పోజ్ చేయడానికి వారం రోజులు గడువు మాత్రమే నని, వారం దాటి పెండింగ్ ఉండకూడదని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. ఫారం 7 లు జిల్లా ఎన్నికల అధికారి పంపాలని , మిగిలిన ఫారాలు ఈ ఆర్ ఓ స్థాయి లో వారే పరిష్కరించాలని స్పష్టం చేశారు. శుక్రవారం కలెక్టర్ ఈ ఆర్ ఓ లు, ఏ ఈ ఆర్ ఓ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎన్నికల పనుల పై సమీక్షించారు. ప్రతి ఫారం క్షున్నంగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి మిగతా 2లో

# విశాఖ సెంట్రల్ జైలు నుంచి కోడి కత్తి శ్రీను విడుదల

## - ఎస్సీ సెల్ నాయకులతో బుడుమూరి గోవింద్



ఆరిలోవ, ఫిబ్రవరి 9,( మేజర్ న్యూస్ )జనపల్లి శ్రీనివాస్ ఏలియాస్ ( కోడికత్తి శ్రీను ) కి బెయిల్ మంజూరు కావడం పై విశాఖ పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బుడుమూరి గోవింద్ విలేకర్ల సమావేశం లో ఏపీ హై కోర్ట్ కోడికత్తి శ్రీను కి బెయిల్ మంజూరు చేయడం తో ఆనందం వ్యక్తం చేసారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లో అనేక ఘోరమైన దాడులు చేస్తున్న, హత్యలు చేస్తున్న త్వరగా బెయిల్ వచ్చేస్తున్నాయి కానీ ఈ కోడికత్తి శ్రీను కి మాత్రం ఐదున్నర సంవత్సరాల నుండి బెయిల్ రాకపోవడం వెనుక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెద్దలు హస్తం ఉన్నదని ఈ జగన్ రాజకీయ లబ్ది కోసం అన్యాయం కోడికత్తి శ్రీనుకి బెయిల్ పై జాప్యం జరిగిందని అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ మిగతా 2లో

# ప్రధాని మోడీ తీరును ప్రశ్నిద్దాం..రండి!

## విశాఖలో ఏఐసీసీ కార్యదర్శి ప్రణవ్ జా



**విశాఖపట్నం, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్ :** ప్రధాని మోడీ ఆధ్వర్యంలో ఎన్‌డీఏ ప్రభుత్వం చేస్తున్న అకృత్యాల్ని దేశ పౌరులుగా అందరం ప్రశ్నిద్దామని ఏఐసీసీ కార్యదర్శి, కమ్యూనికేషన్ విభాగ ఇన్‌చార్జి ప్రణవ్ జా కోరారు. అగ్నిపథ పేరిట ఉద్యోగాలంటూ నమ్మించి కేంద్ర ప్రభుత్వం చాలా మందిని మోసం చేసిందని, ఈ పోటీల్లో 50మంది ప్రాణాలు కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఢల్లీ నుంచి విశాఖ పర్యటనకు విచ్చేసిన ఆయన నగరంలోని ఓ హోటల్‌లో శుక్రవారం మీడియాతో మాట్లాడారు. దేశంలో అనేక చోట్ల సైన్యం ర్యాలీలు నిర్వహించినా ఇప్పటికే ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న వారెంతోమంది ఉన్నారన్నారు. హిమాచల్ ప్రదేశ్, కర్నాటక, తెలంగాణాలో విజయదుందుభి మోగించిన కాంగ్రెస్ పార్టీ ఏపీలోనూ అత్యధిక మెజార్టీ సాధించి అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. దేశంలో జరుగుతున్న అకృత్యాల్ని మిగతా 2లో

# బాలికపై లైంగిక దాడి చేసిన పెదనాన్నకు జైలు

## విశాఖ పోక్సో కోర్టు సంచలన తీర్పు



**విశాఖపట్నం, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్ :** అభంశుభం తెలియని రెండేళ్ల బాలికపై సొంత పెదనాన్నే లైంగిక దాడికి పాల్పడిన కేసులో విశాఖ పోక్సో కోర్టు శుక్రవారం సంచలన తీర్పు వెలువరించింది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కొమ్మాది సమీపంలోని బ్లాక్-12, ఫ్లాట్-53లో కండవతి కామేష్ (అలియాస్ రమేష్) అనే వ్యక్తి తన సోదరుడి కుమార్తె (2)ను మే, 2022లో తన ఇంటి మేడపైకి తీసుకు వెళ్లి లైంగిక దాడి ప్రయత్నించాడు. ఈ దృశ్యాన్ని చూసిన బాలిక అన్న జరిగిన విషయాన్ని బాధితురాలి తల్లికి చెప్పాడు. దీంతో బాలిక తల్లి కామేష్‌ను కొట్టడమే కాకుండా పోలీసులకు ఫిర్యాదు చేసింది. అప్పటి పోలీస్ కమిషనర్ శ్రీకాంత్ ఆదేశాల మేరకు అప్పటి దిశ పోలీస్ స్టేషన్ ఉమెన్ ఎస్ఐ రూపవతి రంగంలోకి దిగారు. అప్పటి ఏసీపీ ప్రేమ్ కాజల్ ఆధ్వర్యంలో రూపవతి కేసు దర్యాప్తు ప్రారంభించారు. వివరాలు ఆరా మిగతా 2లో

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**విశాఖపట్నం, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్ :** ఈ నెల 13వ తేదీన ఆడుదాం - ఆంధ్ర రాష్ట్ర స్థాయి ముగింపు వేడుకలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విశాఖపట్టణం రానున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున సంబంధిత ఏర్పాట్లను పరిశీలించారు. ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రద్యుమ్న, శాప్ ఎండీ ధ్యాన్ చంద్ర, పోలీసు అధికారులతో కలిసి పీఎం పాలెంలోని డా. వైఎస్సార్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంను ఆయన శుక్రవారం సందర్శించారు. అక్కడ పరిస్థితులను గమనించారు. ముఖ్యమంత్రి స్టేడియంలోకి రాక, క్రీడాకారులతో బృందా చిత్రాలు, ప్రజలతో మేమకం, అభివాదం తదితర కార్యక్రమాల నిర్వహణపై సంబంధిత అధికారులతో చర్చించారు. ముఖ్యమంత్రి సాయంత్రం స్టేడియంకు చేరుకొని ముందుగా స్టేడియంలో లోపల ఓపెన్ టాప్ వాహనంపై తిరుగుతూ ప్రజలకు అభివాదం చేస్తారని, అనంతరం కామెంట్ రూంకు చేరుకుంటారని ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రద్యుమ్న కలెక్టర్ కు తెలియజేశారు. తుది మిగతా 2లో



# రైతు ప్రయోజనాలే మొదటి ప్రాధాన్యత కావాలి

## - వ్యవసాయ సలహా మండలి సమావేశంలో కలెక్టర్ మనజిర్ జిలానీ సామూన్



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్ :** వ్యవసాయ సలహా మండలి తీసుకునే నిర్ణయాలు జిల్లాలో రైతాంగానికి విస్తృత ప్రయోజనం కల్పించేవిగా ఉండాలని జిల్లా కలెక్టర్ మనజిర్ జిలానీ సామూన్ అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం ఆయన జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ తో కలిసి జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశంలో వ్యవసాయ దాని అనుబంధ శాఖలు, జలవనరుల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. తొలుత సమావేశానికి హాజరైన అధికారులను పేరు పేరునా పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 70 శాతం ప్రజలు వ్యవసాయం దాని అనుబంధ రంగాలపై ఆధారపడి జీవిస్తున్నారని, రైతు ప్రయోజనాలే మొదటి ప్రాధాన్యతగా పనిచేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. వ్యవసాయంతో ముడిపడి ఉన్న అనుబంధ శాఖలన్నీ సమన్వయం చేసుకుంటూ సమిష్టిగా పనిచేయాలన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా ఆయా రైతాంగానికి పెద్ద ఎత్తున ప్రయోజనం చేకూరేలా చూడాలన్నారు. జిల్లాలో వ్యవసాయ, ఉద్యానవన పంటలు, పశు సంవర్ధక, మత్స్య, పట్టు పరిశ్రమ తదితర శాఖల తాజా పరిస్థితులను, సిబ్బంది వివరాలు, ఆయా శాఖల్లో ఉన్న ఖాళీల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పంటల మిగతా 2లో

# యువ నేత నారా లోకేష్ శంఖారావం సభ జయప్రదం చేయాలి

## అంకెల గారిడిగా రాష్ట్ర బడ్జెట్ టీడీపీ ఇన్‌చార్జ్ విజయచంద్ర ఆక్షేపణ



పార్వతీపురం ఫిబ్రవరి 9 మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ యువ నాయకులు జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఎన్నికల శంఖారావ సభను విజయవంతం చేసి శ్రేణులను రానున్న ఎన్నికలకు సమాయాయత్తం చేసే విధంగా నాయకులు కార్యకర్తలు ముందుకు రావాలని తేదేపా పార్వతిపురం నియోజకవర్గ ఇన్చార్జ్ బోనేల విజయ్ చంద్ర పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం నియోజకవర్గ తెదేపా కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నారా లోకేష్ యువగలం పేరిట రాష్ట్రవ్యాప్తంగా ప్రచార పర్వాన్ని కొనసాగించారని ఆ క్రమంలో మిగిలిన నియోజకవర్గాలలో శంఖారావం పేరిట రానున్న ఎన్నికలకు ప్రచార పర్వాన్ని కొనసాగింపుగా ముందుకు వెళ్తున్నారని అందులో భాగంగా ఈనెల 14వ తేదీన పార్వతీపురం నియోజకవర్గ కేంద్రంలో భారీ బహిరంగమిగతా 2లో

# రైల్వే ఉద్యోగులకు భద్రత అనేది జీవిత మార్గం

## -బాధ్యతను భుజాన వేసుకునే అభిరుచి పెంపొందించుకోండి సేఫ్టీ సదస్సులో వాల్తేరు డీఆర్ఎం సౌరభ్ ప్రసాద్



విశాఖపట్నం, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్ :భద్రత అనే జీవిత మార్గ బాధ్యతను భుజాన వేసుకునే అభిరుచిని ప్రతీ రైల్వే ఉద్యోగి పెంపొందించుకోవాలని వాల్తేరు డీఆర్ఎం సౌరభ్ ప్రసాద్ సూచించారు. విశాఖపట్నం రైల్వే స్టేషన్‌లో శుక్రవారం ఆపరేషన్స్ విభాగం నిర్వహించిన భద్రతా సదస్సులో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ రైల్వే డివిజన్‌లలో భద్రతకు గల ప్రాధాన్యతను తెలియజేస్తూనే రైల్వేలోని అన్ని విభాగాల్లో భద్రతా స్పృహతో కూడిన విధానం అవసరమని నొక్కి చెప్పారు. భద్రత అనేది నియమాల సమితి మాత్రమే కాదని, అది జీవన విధానమన్నారు. ప్రతి ఒక్కరూ తమ విధులను నిర్వర్తిస్తూనే బాధ్యతలను కూడా నిర్వర్తించాలనే అభిరుచిని పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. టీమ్ స్పిరిట్, బ్యాలెన్సింగ్ బాధ్యతల ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, ఉద్యోగ సంతృప్తి, నాణ్యమైన అవుట్‌పుట్‌కి ఈ కారకాలు ఎలా దోహదపడతాయో హైలైట్ చేశారు. ప్రతీ ఉద్యోగీ వారి పనిలో ప్రధాన అంశాలుగా భద్రత , సమయపాలనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఇన్‌ఫ్రా డీఆర్ఎం సుధీర్ కుమార్ గుప్తా, సీనియర్ డివిజనల్ మిగతా 2లో



# ఆడుదాం ఆట...టాలెంట్ వెలికి తీసే వేట

(మొదటి పేజీ తరువాయి)

రాజకీయ ప్రముఖుల సమక్షంలో బెలూన్లను ఎగురవేసి రాష్ట్ర పర్యాటక, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి ఆర్.కె. రోజా క్రీడా పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా శాప్ ఛైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రద్యుమ్న, శాప్ ఎండీ ధ్యాన్ చంద్ర, జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున ఇతర అధికార, రాజకీయ ప్రముఖులతో కలిసి జాతీయ పతాకాన్ని, శాప్ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. క్రీడాకారులందరి చేతా ప్రతిజ్ఞ చేయించారు. శాప్ అధికారులు తయారు చేసిన ప్రత్యేక ప్రకటనను చదవటం ద్వారా ఆడుదాం – ఆంధ్ర రాష్ట్ర స్థాయి క్రీడలు ఫిబ్రవరి 9వ తేదీ నుంచి విశాఖపట్టణం మహా నగరం వేదికగా ఆరంభమవుతున్నాయని క్రీడాకారుల కేరింతలు, హర్షధ్వనాల మధ్య రైల్వే మైదానంలో మంత్రి ఆర్.కె. రోజా ప్రకటించారు. అనంతరం అధికారులతో కలిసి 26 జిల్లాల నుంచి విచ్చేసిన క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర పర్యాటక, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి ఆర్.కె. రోజా క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. వారిలో ఉత్సాహం నింపారు. ఆడుదాం – ఆంధ్ర అనేది అందరి ఆట.. బంగారు భవిష్యత్తుకు బాట.. దాగి ఉన్న టాలెంట్ ను వెతికి తీసే వేట అని ఉత్తేజ భరితంగా మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం క్రీడా రంగానికి పెద్దపీట వేసిందని, క్రీడాకారులకు ఉన్నతమైన స్థానం కల్పించిందని పేర్కొన్నారు. 15,400 సచివాలయాల పరిధిలో వివిధ దశల్లో ఆడుదాం – ఆంధ్ర ద్వారా ఎంతో మందిని ఈ క్రతువులో భాగస్వామ్యం చేశామని గుర్తు చేశారు. క్రీడాకారులు తమ ఆటపై ఫోకస్ పెట్టాలని, ఉన్నత స్థానాలకు చేరుకునే వరకు విశ్రమించవద్దని మంత్రి రోజా సూచించారు. అందరి లక్ష్యం గెలుపే కావాలని, ఆ దిశగా నిరంతరం శ్రమించాలన్నారు. పురుషులతో సమానంగా మహిళలు కూడా ఆడుదాం – ఆంధ్రలో పోటీ పడుతూ తమ నైపుణ్యాన్ని చాటిచెప్పటం అందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. ఈ వేదికగా ఆడే ప్రతి క్రీడాకారుడి గెలుపు, ఒక ఊరు గెలుపు, ఒక నియోజకవర్గం గెలుపు, ఒక జిల్లా గెలుపు, ఒక రాష్ట్రం గెలుపు అని మంత్రి ఉద్ఘాటించారు. క్రీడాకారులకు అన్ని రకాలుగా ప్రభుత్వం నుంచి పూర్తి స్థాయి సహకారం ఉంటుందని, ఇప్పటికే క్రీడా రంగానికి ప్రాధాన్యం ఇస్తూ ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిందని, చర్యలు తీసుకుందని గుర్తు చేశారు. క్రీడాకారులకు ఏదొక విధంగా సహాయం చేయాలని, తోడ్పాటు అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎప్పుడూ పరితపిస్తుంటారని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

**బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి : బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి...!**

ఆడుదాం – ఆంధ్ర వేదికగా క్రీడాకారులు వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని శాప్ ఛైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి పేర్కొన్నారు. పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలని, చిన్నచిన్న కామెంట్లను పరిగణనలోకి తీసుకొని కుంగిపోవద్దని సూచించారు. జీవితంలో గెలుపోటములు సహజం వాటి గురించి అతిగా ఆలోచించి ఒక్కచోటే ఆగిపోవద్దని హితవు పలికారు. ఆడుదాం – ఆంధ్ర అనే అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మరిన్ని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. హార్డ్ వర్క్ విజయానికి తొలి మెట్టు.. కష్టం విలువ తెలుసుకున్న రోజు విజయాలు వాటంతట అవే వస్తాయని క్రీడాకారుల్లో ఉత్సాహం నింపారు. ఆడుదాం – ఆంధ్ర అనేది ఒక అద్భుతమైన సాధనం అని అభివర్ణించారు.

**పోటీతత్వం అలవర్చుకోవాలి : ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రద్యుమ్న...!**

రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రద్యుమ్న మాట్లాడుతూ క్రీడాకారులు పోటీ తత్వం అలవర్చుకోవాలని, తద్వారా భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. క్రీడాకారులకు మంచి నడవడిక, క్రమశిక్షణ అవసరమని, నిబద్ధతతో ఆడి విజయతీరాలకు చేరుకోవాలన్నారు. క్రీడాకారులు నిజాయితీగా ఆడాలని, ఈ వేదికను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంపైర్ల నిర్ణయమే తుది నిర్ణయమని దాన్ని క్రీడాకారులెవరూ ధిక్కరించరాదని ఈ సందర్భంగా హితవు పలికారు. అంపైర్లు కూడా నిష్పక్షపాతంగా వ్యవహరించి క్రీడలను సజావుగా నిర్వహించాలని చెప్పారు.

**రూ.120 కోట్లతో క్రీడా సంబరాల నిర్వహణ : శాప్ ఎండీ ధ్యాన్ చంద్ర..!**

క్రీడాకారుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు మరింత ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకుందని, దానిలో భాగంగా రూ.120 కోట్లు కేటాయించి ఆడుదాం – ఆంధ్రను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని శాప్ ఎండీ ధ్యాన్ చంద్ర పేర్కొన్నారు. డిసెంబర్ 26, 2023న ఆరంభమైన క్రీడలు 41 రోజుల నుంచి నిరంతరంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ నెల 13వ తేదీన విశాఖపట్టణంలోని డా. వైఎస్సార్ క్రికెట్ స్టేడియంలో ముగింపు వేడుకలు ఉంటా యని చెప్పారు. ఆడుదాం – ఆంధ్ర క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 37.35 లక్షల మంది రిజిస్టర్ చేసుకోగా అందులో 13.77 మంది మహిళా క్రీడాకారులు ఉండటం విశేషమని అన్నారు. ఎంపికైన ఐదు క్రీడాంశాల్లో గ్రామ, వార్డు సచివాలయాల్లో 3.30 లక్షల జట్లు, మండల స్థాయిలో 1.24 లక్షల జట్లు, నియోజకవర్గ స్థాయిలో 7346 జట్లు, జిల్లా స్థాయిలో 1731 జట్లు పాల్గొన్నాయని వివరించారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు 3.55 లక్షల మ్యాచ్ లు జరిగాయని వెల్లడించారు. చివరి దశ పోటీలైన రాష్ట్ర స్థాయి క్రీడలు విశాఖపట్టణం వేదికగా ఫిబ్రవరి 09 నుంచి 13వ తేదీ వరకు జరుగుతాయన్నారు. ఎనిమిది వేదికల్లో జరగనున్న ఈ క్రీడల్లో 26 జిల్లాల నుంచి 260 టీములు పాల్గొంటున్నాయని శాప్ ఎండీ వివరించారు. ఇప్పటి వరకు జరిగిన క్రీడల్లో విజేతలకు రూ.12 కోట్లతో బహుమతులు అందజేశామని, రాష్ట్ర స్థాయి విజేతలకు రూ.87 లక్షలతో బహుమతులు అందజేయనున్నామని పేర్కొన్నారు.

**విశాఖ మహానగరం చేసుకున్న అదృష్టం : జిల్లా కలెక్టర్**

ఆడుదాం – ఆంధ్ర రాష్ట్ర స్థాయి క్రీడలకు విశాఖ మహానగరం వేదిక కావటం అదృష్టంగా భావిస్తున్నానని జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున పేర్కొన్నారు. ఎన్నో విశిష్టతలకు నిలయమైన విశాఖలో ఆడుదాం – ఆంధ్ర మరొక విశిష్ట అంశంగా నిలుస్తుందని అన్నారు. ఇలాంటి మహోన్నతమైన అవకాశాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఇక్కడ భాగస్వామ్యమై విజేతలుగా నిలిచిన జట్ల సభ్యులకు సీఎస్కే, ఏసీఏ, ప్రొ కబడ్డీ, బ్లాక్ హాక్స్, శ్రీకాంత్, సింధు బ్యాడ్మింటన్, ఖోఖో అసోసియేషన్ల తరపున ప్రత్యేక శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. అందరికార్యక్రమంలో ఎమ్మెల్సీ వరుదు కల్యాణి, డీసీసీబీ ఛైర్మన్ కోలా గురువులు, మేయర్ గొలగాని హరివెంకట కుమారి, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, ఏడీసీ కె.ఎస్. విశ్వనాథన్, క్రికెట్ జాతీయ క్రీడాకారుడు శ్రీకర్ భరత్ ఇతర రాజకీయ ప్రముఖులు, అధికారులు, అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఘనంగా రథసప్తమి వేడుకలకు ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

అలాగే ముందస్తు జనరేటర్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని, భక్తులకు నిరంతరం అందుబాటులో త్రాగు నీరు అందించే చర్యలు చేపట్టాలని, వికలాంగులు, వృద్ధుల కోసం వీల్ చైర్స్ ఏర్పాటుచేసి అవి ఎక్కడ అందుబాటులో ఉన్నాయో తెలిపే బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. నిరంతరం సీసీ కెమెరాలు పని చేసేలా చూడాలని, కమాండ్ కంట్రోల్ రూమ్ లో రెవిన్యూ, దేవాదాయశాఖకు సంబంధించిన సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేసుకోవాలన్నారు. 80ఫిట్ రోడ్లో భక్తుల వాహనాల పార్కింగ్ కి అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు.అన్ని శాఖలు సమన్వయంతో విధులు నిర్వహించి రథసప్తమి వేడుకలు పండగ వాతావరణంలో జరిగేలా చూడాలన్నారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చూడాలని, పుష్కరిణి పరిసరాల్లో లైటింగ్ ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.ఈ సమావేశంలో ఆలయ కమిటీ సభ్యులు డా. సోమేశ్వరం రావు, ఎన్.కోటేశ్వర చౌదరి, మైలుపల్లి లక్ష్మి, ద్వారపు అనురాధ, మండవిల్లి రవి, లుకలాపు గోవింద రావు. పోలీస్ శాఖ నుండి సి.ఐ, ఎల్.ఎస్.నాయుడు,ఎండోమెంట్, సహాయ కమిషనర్ పట్నాయక్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి బి మీనాక్షి, ట్రాఫిక్ సి.ఐ అవతారం, పంచాయతీ, మత్స్య శాఖ, అగ్నిమాపక శాఖ, మునిసిపల్ శాఖల అధికారులు సిబ్బంది, ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర శర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల సవరణకు వచ్చిన దరఖాస్తులను వారం రోజుల్లోగా డిస్పోజ్ చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

పోలింగ్ స్టేషన్లో కనీస సదుపాయాలు ఉండాలని టాయిలెట్, రన్నింగ్ వాటర్ తదితర పనులను వెంటనే పూర్తి చేసి ఈ నెల 15 లోగా రిపోర్ట్ ఆన్లైన్లో అప్లోడ్ చేయాలన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు పంచాయతీలవద్ద ఉన్నాయని, వాటితో పనులు చేయాలని తెలిపారు. పోలింగ్ స్టేషన్ల మార్పులు ఎక్కడైనా అనివార్యం అయితే ఈ ఆర్ ఓ లు వారం లోగా ప్రతిపాదనలు పంపాలని సూచించారు. పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో చర్చించి మార్పు పై ఎలాంటి ఫిర్యాదులు , సమస్యలు లేవని నిర్ధారించుకొని ప్రతిపాదనలు పంపాలని అన్నారు. ఎన్నికల కమిషన్ ఒకసారి ఆమోదం ఇచ్చిన తర్వాత మార్చడానికి అవకాశం ఉండదని, ముందే వెరిఫై చేసి పంపాలని తెలిపారు.

ప్రతిరోజు పత్రికలలో వచ్చే ప్రతికూల వార్తల పై విచారణ చేసి , తప్పులు ఉంటే సరి చేసి అదే రోజున రిజాయిన్డర్ జారీ చేయాలని తెలిపారు. ఎక్కువగా తప్పులు ఉన్న బి.ఎల్.ఓ లకు ఛార్జ్ మెమోలు జారీ చేయాలన్నారు. ఈ సమావేశంలో జేసీ కె.కార్తీక్, సహాయ కలెక్టర్ వెంకట త్రివినాగ్, డి.ఆర్.ఓ అనిత, రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

## జైలు నుంచి విడుదలైన కోడికత్తి శ్రీను

(మొదటి పేజీ తరువాయి)

రాజ్యాంగం ఆంధ్రప్రదేశ్ లో నడవటం లేదని జగన్ తాత రాజారెడ్డి రాజ్యాంగ అమలులో ఉందని మాట్లాడారు. కోడికత్తి శ్రీను ఒక దళితుడు అతనిని అనేక రకాలుగా అతని కుటుంబానికి మనుగడ లేకుండా చేయాలనే ఉద్దేశం తో ఈ తుగ్లక్ జగన్ ప్రయత్నం చేస్తున్నారు. ఇకపై జగన్ ఆటలు సాగవని రాష్ట్ర లో ప్రజలకు నీ అసలు రంగు బయట పడిందని త్వరలోనే బుద్ధి చెప్పి ఇంటికి పంపించే రోజులు అతి దగ్గరలోనే ఉన్నాయని విలేకరుల సమావేశంలో బుడుమూరి గోవింద్ పేర్కొన్నారు . ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పుచ్చ విజయ్ కుమార్, విశాఖ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జాన్, 12 వ వార్డు అధ్యక్షులు గాడి సత్యం, బలవరపు చిన్ని, బైరేడు, నూకరాజు, జిల్లా కార్యదర్శి నూర్ బేగం తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ తీరును ప్రశ్నిద్దాం..రండి!

(మొదటి పేజీ తరువాయి)

ప్రశ్నించేందుకు రాహుల్ గాంధీ న్యాయ్ యాత్ర చేస్తోంటే బీజేపీ శ్రేణులు అడ్డుకోవడం దారుణమన్నారు. మణిపూర్ అల్లర్లపై ప్రధాని మోడీ కనీసం మాట్లాడలేదన్నారు. లక్షలాది మంది నిరుద్యోగులకు మోడీ సమాధానమి వ్వాలన్నారు. ఏపీలో లీడర్షిప్ మారాలన్నారు. సామాన్యుల భవిష్యత్తు కోసం ఆలోచించేందుకే కాంగ్రెస్ పార్టీ మోడీ తీరును ప్రశ్నించేందుకు టోల్ ఫ్రీ నంబర్ పెట్టిందని, దేశ పౌరులు తమ అభిప్రాయం వెల్లడిరచాలన్నారు. కార్యక్రమంలో ఏపీసీసీ ఉపాధ్యక్షుడు వేగి వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ విశాఖ జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు గొంప గోవింద్, తిలారి సురేష్, ప్రధాన కార్యదర్శి కాకినాడ చినబాబు, పార్టీ నేతలు సింకా, 28 వార్డు ప్రెసిడెంట్ గుర్రం కనకారావు వాసుపల్లి దానయ్య, చెల్లుబోయిన నాయుడు (గాజువాక), అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

ఆట ముగిసిన వెంటనే స్టేడియం లోపల లేజర్ షో ఉంటుందని, అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి క్రీడాకారులను, ప్రజలను ఉద్దేశించి మాట్లాడాతారని దానికి తగినట్లుగా ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందని ప్రద్యుమ్న కలెక్టర్ తో చెప్పారు. సుదీర్ఘంగా చర్చించుకున్న అధికారులంతా కాసేపు స్టేడియం లోపల పలు చోట్ల సందర్శించారు. ప్రధాన వేదిక వద్ద ఏర్పాట్లపై రహదారి భవనాల శాఖ అధికారులను అడిగి తెలుసుకున్న కలెక్టర్ పలు సూచనలు చేశారు. విద్యుత్, పోలీసు శాఖ అధికారులతో పలు అంశాలపై మాట్లాడారు. పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, సామాన్య ప్రజానీకం వచ్చి ఆటలను ఆస్వాదించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్టేడియంలోకి ఆ రోజు సుమారు 25వేల పైచిలుకు ప్రజలు వస్తారు కాబట్టి తగిన ఏర్పాట్లు చేయాలని, ముందస్తు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు చెప్పారు.రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రద్యుమ్న, శాప్ ఎండీ ధ్యాన్ చంద్ర, డీసీపీ మణికంత, రహదారులు భవనాల శాఖ, విద్యుత్ శాఖ, అగ్నిమాపక శాఖ, జీవీఎంసీ తదితర శాఖల అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా అప్పన్న తెప్పోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

మెట్లమార్గంలో తీసుకొస్తారు. కొండదిగువన ఉన్న పుష్కరిణి వద్ద హంస వాహనంపై స్వామిని వేంజేపచేసి సాయంత్రం 5.30 గంటల నుంచి తెపోత్సవాన్ని నిర్వహిస్తారు. అనంతరం స్వామిని పుష్కరిణి సత్రం వద్దకు తీసుకొస్తారు. అక్కడ సర్వజనమనోరంజని వాహనంపై స్వామిని అధిష్టించి రాత్రి అడవివరం గ్రామంలో గ్రామ తిరువీధి నిర్వహిస్తారు. అనంతరం రాత్రి స్వామిని తిరిగి సింహగిరికి చేరుస్తారు.

విజయవంతంగా ట్రయల్ రన్

తెప్పోత్సవాన్ని పురస్కరించుకుని సిద్ధం చేసిన హంసాకార తెప్పపై గురువారం సాయంత్రం దేవస్థానం ఈవో ఎస్.శ్రీనివాసమూర్తి, నార్త్ ఏసీపీ అన్నెపు నరసింహమూర్తి, దేవస్థానం ఇంజనీరింగ్ అధికారులు ట్రయల్రన్ నిర్వహించారు. తెప్పపై పుష్కరిణి మధ్యలో ఉన్న మండపం వరకు వెళ్లి తెప్ప సామర్థ్యాన్ని పరిశీలించారు. గోపాలపట్నం సీఐ సురేష్, ఎస్ఐలు అప్పలరాజు, రామకృష్ణ, శ్రీనివాసరావు, దేవస్థానం ఈఈలు శ్రీనివాసరాజు, రాంబాబు, డీఈ నాగేశ్వరరావు, ఏఈలు పాల్గొన్నారు.

విశేషంగా ఏర్పాట్లు

తెపోత్సవాన్ని పురస్కరించుకుని అన్నిశాఖల సమన్వయంతో విశేషంగా ఏర్పాట్లు చేసినట్టు దేవస్థానం ఈవో ఎస్.శ్రీనివాసమూర్తి తెలిపారు. తెప్పని హంసాకృతిలో తీర్చిదిద్దామన్నారు. తెప్ప ఫిట్నెస్ను ఇరిగేషన్, మత్స్యశాఖ అధికారులు ఇప్పటికే పరిశీలించి సర్టిఫికెట్ అందించారన్నారు. పుష్కరిణి వద్ద దేవస్థానం తరపున 10 మంది గజ ఈతగాళ్లను, రెండు అదనపు బోట్లను, లైఫ్ జాకెట్లను అందుబాటులో ఉంచుతున్నట్టు తెలిపారు. అలాగే అడవివరానికి చెందిన మరో 15 మంది గజఈతగాళ్లు కూడా సేవలందిస్తారన్నారు. అగ్నిమాపక వాహనం అందుబాటులో ఉంటుందన్నారు. పుష్కరిణిగట్టుపై పెద్ద ఎత్తున విద్యుద్దీపాలంకరణ, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు.

వందమందితో పోలీస్ బందోబస్తు

5వేల మంది వరకు భక్తులు తెప్పోత్సవం తిలకించేందుకు వస్తారని అంచనా వేసినట్లు నార్త్ ఏసీపీ అన్నెపు నరసింహమూర్తి తెలిపారు. వంద మంది వరకు లా అండ్ ఆర్డర్, క్రైమ్, ట్రాఫిక్ పోలీసులు తెప్పోత్సవం బందోబస్తు నిర్వహిస్తారన్నారు. పుష్కరిణి గట్టుపై గ్యాలరీలు ఏర్పాటు చేయడంతో భక్తులంతా తోపులాటలు లేకుండా వాటిల్లో కూర్చుని తిలకించాలని సూచించారు. సీసీ కెమెరాలతోపాటు బారికేడర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉత్సవం జరిగే సమయంలో విద్యుత్కోత లేకుండా చేయాలని ఏపీఈపీడీసీఎల్ను కోరినట్టు తెలిపారు

# ప్రమాద రహిత జిల్లాగా విశాఖ రూపుదిద్దుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

నివారణలో రాష్ట్రస్థాయిలో జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని, ఇందుకు ట్రాఫిక్ పోలీసుల పాత్ర కీలకమని తెలిపారు. సివిల్, ట్రాఫిక్, జివిఎంసి,ఆర్ అండ్ బి, ఎన్ హెచ్, విఎంఆర్డిఎ అధికారులు చేపట్టిన జాయింట్ తనిఖీల్లో గుర్తించిన సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు. రూ.150 కోట్లతో 27 కి.మీ మేర మారికివలస –తిమ్మాపురం, ఎండాడ, బోయపాలెం తదితర రహదారి విస్తరణ పనులు జరుగుతున్నాయన్నారు. వీటిలో ప్రధానంగా ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది ప్రముఖ పాత్ర వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఆర్సలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా సిఎస్ఆర్ నిధులు రూ.100 లక్షలతో కేజీహెచ్, విక్టోరియా ఆసుపత్రుల్లో సోలార్ ప్యానల్స్ ఏర్పాటుచేశామని అన్నారు. చిన్న పిల్లల వసతి గృహాలు కోసం మరో రూ.60లక్షలు వెచ్చిస్తున్న సంగతిని కూడా కలెక్టర్ గుర్తు చేశారు. వీటితో పాటు సిఎస్ఆర్ కింద రూ.57 లక్షలతో 33 వాహనాలను పోలీస్ శాఖకు అప్పగించడం శుభదాయకమని, ఇందుకు సహకరించిన ఎఎంఎన్ఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రవీంద్రనాథ్ ను అభినందిస్తున్నామన్నారు. జిల్లాలో వచ్చిన సిఎస్ఆర్ నిధుల్లో ఎక్కువ భాగం ట్రాఫిక్, విద్య, పిల్లల కోసం ఖర్చు చేస్తున్నామని, త్వరలో ప్రమాదాలు లేని విశాఖ కావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. పోలీస్ కమిషనర్ డా. ఎ. రవిశంకర్ మాట్లాడుతూ జిల్లాలో ట్రాఫిక్ సమస్య, ప్రమాదాల నివారణ కోసం ఇకపై ప్రత్యేక చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఇందుకు ప్రజల సహకారం అవసరమన్నారు. ట్రాఫిక్ రూల్స్ అధిగమిస్తే పోలీసులతో పాటు ప్రజలు కూడా తెలియజేయవచ్చన్నారు. కేవలం వాహనం నెంబరుతో నడిపే వారిపై చర్యలు తీసుకుంటామని, అవసరమైతే లైసెన్స్ రద్దు చేస్తామని చెప్పారు. పోలీసుల చర్యలకు నిధులు అవసరమని, ఇందుకు సహకరించిన ఎఎంఎన్ఎస్ ఇండియా ఈడిని ఆయన అభినందించారు. రూ.35 లక్షల సీఎస్ఆర్ నిధులతో 32 మోటార్ సైకిల్స్, రూ.22 లక్షలతో ఒక క్రేన్ ను ఎఎంఎన్ఎస్ సమకూర్చినట్లు చెప్పారు. హైదరాబాద్, ముంబయి వంటి ప్రాంతాల్లో కూడా లేనివిధంగా ఫస్ట్ ఎయిడ్ బాక్స్, డిస్ప్లే బోర్డు, వార్నింగ్ సిస్టం వంటి అధునాతన సదుపాయాలు ఈ మోటార్ సైకిల్స్ లో ఉండటం గమనార్హమని అన్నారు. నూతన ఆలోచనలతో దీన్ని రూపొందించామని పేర్కొన్నారు. వీటితో పాటు రిఫ్లక్టర్ ట్రాఫిక్ జాకెట్లు, లాక్స్, సిగ్నల్ లైట్స్ వంటివి కూడా కొనుగోలు చేశామని, తద్వారా ప్రమాదాలు, ట్రాఫిక్ సమస్య తగ్గుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జాయింట్ పోలీస్ కమిషనర్ ఫక్కీరప్ప మాట్లాడుతూ రోజు రోజుకు పెరుగుతున్న వాహనాలతో ప్రమాదాల సంఖ్య పెరుగుతుందని, దీని నివారణకు అనేక చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. వాటిలో భాగంగా ప్రజల సేవ కోసం రూ.57 లక్షలతో 33 వాహనాలను వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఏఎంఎన్ఎస్ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రవీంద్రనాథ్ మాట్లాడుతూ జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు రూ.57 లక్షలతో పాటు మరిన్ని నిధులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. కార్యక్రమంలో విశ్రాంత ఏఎస్పీ టి.ఎస్.ఆర్. ప్రసాద్, హెచ్.ఎం.ఎం.ఆర్. డీఎస్ వర్మ, డీసీపీ, ఇతర పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు ప్రయోజనాలే మొదటి ప్రాధాన్యత కావాలి

(మొదటి పేజీ తరువాయి)

వైవిధ్యాన్ని ప్రోత్సహించాలని, ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు నకిలీలు లేకుండా చూడాలని ఆదేశించారు. వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా జిల్లా నుంచి ప్రభుత్వానికి పంపిన నివేదికలపై అడిగి తెలుసుకున్నారు. శాఖల వారీగా నిర్ణయించిన లక్ష్యాలు, సాధించిన ప్రగతి, కిసాన్ క్రెడిట్ కార్డులు, ఉచిత విద్యుత్, స్మార్ట్ మీటర్లు, ఇన్పుట్ సబ్సిడీ , పశు భీమా, మట్టి నమూనాలు తదితర అంశాలపై వివరాలు అడిగారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ, రైతులకు చెల్లింపులు గురించి అడిగా రెండు వారాల్లో ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు.

**వంశధార పై సుదీర్ఘ చర్చ :**

జిల్లాకు జీవనాడి, వ్యవసాయ రంగానికి ప్రధాన ఆయువు పట్టైన బి.ఆర్.ఆర్.వంశధార ప్రాజెక్టు స్థితి గతులపై కలెక్టర్ సామూన్ సంబంధిత అధికారుల మధ్య దాదాపు గంటపాటు ఆసక్తి కర చర్చ సాగింది. ఒడిశాతో నేరడి వివాదాన్ని, సైడ్ వియ్యర్ పనితీరు, సింగిడి, పారపురం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లను గురించి అడిగి తెలుసుకున్నారు. హిరమండలం ప్రధాన రిజర్వాయర్ డెడ్ స్టోరేజ్ పై పలు ప్రశ్నలు అడిగారు. రిజర్వాయర్ పనులు 95 శాతం పూర్తి అయనట్టు, ప్యాకేజీ 87, 88 పనులను, కాలువల పరిస్థితిని ప్రాజెక్ట్ ఎస్ఈ డోల తిరుమల రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ దశలో ప్రధాన రిజర్వాయర్ కోసం ప్రభుత్వం ఎత్తిపోతల పథకం మంజూరు చేసిందని 20 శాతం పనులు పూర్తి అయ్యాయని ఈ ఏడాది గొట్ట నుంచి నీటిని పంపుల ద్వారా రిజర్వాయర్ కి తరలించి 19 టిఎంసి ల నీటిని నిల్వ ఉంచడమే లక్ష్యమని అన్నారు. ఇదే ప్రోజెక్టు ఆధారంగా ఉద్దానంలో 700 గ్రామాలకు మంచినీటి పథకం పనిచేస్తున్న వివరాలు తెలుసుకున్నారు. ప్రాజెక్ట్ నకు సంబంధించిన తాజా పనులు, నేరడి బ్యారేజ్, వంశధార ట్రిబ్యునల్, స్టేజ్-1, స్టేజ్-2 ఆఫ్ ఫేస్-2 లను గురించి, మహేంద్ర తనయ నదిపై ఆఫ్ షోర్ పనులు 40 శాతం పూర్తి అయిన విషయాన్ని, జిల్లాలో ప్రాజెక్టుల ద్వారా మొత్తం ఆయకట్టు పరిస్థితిని అడిగారు. కరకట్టలు, గుర్రపు డెక్క, షట్టర్లు, రెగ్యులేటర్లు, మడ్డువలస, నారాయణ పురం తాజా పరిస్థితిని కలెక్టర్ అడిగారు. తుఫానులు, వరదలపై కొద్ది సేపు చర్చ సాగింది. జిల్లా వ్యవసాయ శాఖాధికారి కే.శ్రీధర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ శిమ్మ నేతాజీ, వంశధార ఎస్ఈ డోల తిరుమల రావు, నీటి పారుదల శాఖ ఎస్ఈ పొన్నాడ సుధాకర్ రావు, పశు సంవర్ధక శాఖ జేడి ఎం. కిశోర్, మత్స్య శాఖ డిడి శ్రీనివాసరావు, మార్క్ ఫెడ్ డిఎం రమణి, సెరికల్చర్ ఆఫీసర్ రాజేంద్ర ప్రసాద్ బాబు, ఉద్యానవన శాఖాధికారి అర్.వి.వి.ప్రసాద్, మార్కెటింగ్ ఏడి గంగాధర్, ఏపీఈపీడిసిఎల్ ఎస్ఈ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు

## యువ నేత నారా లోకేష్ శంఖారావం సభ జయప్రదం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

సభ నిర్వహించినట్లు కనీసం 10 ,15 వేల మంది సభకు హాజరవుతారు అన్న అంత నాతో కార్యాచరణ రూపొందిస్తున్నామని స్పష్టం చేశారు. సభ విజయవంతానికి రాష్ట్ర పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి నాయకులు ప్రజాప్రతినిధులు తెదేపా కార్యకర్తలు తమవంతు కృషి చేయాలని తెలిపారు.షెడ్యూల్ ప్రకారం 13వ తేదీ రాత్రి పార్వతీపురంలో బస చేస్తారని 14 ఉదయం శ్రేణులతో పార్టీ పరిస్థితిపై నాయకుల చేపట్టాల్సిన భవిష్యత్తు కార్యాచరణ పై దిశా నిర్దేశం చేస్తారని అన్నారు.

అంకెల గారిడిగా రాష్ట్ర బడ్జెట్...

ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి చేపట్టిన బడ్జెట్ మరో మారు అంకెల గారడీని తలపించిందే తప్ప వాస్తవగత ఎక్కడా కానరావడం లేదని బోనెల ఆరోపించారు. శాసనసభలో ప్రకటించిన అంకెలకు వాస్తవంలో చేపడుతున్న వాటికి ఎక్కడా పొంతన కుదరడం లేదని ఎన్నికలవేళ ఆంధ్ర రాష్ట్ర ప్రజలను మరో మారు మభ్యపెట్టి మాటలు గారడీతో కాలం వెళ్ళబుచ్చారని ఆక్షేపించారు. ఒకప్పుడు ఈశాన్య రాష్ట్రాలకు కేంద్రము ఇతరత్రా పేరు ఎన్నికల వ్యవస్థలు అప్పులు ఇవ్వాలంటే ఆలోచనలో పడేవని అటువంటిది ప్రస్తుతం రాష్ట్రానికి ఆ గతి పట్టిందని అందుకు కేవలం సీఎం జగన్ మోహన్ రెడ్డి పాలనే కారణమని ఆరోపించారు. బీసీ ఎస్సీ ఎస్టీ నిధులను పక్కదో పట్టించి బడ్జెట్లో వారి సంక్షేమానికి వేల కోట్లు కేటాయించి ఉద్ధరిస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం తప్ప వాస్తవంలో రూపాయి కూడా వారి సంక్షేమానికి ఖర్చుపెట్టిన దాఖలాలు గత నాలుగేళ్లలో కానురావడం లేదని ఎద్దేవా చేశారు.చివరికి జగన్ అప్పుల అప్పారావు మాధురి రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చారని ఈరోజు గొప్పలు చెప్పుకుంటున్నా రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగేళ్లలో పది రెట్ల అప్పులను పెంచి రాష్ట్రాన్ని దివాలా తీసింది అని సగటున ప్రతి రాష్ట్ర పౌరునిపై లక్షల రూపాయలు అప్పులు భారం ఉందని అన్నారు. మొన్నటికి మొన్న మెగా డీఎస్సీ బదులు దగా డీఎస్సీను ప్రకటించి నిరుద్యోగ యువతను బుట్టలో వేసే ప్రయత్నం మారుతుందని అదే మాధురి గారడీ బడ్జెట్ బురిడీ కొట్టక తప్పదని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొట్టాపు వెంకట్ నాయుడు బార్నాల సీతారాం పట్టణ పార్టీ కార్యదర్శి మంచి వెంకటేష్ కౌన్సిల్ సభ్యులు బడే గౌర్నాయుడు కోలా మధుసూదన్ రావు క్లస్టర్ ఇంచార్జీలు నాయకులుతదితరులు పాల్గొన్నారు.

## బాలికపై లైంగిక దాడి చేసిన పెదనాన్నకు జైలు

(మొదటి పేజీ తరువాయి)

తీశారు. నిందితుడు చేసింది నిజమేనని తేలడంతో రిమాండ్కు తరలించారు. అప్పటి నుంచీ కామేష్ జైలు శిక్ష అనుభవిస్తూనే ఉన్నాడు. కేసు విచారణ కోర్టు వరకు వెళ్లింది. శుక్రవారం పోక్సో చట్టా ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి ఆనందిని కేసును పరిశీలించిన పిమ్మట నిందితుడు కె.కామేష్కు ఐదేళ్ల జైలు శిక్షతో పాటు రూ.10వేల జరిమానా విధించారు. కరణం కృష్ణ పీపీగా వ్యవహరించారు.

## రైల్వే ఉద్యోగులకు భద్రత అనేది జీవిత మార్గం

(మొదటి పేజీ తరువాయి)

ఇంజనీర్ (కోఆర్డినేషన్) ఎకె మోహరానా, సీనియర్ డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్ జి సునీల్ కుమార్, సీనియర్ డివిజనల్ సింగల్ మరియు టెలికాం ఇంజనీర్ దీప్తనాశు శర్మ, స్టేషన్ డైరెక్టర్ వెంకటపతి రాజు, ఎలక్ట్రికల్, మెకానికల్ ఇతర అధికారులు , ఆపరేషన్స్ మొదలైన సెమినార్లో పాల్గొన్నారు. భద్రతా పద్ధతుల పట్ల అంకితభావం , నిబద్ధతకు గుర్తింపుగా, డీఆర్ఎం, ఏడీఆర్ఎం మరియు ఇతర అధికారులతో కలిసి సిబ్బందికి మెరిట్ సర్టిఫికేట్లు మరియు ట్రోఫీలను అందించారు. ఈ కార్యక్రమం రైల్వే సిబ్బందిని వారి రోజువారీ కార్యకలాపాలలో భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం కొనసాగించడానికి వారిని ప్రేరేపించడానికి ఉపయోగపడుతుందని వక్తలు కొనియాడారు.

## నేడు పిఎసిఎస్ అధ్యక్షులుగా "బొబ్బిలి"ప్రమాణస్వీకారం

### ప్రమాణ స్వీకారం కు ఏర్పాట్లు పూర్తి

### పిఎసిఎస్ సిఈవోగుంపస్వామి వెల్లడి



గరుగుబిల్లి, ఫిబ్రవరి9, మేజర్ న్యూస్: మండల కేంద్రం ప్రాథ మిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులుగా పెద్దూరు గ్రామానికి చెందిన బొబ్బిలి వెంకట దామోదర్ శనివారం ప్రమాణ స్వీకారం చేయను న్నారు.ఈ మేరకునియ మిస్తూ ఉన్నతాధికారుల నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహించిన బొబ్బిలి అప్పలనాయుడు గడిచిన కొద్ది నెలల క్రితం మృతి చెందారు.ఈనేపథ్యంలో బొబ్బిలి అప్పలనాయుడు కుమారుడు వెంకట దామోదర్ ను పిఎసిఎస్ అధ్యక్షులుగా నియమిస్తూ రాష్ట్ర సహకార శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి చిరంజీవిచౌదరి నుంచి ఉత్త ర్వులు అందాయని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం సీఈవో నడుపూరు గుంప స్వామి తెలిపారు.ఈమేరకు శనివారం పిఎసిఎస్ అధ్యక్షులుగా వెంకట దామో దర్ చే ప్రమాణ స్వీకారం చేయించనున్నామని పేర్కొ న్నారు. అదేవిధంగా సభ్య లుగా బత్తల పకీరునాయుడు, తోపాటు తెంటు శ్రీరాములు, ప్రమాణ స్వీకారం చేయను న్నారని తెలిపారు. ఈ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్ర మానికి మాజీ ఉప ముఖ్య మంత్రి కురుపాం నియోజక వర్గ%శీ% శాసనసభ్యులు పాముల పుష్పశ్రీవాణితో పాటు, మండ ల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు, ఉమ్మడి జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ మరిశర్ల బాపూజీ నాయుడులు హాజరు కానున్నారు. ప్రస్తుతం నూత నంగా నియమించిన పిఎసిఎస్ అధ్యక్షులు వెంకట దామోదర్ తోపాటు సభ్యులు ఈఏడాది జూలై వరకు బాధ్య తలు నిర్వ హించనున్నారు. పిఎసిఎస్ అధ్యక్షులుగా తనను నియ మించడంపట్ల మాజీ ఉప ముఖ్యమంత్రి కురుపాం నియోజకవర్గ%శీ% శాసనసభ్యులు పాముల పుష్పశ్రీవాణి, పార్వతీపురం మన్యం జిల్లా వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజు,ఎంపీపీ ఉరిటి రామారావు,ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడులకు దామోదర్ కృతజ్ఞతలు తెలి పారు.

## బాల్య వివాహాలు జరగకుండా నిఘా పెట్టాలి

### -జిల్లా స్త్రీ శిశు సంక్షేమ అధికారి కే అనంతలక్ష్మి




అనకాపల్లి, ఫిబ్రవరి 9 మేజర్ న్యూస్ జిల్లాలో బాల్య వివాహాలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగిందని జిల్లా స్త్రీ శిశు సంక్షేమ అధికారి కే. అనంతలక్ష్మి తెలిపారు. శుక్రవారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో బాల్యవివాహాల నివారణకు చేపట్టవలసిన అంశాలపై ప్రధానోపాధ్యాయులకు జిల్లాస్థాయిలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమం లో ఆమె మాట్లాడారు. ఐసిడిఎస్ పిఓలు, కమిటీ సభ్యులు నిఘా పెట్టి పోలీసు వారి సహకారంతో వివాహం జరుగకుండా చూడాలన్నారు. "బేటి బచావో బేటి పడావో నినాదం పట్ల తల్లిదండ్రులకు ప్రజలకు పూర్తి అవగాహన కలిగించాలన్నారు. దిశ డిఎస్ పి డి. రామవర్మ మాట్లాడుతూ బాల్యవివాహాలు చేయించిన వారికి దానికి తోడ్పడిన వారికి న్యాయపరంగా విధించే శిక్షల గూర్చి తెలియజేయాలన్నారు. బాల్యవివాహాల వలన కలిగే నష్టాలు, ఆడపిల్లకు 18 సం.లు నిండిన తరువాత చేసిన పెళ్లి వలన కలిగే లాభాలను గూర్చి క్షుణ్ణంగా చెప్పాలన్నారు. బాల్య వివాహాల ప్రొబేషన్ అధికారులు చురుకుగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ సూర్యనారాయణ మాట్లాడుతూ అవసరమైన పిల్లల విషయంలో సిడబ్ల్యూసి ఎల్లప్పుడూ తగు జాగ్రత్తలతో వారిని రక్షణ సంరక్షణ గృహాలకు పంపించేందుకు చర్యలు తీసుకుంటుందని చెప్పారు. బాలల హక్కుల ఉల్లంఘన ఎక్కడ జరిగుతున్నట్లు గమనించిన వెంటనే తమకు తెలియజేసినట్లయితే రక్షణ చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బాలల సంక్షేమ జిల్లా ప్రొబేషన్ అధికారి శరత్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్తేరు రాణి మాట్లాడుతూ ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలు చేసినా, ప్రోత్సహించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు . జిల్లా బాలల పరిరక్షణ విభాగం పరిరక్షణ అధికారి పి.లక్ష్మీ ధన్యవాదాలు తెలియజేస్తూ బాలల రక్షణ సహాయ సహకారానికి, 9966141479 ఫోన్ నెంబర్ కు తెలపాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ప్రధానోపాధ్యాయులందరూ పాల్గొన్నారు

## తురకలపూడి లో రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ



బుచ్చయ్యపేట, ఫిబ్రవరి 9, మేజర్ న్యూస్: మండలంలో తురకలపూడి గ్రామ సచివాలయంలో పరిధిలో రూ.21.80 లక్షలతో రైతు భరోసా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ రైతు భరోసా కేంద్రాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ మన నియోజకవర్గంలో ఎన్నో నూతన సచివాలయం భవనాలు మరియు రైతు భరోసా కేంద్రాలు ప్రారంభించామని తెలిపారు. మన ప్రభుత్వం రైతు ప్రభుత్వం, మాన ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ దాకవరపు నాగేశ్వర దేవి, జడ్పిటిసి దొండా రాంబాబు, స్థానిక సర్పంచ్ యర్రంశెట్టి గోవింద, స్థానిక కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు బూదిరెడ్డి నాగభూషణ్, మాజీ సర్పంచ్ గంట్ల అప్పలనాయుడు, మండల సచివాలయాలు కన్వీనర్ కోరుకొండ అప్పలనాయుడు, కరక సర్పంచ్ ఎన్నంశెట్టి రామారావు, మండల పార్టీ అధ్యక్షులు జోగా కొండబాబు, మరియు గ్రామంలో ఉన్న వైసీపీ సీనియర్ నాయకులు, మండలంలో ఉన్న వైసీపీ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మత్స్యకారులకు పడవల పంపిణీ



అచ్యుతాపురం ఫిబ్రవరి 9 మేజర్ న్యూస్..మత్స్యకారులు తమ ఉపాధి అవకాశాలను మెరుగు పరచుకునేందుకు రీ సస్టైయినబిలిటీ లిమిటెడ్ ఇతోధిక సహకారం అందిస్తోందని సీహెచ్ఆర్‌వో డాక్టర్ సుజీవ్ నాయర్ అన్నారు. కొండకర్ల ఆవలో రీ సస్టైయినబిలిటీ లిమిటెడ్ సామాజిక బాధ్యత నిధులతో రామ్‌కీ ఫౌండేషన్ అమలు చేస్తున్న జీవనోపాధుల కార్యక్రమంలో భాగంగా సుజీవ్ మత్స్యకారులకు నాలుగు వేట పడవలను అందజేశారు. పట్టిన చేపల్ని మంచి రేటుకు అమ్మడమే కాకుండా ఈ వృత్తిలో అదనపు ఆదాయం పొందేందుకు కృషి చేయాలని సూచించారు. రామ్‌కీ ఫౌండేషన్ అధ్యక్షులు ఎం.వి.రామిరెడ్డి మాట్లాడుతూ ఆవలో చేపట్టిన చేపలను శాస్త్రీయ పద్ధతిలో ఎండబెట్టి, వీటితో స్నాక్స్ తయారు చేసుకునేందుకు అవసరమైన శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. తద్వారా మహిళలు మరింత ఆదాయం పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో సి.డబ్ల్యూ.ఎం.పి. హెడ్ రవికుమార్, రామ్‌కీ ఫౌండేషన్ డిప్యూటీ హెడ్ కనుమెట్ట శ్రీకాంత్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ శ్రీనివాస్, మహిళా సమన్వయకర్త రాజేశ్వరి, హెచ్.ఆర్. శివారెడ్డి, కమిటీ అధ్యక్షులు మళ్ళ.రమణ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. గత రెండు సంవత్సరాలుగా చేపలు పెంచుకొనేందుకు చేసిన ఆర్థిక సహాయం, చేపలు అమ్ముకోవటానికి ఇచ్చిన ద్విచక్ర వాహనాలు, వేటపడవలు అందజేసినందుకు మత్స్యకారులు ధన్యవాదాలు తెలియజేశారు

## తీర ప్రాంతాల్లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు



పాయకరావుపేట ఫిబ్రవరి 9 మేజర్ న్యూస్.మాఘ మాసం ప్రారంభం సందర్భంగా సముద్ర స్నానాలకు విచ్చేసే భక్తుల విషయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సముద్ర తీర ప్రాంతాల్లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు మెరైన్ సీ.ఐ డి.వి.జె రమేష్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్షణ నివారణ చర్యల్లో భాగంగా సిబ్బందికి పలు సూచనలు,సలహాలు ఇచ్చినట్లు తెలిపారు.అలాగే ప్రమాద నివారణ రక్షణ పరికరాలు, గజ ఈతగాలను అప్రమత్తం చేసి అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ ఎన్. శ్రీనివాస్, ఏ.ఎస్.ఐ ఎం.కృష్ణారావు,సిబ్బంది మత్స్యకార యువత పాల్గొన్నారు

## వారపు సంతలో సిపిఎం విరాళాల సేకరణ



డుంబ్రిగుడ మేజర్ న్యూస్:- మండలంలోని అరకు వారపు సంతలు సిపిఎం పార్టీ నాయకులు విరాళాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారపు సంతలోని ప్రతి దుకాణంలో, షాపు వద్ద విరాళాలు సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజల కోసం పోరాటం సాగిస్తున్న సిపిఎం పార్టీకి ప్రజలు ఆర్థికంగా విరాళాలు అందజేసి ప్రజా పోరాటాలకు తోడ్పాటు అందించాలన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజాప్రతి విధానాలపై ప్రతి ఒక్కరు పోరాటం సాగించాలన్నారు. నిరుద్యోగ యువతకు పది అవకాశాలు లెక్క ఖాళీగా రోడ్ల వెంట తిరిగే పరిస్థితి ఏర్పడిందన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు పి సురేష్ కుమార్, పి.సత్యనారాయణ, పి దుంబు, పి మోహన్ దాస్ ,అర్జున్ తదితరులు పాల్గొన్నారు

# వృద్ధులకు చీరలు పంపిణీ



డుంబ్రిగుడ మేజర్ న్యూస్:- మండలంలోని పంతల చింత గ్రామంలో గుంటూరులోని బండి సాహిత్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆ ట్రస్ట్ అధినేత బండి అశోక్ రెడ్డి నిరుపేద గిరి మహిళలు 50 మందికి ఉచితంగా చీరలను పంపిణీ చేశారు. నిరుపేద గిరిజనులకు ఇటువంటి సేవలు అందించడం ఎంతో సంతృప్తిని కలిగిస్తుందని అశోక్ రెడ్డి చెప్పారు. గతంలో మండలంలోని బొందుగూడ గ్రామంలో కూడా ఉచితంగా చీరలు పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు నగర కార్పొరేటర్ లక్ష్మి శ్రీనివాసరెడ్డి, తారకరామా ఆర్గానిక్స్ ప్రతినిధులు రామకృష్ణ, నరేష్, గ్రామస్తులు నీలకంఠం, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

## చింతపల్లి బహిరంగ సభను విజయవంతం చేయండి



డుంబ్రిగుడ మేజర్ న్యూస్:- ఈ నెల 10న చింతపల్లిలో కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ నాయకుడు ఎస్ గంగాధర స్వామి పిలుపునిచ్చారు. మండలంలోని కంద్రుమ్ పంచాయతీ సర్రాయిలో శుక్రవారం బహిరంగ సభ జయప్రదం కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు గిరిజన ప్రాంతంలో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. అందరిని కలుపుకొని పోయే లౌకిక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, కాంగ్రెస్ పార్టీని అందరు ఆదరించాలని కోరారు. ప్రతి గ్రామం నుంచి గిరిజనులు తరలివచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. అనంతరం ఆ గ్రామం నుంచి సుమారు 70 కుటుంబాలు వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆయన చెప్పారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాధారంగ స్వాగతించామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మదన్ రావు, ఎం అప్పారావు, బి సులోచన, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బ్రోకర్లకు అడ్డగా మారిన తహశీల్దారు కార్యాలయం

**- మండల సమావేశంలో సభ్యులు ఆరోపణ**

**- అధికారులు పని తీరు మార్చుకోవాలని సూచన**





దేవరాపల్లి, ఫిబ్రవరి 9 మేజర్ న్యూస్ : స్థానిక తహసీల్దార్ కార్యాలయం బ్రోకర్లకు అడ్డగా మారిందని, రెవెన్యూ అధికారుల దగ్గర లేని రికార్డులు బ్రోకర్ల దగ్గర ప్రత్యక్షమవుతున్నాయని, రెవెన్యూ సిబ్బంది బ్రోకర్లకు కుమ్ము కాస్తున్నారని మండల సర్వసభ్య సమావేశంలో పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు రెవెన్యూ అధికారుల పనితీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి అధ్యక్షతన శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలువురు సర్పంచులు ఎంపీటీసీలు మాట్లాడుతూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన తాము ప్రజల్లోకి వెళితే సమస్యలు పలు ఎదురవుతున్నాయని నిలదీశారు. పనులు చేపట్టే విషయంలోను,విధులు నిర్వహించే విషయంలో అధికారులు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అధికారులపై ప్రజా ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు.దీంతో ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని, తక్షణమే అధికారులు తమ పనితీరును మార్చుకోవాలని బి.కింతాడ, ఏ. కొత్తపల్లి, రైవాడ, వెంకటరాజపురం సర్పంచులు బూరె బాబురావు, చింతల సత్య వెంకటరమణ, చల్లా లక్ష్మి , దాసరి సంతోష్ కుమార్ సమావేశంలో వివిధ శాఖల అధికారులకు సూచించారు. వేచలం ప్రభుత్వ వైద్యాధికారిని బి.హారిక మాట్లాడుతూ పి హెచ్ సిలో రాత్రి వేళలో మద్యం మత్తులో ఆస్పత్రిలో సిబ్బందిపై అసభ్యకరంగా వ్యవహరిస్తున్నారని,ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని సభ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఎంపీపీ రాజేశ్వరి స్పందిస్తూ తక్షణమే చర్యలు తీసుకుంటామన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల గురించి ఏపీవో చంద్రకళ మాట్లాడుతుండగా గ్రామంలో అభివృద్ధి పనులు జరుగుతున్న అధికారులు సకాలంలో స్పందించడం లేదని ఏ.కొత్తపల్లి సర్పంచ్ చింతల సత్య వెంకట రమణ ప్రశ్నించారు. అనంతరం రెవిన్యూ సమస్యలపై డిప్యూటీ తహశీల్దార్ ఎస్. సురేష్ మాట్లాడుతుండగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రీ సర్వే పనులు సక్రమంగా జరగలేదని, ఇందులో చాలా అవకతవకలు జరిగాయని రైవాడ సర్పంచ్ చల్లా లక్ష్మి సభా దృష్టికి తీసుకువచ్చారు. దీంతో పై అంశాలపై సభ్యులు డిప్యూటీ తహసీల్దార్ సురేష్ పై పలు ప్రశ్నలు సంధించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని సమావేశంలో సురేష్ తెలిపారు. రెవెన్యూ కార్యాలయంలో ప్రైవేట్ వ్యక్తుల ప్రమేయంతో ఇష్టారాజ్యంగా పనులు జరుగుతున్నాయని,రీ సర్వేలో చాలా అవకతవకలు జరిగాయని, రాళ్లు నాటే విషయంలో కూడా చాలా తప్పులు జరిగాయని, వీటన్నింటిపై చర్యలు చేపట్టి తగు చర్యలు చేపట్టాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిహెచ్ సుబ్బలక్ష్మి, సర్పంచులు, ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నిరంకుశ పాలనకు నిదర్శనమే ఆశా వర్కర్ల పై లాఠీఛార్జ్

**- లాఠీచార్జీని ఖండిస్తూ దేవరాపల్లిలో నిరసన**





దేవరాపల్లి, ఫిబ్రవరి 9 మేజర్ న్యూస్ : ఆశావర్కర్లు పై ప్రభుత్వ లాఠీ చార్జీ నిరంకుశ పాలనకు నిదర్శనమని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి. వెంకన్న, సిఐటియు మండల నాయకులు బి.టి దొర అన్నారు . విజయవాడలో అశావర్కర్లు పై లాఠీచార్జీ చేయడాన్ని ఖండిస్తూ శుక్రవారం దేవరాపల్లి నాలుగురోడ్లు జంక్షన్ లో అశావర్కర్లు రాస్తారోకో నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ డిమాండ్లు పరిష్కారం కోసం చలో విజయవాడ చేపట్టిన ఆశా వర్కర్ల పై పోలీసులులాఠీ చార్జ్ చేయడం జగన్ నియంతృత్వ పాలనకు పరాకాష్ట మని పేర్కొన్నారు. ఈచర్యను ఖండిస్తున్నట్లు వారు తెలిపారు. ఐదేళ్లుగా ఆశాలతో వెట్టిచాకిరీ చేయిస్తున్న జగన్ మోహన్ రెడ్డి అశావర్క్ ర్లు సమస్యలను పరిష్కరించక పోవడం దుర్మార్గం కాదా అని ప్రశ్నించారు. బాధితుల పక్షాన నిలబడాల్సిన పోలీసులు అధికార వైసిపికి కొమ్ము కాస్తున్నారని తెలిపారు. ఆశాలకు రూ.10 వేలు వేతనం ఇస్తానని ముఖ్యమంత్రిగా మొదటి సంతకం చేసిన జగన్ హామీని ఎందుకు నిల బెట్టు కోలేదని ప్రశ్నించారు. వారి డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని కనీస వేతనం అమలు చేయాలని అర్హులైన అశాలకు ఏఎన్ఎంలు గా ప్రమోషన్లు ఇవ్వాలని, నవరత్నాల్లో అశాలకు అవకాశం కల్పించాలని, ప్రభుత్వం అశాలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో పార్వతి, కమల, వరలక్ష్మి, రమణమ్మ, చిన్నమ్మలు తో పాటు అదికసంఖ్యలో అశావర్క్ ర్లు పాల్గొన్నారు.

# జనసేన, టీడీపీ ఉమ్మడి అభ్యర్థిని గెలిపించండి.. నాగబాబు

**యలమంచిలి నియోజకవర్గం సమస్యలు పరిష్కారం అవుతాయి**

అచ్యుతాపురం, ఫిబ్రవరి 9 మేజర్‌న్యూస్:వైసిపి ప్రభుత్వం హయంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక వలస పోతున్నారు ఆడబిడ్డలకు రక్షణ లేకుండా పోయిందని ఎలమంచిలి నియోజకవర్గ ప్రధాన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ కొందరు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నాయకులు జన సైనికులు వీర మహిళలతో జరిగిన ఆత్మీయ సమావేశంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రవంతరంగా మారిపోయిందని ప్రభుత్వ పని తీరుపై ఎవరైనా ప్రశ్నిస్తే భయభ్రాంతులకు గురి చేస్తూ అక్రమ కేసులు చేస్తున్నారన్నారు హలో ఇలాంటి అంకుశం ప్రభుత్వాన్ని వదిలించకపోతే అన్నారు ఇటువంటి ప్రభుత్వం ఉన్న ఒకటే ఉండి ఒకటే అని అన్నారు 2020లో కరోనా వైరస్ ప్రపంచాన్ని నేను అడగడానికి 2019లో ఆంధ్రకు పట్టిన వైసిపి వైరస్ రాష్ట్ర అభివృద్ధిని సర్వనాశనం చేసిందని వైసిపి వైరస్ తర్వాత వచ్చిన కరోనాకు యాక్షన్ కనుక్కున్న కానీ దాదాపు 5 ఏళ్లగా ఆ వైరస్ రాష్ట్ర ప్రజలను పట్టిపీడిస్తుందని వచ్చే సార్ వారికి ఎన్నికల్లో జనసేన తెలుగుదేశం పార్టీలో గెలుపే ఆ వైరస్కు ముందు అని అన్నారు ముఖ్యంగా ఏదైతే మత్స్కర్ సమస్య ఉందో ప్రత్యేకంగా పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కి తెలియజేసి



మచ్ కాళ్లకు అనుకూలంగా చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రమేష్ బాబు ఉత్తరాంధ్ర జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల ముఖ్య ప్రతినిధి సుందరపు వెంకట సతీష్ కుమార్ మాజీ జడ్పిటిసి జనపరెడ్డి శ్రీనివాసరావు సీనియర్ జనసేన నాయకులు లాభం చందు జిల్లా కార్యదర్శి సోమనాయుడు మోటూరు శ్రీ వేణి వడిశల సన్యాసి నాయుడు,నాలుగు మండలాల అధ్యక్షులు కార్యకర్తలు జన సైనికులు వీర మహిళలు అధిక సంఖ్యలు పాల్గొన్నారు

# వైసీపీ వైఫల్యాలను ఎండగడతాం కిల్లు.వెంకట రమేష్ నాయుడు

**పాడేరులో టీడీపీ శ్రేణులు ర్యాలీ**



పాడేరు: ఫిబ్రవరి 9,మేజర్‌న్యూస్ : వైయస్సార్సీపి వైఫల్యాలను ఎండగడతమని,గిరిజనులకు మోసం చేసి రెండుసార్లు గెలిచి గిరిజన ప్రజలకు ద్రోహం చేశారని టిడిపి నాయకులు కిల్లు రమేష్ నాయుడు ఆధ్వర్యంలో పాడేరు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు.స్థానిక మోదకొండమ్మ అమ్మవారి ఆలయం నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు ర్యాలీగా వచ్చి మీడియాతో మాట్లాడుతూ గిరిజనులకు మోసం చేయడం తో రెండుసార్లు వైసీపీకి గిరిజనులు పట్టం కట్టారని గిరిజనుల కోసం జగన్ చేసిందేముందని వైసిపి వైఫల్యాలను గిరిజనుల ముందు పెడతామని ఆయన అన్నారు.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చింతపల్లి ఏజెన్సీ ప్రాంతంలో పర్యటించి గిరిజనులకు ఏ హామీ ఇచ్చారని ప్రశ్నించారు.తమ నాయకుడు చంద్రబాబు నాయుడు గిరిజన ప్రజల కోసం అరకు పర్యటనలో గిరిజన ప్రాంతంలో గిరిజనులకు 100 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని గిరిజన ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తామని గిరిజన ప్రజలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారని అన్నారు.ఈ ఎన్నికలలో చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రి చేసేందుకు ఏజెన్సీలో ఏడు నియోజకవర్గాలు అరకు పార్లమెంట్ తో సహా గెలిచి తమ నాయకుడికి బహుమతిగా ఇచ్చే విధంగా కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలుజగన్'ప్రభుత్వాన్నివ్యతిరేకిస్తున్నాయని అన్నారు. వైసీపీ ప్రభుత్వానికి 175 కి 175 సిద్ధం అనే ప్రచారంలో ప్రభుత్వ ధనాన్ని భారీగా దుర్వినియోగం చేస్తున్నారని అన్నారు.175 కు 25 స్థానాలు కూడా జగన్ కు రావని జోష్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో తుంపద మాజీ ఎంపిటిసి నాయకుడు, పాడేరు మాజీ సర్పంచ్ వెంకట రత్నం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఘనంగా జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం

అచ్యుతాపురం, ఫిబ్రవరి 09, మేజర్ న్యూస్ : ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగులను నులిమేద్దాం" అనే నినాదంతో ఎమ్ జె పురం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ మరియు ఛాత్రోపాధ్యాయ సిబ్బంది అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా భావించిన ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ దిగ్విజయం చేయాలని హరిపాలెం పిహెచ్ సి అధికారిని డాక్టర్ కళ్యాణి ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. నులి పురుగుల నుండి రక్షణకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, "బహిరంగ ప్రదేశాలలో మలవిసర్జన చేయకూడదని"," ఎప్పుడూ మరుగుదొడ్డిని ఉపయోగించాలని", "చేతి గోళ్లను చిన్నవిగా శుభ్రంగా ఉంచుకోవాలని ","ఎప్పుడూ శుభ్రమైన నీటిని తాగాలని"ప్రధానోపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు తెలియజేశారు. పాఠశాలలోని విద్యార్థులందరికీ "ఆల్బెండ జోల్ మాత్రలు " అందించి ప్రతి ఒక్కరి చేత బాగా నమిలించి మింగించి నీళ్లు



తాగించారు. ఒకటి నుండి 19 సంవత్సరాలు లోపు వయసు గల పిల్లలకు ఇవి ఎంతో ఉపయోగపడుతుందని వీరు తెలిపారు



పాడేరు,ఫిబ్రవరి 9,మేజర్ న్యూస్ :నేడు జాతీయ నులిపురుగుల దినోత్సవం లో భాగంగా తలసింగి ప్రభుత్వ బాలుర పాఠశాలలో 540 మంది విద్యార్థులకు నులిపురుగుల నివారణకు గాను ఆల్బెండజోల్ మాత్రలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ .సాధన, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ జాన్ విద్యార్థులకు చప్పరించి తినాలని సూచించారు.ఈ సందర్భంగా వారు విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ నులిపిరుగుల మాత్రలు ప్రతి ఆరు నెలలకు ఒకసారి

## పురుగుల నివారణ కార్యక్రమం విజయవంతం

వేసుకోవడం వల్ల పొట్టలో ఏర్పడే నులిపురుగులను మనం నివారించవచ్చని, రక్తహీన హీనత బారి నుండి కపడకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చునని, నులిపురుగులు పొట్టలో చేరకుండా ఉండాలంటే భోజనం చేసే ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవాలని, చేతి వేళ్ల గోర్లను ఎక్కువగా పెంచుకోకూడదని వారానికోసారి గోళ్లను తొలగిస్తుండాలని, పరిశుభ్రమైన ఆహారం తినాలని, నులి పురుగులు పొట్టలో ఏర్పడడం వల్ల రక్తహీనత ఏర్పడడమే కాకుండా మనకు వ్యాధులు సంక్రమించినప్పుడు ఆ వ్యాధి తీవ్రతను తట్టుకోలేక ప్రాణాపాయం కలిగే అవకాశం ఎక్కువగా ఉందని,అన్నారు.నులిపురుగులు పొట్టలో ఉండడం మూలంగా మంద బుద్ధి ఏర్పడుతుందని, పొట్ట పెరిగిపోతుందని, ముఖం తెల్లగా మరి పోతుందని, ఇవన్నీటిని మనం నివారించుకోవాలంటే ఆరు నెలలకు ఓసారి ఆల్బెండజోల్ మాత్రలు ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా తీసుకోవడమే కాకుండా మన కుటుంబంలోని ఇతర సభ్యులకు కూడా తీసుకునేలాగా చెప్పాలని ఆమె చెప్పారు.ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు హెల్త్ అసిస్టెంట్ శెట్టి నాగరాజు, ఆశ వర్కర్ ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు లబ్ది చేకూర్చిన ఈ శ్రమ్ కార్డులు



పాడేరు:పిబ్రవరి 9:మేజర్ న్యూస్ :భారత ప్రభుత్వం కార్మిక శాఖ పేద బడుగు వర్గాలకు మేలు చేసే విధం గా రూపొందించిన ఈ శ్రమ్ కార్డ్ ఎంతమంది కార్మికులతోఉపయోగపడు తుంది. ఈ సందర్భం గాసహాయ కార్మిక అధికారి సూర్య నారాయణ మాట్లాడుతూ ఈ పథకం అల్లూరి సీతారామరాజు జిల్లా లో హుకుంపేట మండలం బొందులమామిడి మరియు బిలయి పుట్ గ్రామానికి చెందిన వారికి ఈ శ్రమ్ కార్డు ద్వారా రెండు లక్షల రూపాయలు బీమా పొందారని తెలిపారు. మత్స గెడ్డ లో బట్టలు ఉతికు తుండగా గెడ్డ లో పడిన మృతి చెందిన తమర్భ భవాని మరియు మట్టి పెళ్ళలు పడి మరణించిన గుల్లురు దేవదాసు కుటుబసభ్యులకు ఒక్కరికి రెండు లక్షల రూపాయల బీమా బ్యాంక్ అకౌంట్ లోకి జమా చేయడం జరిగిందని తెలియజేశారని తెలిపారు. ఈ శ్రమ కార్డ్ పొంది ఎవరైనా ప్రమాదానికి గురి అయినట్టు అయితే ముందుగా సహాయక కార్మిక అధికారి కి సమాచారం ఇవ్వలని తెలిపారు.మిగిలిన కార్మికులు అందరూ ఈ శ్రమ్ కార్డులు తప్పనిసరిగా సంబంధిత సచివాలయం లో చేయించుకోవాలని తెలిపారు. శుక్రవారం నాడు బాధితులు పాడేరు కార్యాలయం లో లేబర్ ఆఫీస్ సూర్య నారాయణ ను కలిసి ఈ కార్డు ద్వారా తమ కుటుంబాలకు ఎంతో మేలు జరిగిందని తెలిపారు

## నిశ్వార్థమైన సేవే మనస్సుకు ప్రశాంత



పద్మనాభం, ఫిబ్రవరి9, మేజర్ న్యూస్: సమాజానికి నిశ్వార్థమైన సేవచేసినపుడు ప్రతి మనిషి జీవితాంతం ప్రశాంతంగా జీవిస్తాడని నెల్లిమర్ల శ్రీమహాదుర్గ పీఠం పీఠాధిపతి శ్రవణ చైతన్య చిన్నస్వామి అనుగ్రహభాషణ చేసారు. శుక్రవారం మద్దిగ్రామంలో ఉన్న ఎంపీపీ కె.రాంబాబు గృహంలో ఏర్పాటు చేసిన ఆధ్యాత్మిక సందేశ కార్యక్రమంలో స్వామి పాల్గొని ఆధ్యాత్మిక ప్రవచనాలు చేసారు. ప్రతి ఒక్కరు భక్తి భావం కలిగి ఉండాలని కోరారు. మద్దిగ్రామం ఆధ్యాత్మికంగా పరిడివిల్లుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే జీవిత ప్రశాంతత కోసం ఆయన పలు సూచినలు సూచించారు.అనంతరం గ్రామంలో పల్లిగెడ్డ వద్ద ఉన్న శ్రీధర్మశాస్త సేవా పీఠంను, అక్కడే నిర్మితమవుతుతున్న సాగర కనక దుర్గ ఆలయాన్ని ఆయన సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కె.రాంబాబు, మండల వైసీపీ యూత్ అధ్యక్షుడు బి.సత్యనారాయణ, పి.ఎ.సి.ఎస్.చైర్మన్ బి.శ్రీను, డైరెక్టర్ ప్రకాష్, పాలత్పత్తిదారుల సంఘ అధ్యక్షుడు ప్రకాష, పాల్గొన్నారు

## ంపు నూతన ఎంపీడీవో కార్యాలయం ప్రారంభం

దేవరాపల్లి, ఫిబ్రవరి 9 మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన మండల పరిషత్ కార్యాలయ భవనాన్ని రేపు (ఆదివారం) డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు ప్రారంభించనున్నట్లు ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు, మండల వైసిపి అధ్యక్షులు బూరె బాబురావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రూ 2.50 కోట్లతో రాష్ట్రంలోని ఎక్కడా లేని విధంగా అత్యాధునిక హంగులతో ఈ భవన నిర్మాణం పూర్తి చేసుకుందన్నారు. మధ్యాహ్నం 2 గంటలకు జరుగు ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, వివిధ విభాగాల అధ్యక్షులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు ఈ సందర్భంగా కోరారు.

## కించుమండలో జగనన్న ఆరోగ్య సురక్ష.



డుంబ్రిగుడ మేజర్ న్యూస్:- మండలంలోని కించుమండ ఆశ్రమ బాలుర పాఠశాలలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష పథకంలో భాగంగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 214 మంది వ్యాధిగ్రస్తులు పాల్గొనగా వారికి వైద్య అధికారులు వైద్య పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు.ఈ శిబిరంలో ప్రత్యేక వైద్య నిపుణులు విజయ్ కుమార్, డుంబ్రిగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి పి రాంబాబు, కుమార్ రత్న, తాసిల్దార్ హేమావతి, సర్పంచ్, వైద్య సిబ్బంది, గిరిజనులు పాల్గొన్నారు.

## వివాహాది శుభకార్యాలకు వస్త్రాల ప్రదర్శన



విశాఖపట్నం ఫిబ్రవరి 9 మేజర్ న్యూస్ 2024:రానున్న వివాహ సీజన్ సదర్భంగా నేషణ సిల్క్ ఎక్స్ పో వారు ఫిబ్రవరి 9వ తేదీ నుంచి 13 వ తేదీ వరకు 5 రోజులు పాటు స్థానిక హోటల్ గ్రీన్ పార్క్, వాల్తేరు మెయిన్ రోడ్ నందు భారీ వస్త్ర ప్రదర్శన నిర్వహిస్తున్నారు. ఈ ఎక్స్ పోలో అద్భుతమైన ఎత్నిక్ వస్త్రాలు, సాంప్రదాయ సిద్ధమైన ప్రింట్లు, విభిన్న వర్ణాలు, విస్తృత శ్రేణి వస్త్రాలు పలు రకాల ఉపకరణాలు అన్ని ఒకేచోట ఈ ఎక్స్పోలో లభిస్తాయని నిర్వాహకులు తెలిపారు సాంప్రదాయ వస్త్రాలు ఇష్టపడే వారికి పోచంపల్లి కాటన్, వెంకటగిరి, ఉప్పాడ పట్టు చీరలు, కాంచీపురం నుండి బంగారం లేదా వెండి జరీ చీరలు అందుబాటులో ఉన్నాయని . ఇంకా ఈ ఎక్స్పోలో వివిధ రకాల దుపట్టాలు, సల్వార్ మెటీరియల్స్, జైపూర్ కుర్తీలు, రాజస్థాన్ కోటా డోరియా, బనారస్ జమదనీ, జమావర్, ఉత్తరప్రదేశ్ చికాన్ వంటివి కాశ్మీరీ పాష్మినా సిల్క్ లాంటి ప్రత్యేకమైన వస్త్రాలు అందుబాటులో ఉన్నాయన్నారు . ఈ ఎక్స్పోలో బెడ్ షీట్లు వగైరా రాజస్థాన్ వారి పలు రంగుల తలపాగాలు, అనేక రకాల కాటన్ షర్టులు మగవారి కోసం కూడ ప్రదర్శించబడుతున్నాయన్నారు

## లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం పై పర్యవేక్షణ

కొత్తవలస . తరగతి గదులలో విద్యలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాంలో భాగంగా మండల విద్యాశాఖ అధికారిని శ్రీదేవి ఆధ్వర్యంలో పర్యవేక్షణ నిర్వహించారు ఈ సందర్భంగా మండలంలోని వీరభద్రపురం మండల ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఎంఈఓ రిసార్స్ పర్సన్స్ తో కలిసి కార్యక్రమం అమలవుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో ఏడు అప్పర్ ప్రైమరీ స్కూళ్లు. 8 జిల్లా పరిషత్ స్కూల్లో 6. 7. 8 తరగతిలో విద్యార్థులు విద్య లొ వెనుకబడిన వారిని గుర్తించి లెర్నింగ్ ఇంప్రూ వ్మెంట్ ప్రోగ్రాం ద్వారా వారికి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలియజేశారు. ప్రతిభ గల విద్యార్థులతో సమానంగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఈ కార్యక్రమం నిర్వహణ పని తీరుపై ఈనెల 20వ తారీకున రాష్ట్ర బృందం పర్యటిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ జేవీ సన్యాసి రావు. బండారు మోహనరావు. హెచ్ఎం జె శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ పై డిక్లరేషన్ సరి చూసుకోవాలి

### డ్వామా పిడి చిట్టిరాజు




**శ్రీకాకుళం, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** పోస్టల్ బ్యాలెట్ పై ఉన్న డిక్లరేషన్, సంబంధిత ఫారాలు అన్ని సరి చూసుకోవాలని డ్వామా పిడి చిట్టిరాజు చెప్పారు. సర్వీసు ఓటర్లు, డ్యూటీ చేసిన వారి ఓట్లనేవి రెండు రకాలుగా ఉంటాయన్నారు. పోస్టల్ బ్యాలెట్ కు అవసరమైన పేపర్లు కలిపి పెట్టాలని వివరించారు. పోస్టల్ బ్యాలెట్ కు అన్ని పక్కాగా ఉంటేనే ఆ ఓట్లను పరిగణనలోకి తీసుకుంటారని చెప్పారు. డిక్లరేషన్లు శాసన సభ, పార్లమెంటులకు వేర్వేరుగా ఉంటాయన్నారు. ఎన్నికల కమిషన్ ఇచ్చిన సూచనలు చూసుకోవాలని తెలిపారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సార్వత్రిక ఎన్నికలు - 2024లకు సంబంధించి శుక్రవారం (ఎఎల్ఎంటి) మాస్టర్ ట్రైనర్స్ శిక్షణ తరగతులలో జిల్లా మాస్టర్ ట్రైనర్స్ చిట్టిరాజుతో పాటు మెప్మా పిడి కిరణ్ కుమార్, గార మండలం ఉప్పరవానిపేట పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. శేషగిరిరావులు పాల్గొని పోస్టల్ బ్యాలెట్, ఈవిఎంలు, పోలింగ్ సంబందిత అంశాలపై అవగాహన కల్పించారు. మెప్మా పిడి కిరణ్ కుమార్ సెక్టోరియల్ అధికారులు ఎన్నికల్లో ఎలాంటి విధులు నిర్వహిస్తున్నదీ అవగాహన కల్పించారు. ప్రతీ అంశంపైన చాప్టర్ వారీగా చర్చ రూపంలో నిర్వహించారు. ఎన్నికల కమిషన్ ఇచ్చిన సూచనలు బాగా చదువుకోవాలన్నారు. సూక్ష్మ పరిశీలకులు చేయవలసిన విధులు, బాధ్యతలుపై అవగాహన కల్పించారు. ఈవిఎంలపై మెప్మా పిడి కిరణ్ కుమార్, కె.శేషగిరిరావులు అవగాహన కల్పించారు. పోలింగ్ పై ప్రధానోపాధ్యాయులు కె. శేషగిరిరావు మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఇచ్చిన సూచనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. పోలింగ్ అంశాలపై చర్చించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో శాసన సభ స్థాయి మాస్టర్ ట్రైనర్స్, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలందరూ నులిపురుగుల నిర్మూలన మాత్రలు వేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** పిల్లలందరూ నులిపురుగులు నిర్మూలనకు మాత్రలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాతూ 2-19 సంవత్సరాల వయసు లోపల ఉన్న విద్యార్థులందరు ఒక ఆల్బెండజోల్ మాత్ర వేసుకోవాలని చెప్పారు. ఈ మాత్రలు వలన ఏ విధమైన ఇబ్బందులు ఉండవని, ఏ విధమైన ఇబ్బందులు తలెత్తినా వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. విద్యార్థులు ఎవరైనా స్కూల్ కి రాకపోతే వారికి మాత్రలు పంపిణీ చేయాలని విద్యార్థులకు తెలిపారు. జిల్లాలో 4 లక్షల 64 వేల మంది పిల్లలు ఉన్నట్టు చెప్పారు. పిల్లలందరూ ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలన్నారు. నులిపురుగులు సోకిన పిల్లలు, కిశోర బాలలు ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కోకుండా ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని, నులిపురుగుల వలన రక్త హీనత, పోషకాల లోపం, ఆకలి మందగించడం, కడుపు నొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, బరువు తగ్గడం వంటివి ఉంటాయని చెప్పారు. రాబోయే రోజుల్లో ఎండలు అధికంగా ఉంటాయని అందరు తరచూ మంచినీరు త్రాగాలన్నారు. జిల్లా కలెక్టర్ విద్యార్థినీ, విద్యార్థులకు నులిపురుగుల నిర్మూలనకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మీనాక్షి, జిల్లా కోర్డినేటర్ డాక్టర్ సి.పి.శ్రీదేవి, జిల్లా మాస్ మీడియా అధికారి పైడి వెంకట రమణ, జిల్లా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉప విద్యాశాఖాధికారి రాకోటి విజయకుమారి,డా రమ్యా, ఎ.ఎన్.ఎమ్ మీనాక్షి, మోహిని, వెంకటేశ్వరులు, సతీష్, అప్పలనాయుడు, నారాయణ రావు, ఆశా వర్కర్ ఆదిలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్

### -ప్రముఖ వైద్య నిపుణులు దానేటి శ్రీధర్
### - వేడుకగా కాకినాడ ఆదిత్య రేజాయిస్ 2కె 2024 సక్సెస్ మీట్



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** క్రమశిక్షణతో కూడిన విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ దానేటి శ్రీధర్ అన్నారు. నగరంలోని 80 అడుగుల రోడ్డులో ఉన్న బృందావన్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం కాకినాడ ఆదిత్య జూనియర్ కళాశాల రేజాయిస్ 2కె 2024 సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా పాల్గొన్న డాక్టర్ దానేటి శ్రీధర్ మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చేందుకు విద్యార్థులు లక్ష్యంతో ముందుకెళ్లాలన్నారు. ఉన్నత చదువులు చదివి ప్రయోజకులు కావాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ పట్టుదలతో ప్రతి ఒక్కరూ బాగా చదివితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చన్నారు. ఎవరైతే తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను గౌరవిస్తారో వారు భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో నిలదొక్కుకోగలుగుతారని పేర్కొన్నారు. అనంతరం ట్రిపుల్ ఐటీ, ఎంబీబీఎస్, బీడీఎస్, వెటర్నరీ పరీక్షలలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన వారికి ఒకరికి 5000 చొప్పున 30 మందికి ?1,50,000లో నగదు ప్రోత్సకాలను అందజేశారు. ఎస్పీ జి.ఆర్ రాధిక మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని దాన్ని చేరుకునేందుకు అంకితభావంతో కృషి చేయాలన్నారు. కాకినాడ ఆదిత్య జూనియర్ కళాశాలలో చదువుతూ ఐఐటీకి ముగ్గురు, ఎన్ఐటి కి ఆరుగురు, ట్రిపుల్ ఐటీ కి ఇద్దరు, ఎంబిబిఎస్ కి ఒకరు, బీడీఎస్ కి ఇద్దరు, వెటర్నరీకి ఒకరు, ఏజీబీఎస్ కు ఐదుగురు, హార్టికల్చర్ కు ముగ్గురు ఎంపికయ్యారని తెలిపారు. వీరందరినీ కళాశాల సెక్రెటరీ దీపక్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఏం ఢిల్లీ శ్వరరావు అభినందించారు. ఈ సక్సెస్ మీట్ కార్యక్రమంలో బరాటం చక్రవర్తి, సిఏఓ రామారావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వై రామారావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన కార్యక్రమాలు అలరించాయి.

## ప్రజల వద్దకే నేరుగా ప్రభుత్వ వైద్య సేవలు

### ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో వైసీపీ నేత లోతుగెడ్డ

**కొత్తూరు, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** పేద ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశ్యం తో ఆరోగ్య సురక్ష కార్యక్రమం రాష్ట్రం లో అమలు చేస్తున్నారు వైసీపీ నేత జిల్లా వైసీపీ కోశాధికారి యల్‌తులసీ వర ప్రసాదరావు తెలియజేశారు. మండల కేంద్రమైన కొత్తూరు1లో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ కార్యక్రమం అందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పేద ప్రజలకు ప్రభుత్వ వైద్యసేవలు అందించాలన్న ఉద్దేశ్యం తో ఇంటింటికి డాక్టర్లను పంపించి వైద్యాసేవలు అందించిన ఘనత దేశంలో ఏ రాష్ట్రం లో అమలు చేయడం లేదన్నారు. అటువంటి ముఖ్యమంత్రి కి మనమంతా అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. పేదలకు ఆరోగ్య సేవలు అందించేందుకు ఆరోగ్యశ్రీ పరిధి ఇరవై ఐదు లక్షల కు పెంచినట్లు వెల్లడించారు. అదే విధంగా విలేజ్ క్లినిక్ ద్వారా వైద్య సేవలు అందిస్తున్నట్లు వెల్లడించారు. సురక్ష కార్యక్రమానికి హాజరైన రోగులకు లోతుగెడ్డ మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జనరల్ మెడిసిన్ డాక్టర్ ధర్మాన కిషోర్, గైనిక్ స్పెషలిస్ట్ డాక్టర్ అనురాధ, డాక్టర్ రామోహన్ యం పి హెచ్ ఇ ఓ లు కృష్ణమూర్తి, బుజ్జి బాబు, రేగెటి కన్నయ్య స్వామి, టంకాల రమణారావు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## 69 రోజుల కొత్తమ్మతల్లి హుండీ ఆదాయం రూ. 467269



**కోటబొమ్మాలి, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** భక్తుల ఇలవేల్పు కోరిన కోర్కెలు తీర్చే కొత్తమ్మ తల్లి 69 రోజుల ధర్మ హుండీ ఆదాయం రూ. 4,67,269 వచ్చినవి. గురువారం దేవాదాయ శాఖ సీనియర్ అసిస్టెంట్ జివిబిఎస్ రవికుమార్ ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు హుండీ లెక్కింపు జరిగింది. ఈ లెక్కింపు ఆలయ ధర్మకర్తలి మండలి చైర్మన్ బోయిన మాధవి కృష్ణారావు, ఆలయ ఈవో మీ రాధాకృష్ణ, ధర్మకర్తలి మండలి సభ్యులు బెవర పుణ్యవతి, భక్తుల తిరుమలరావు, పోలీస్ కానిస్టేబుల్ ప్రభావతి, భక్తులు గ్రామస్తులు సమక్షంలో జరిగింది.

## దేవాదాయ ధర్మ కర్తలతో సమావేశం అయినా సీఐ



**పాతపట్నం, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** ఈరోజు పాతపట్నం పోలీస్ స్టేషన్ నందు పాతపట్నం సి. ఐ. ఎన్. సాయి పాతపట్నం మండలంలో గల దేవాలయాలు అర్చకులు, ధర్మకర్తల తో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ మధ్యన దేవాలయాల్లో దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నందున దేవాలయాల్లో బంగారం, వెండి, పెద్ద మొత్తంలో నగదు ను ఉంచకుండా పూజా కార్యక్రమాలు జరుగు సమయంలో మాత్రమే దేవాలయాల్లో వాటిని ఉంచి అనంతరం సురక్షితమైన ప్రదేశములో భద్రపరచవలెను అని తెలియజేసినారు. ఎవరైనా అనుమానితులు దేవాలయాల పరిసర ప్రాంతాల్లో కనిపించిన ఎడల పోలీస్ వారికి వెంటనే తెలియపరచాలని తెలిపారు. అదేవిధంగా దేవాలయాల్లో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, ఈరోజు రాత్రి సమయంలో దేవాలయాల్లో గ్రామస్తులు కమిటీలుగా ఏర్పడి నిద్రించాలి అని సూచన ఇచ్చినారు.

## జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం



**జలుమూరు, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** జలుమూరు మండలం అచ్చుతాపురం గ్రామ పంచాయతీ లో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్రలలో నందు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భముగా ఈ ఓ బి ఎమ్ నాయుడు, ఏ ఎన్ ఎమ్, ఆశ ఆధ్వర్యములో జరిగిన కార్యక్రమము నందు విద్యార్థిని, విద్యార్థులకు కొన్ని సూచనలు చేసియున్నారు. నులి పురుగుల నుండి రక్షణకు పరిసరాలను పరి శుభ్రముగా ఉంచాలని చేతి గోళ్ళను చిన్నవిగా శుభ్రముగా ఉంచుకోవాలని, ఎప్పుడు శుభ్రమైన నీటిని త్రాగాలని, భోజనం చేసే ముందు చేతులు శుభ్రం చేసుకోవాలని సూచించి యున్నారు, వారి చేతులు మీదుగా ఆల్బండాజోలు 400 ఎమ్. జి. టాబ్లెట్లు పిల్లలకి ఇచ్చియున్నారు. ఈ కార్యక్రమములో ఈ ఓ బి ఎమ్ నాయుడు,ఏ ఎన్ ఎమ్,ఆశ, అంగన్వాడీ సిబ్బంది ప్రదానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## శంఖారావసభను విజయవంతం చేద్దాం

### మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



**నరసన్నపేట, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈనెల 12వ తేదీన నరసన్నపేట నియోజకవర్గంలో నిర్వహించనున్న శంఖారావం సభను విజయవంతం చేయాలని,కార్యకర్తలతో ప్రజలతో నాయకులతో లోకేష్ బాబు నిర్వహించనున్న సమావేశానికి ప్రతి కార్యకర్త హాజరై కార్యకర్తల క్రమశిక్షణను ఇనుమడింపజేయాలని పిలుపునిస్తూ నరసన్నపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పోలాకి, నరసన్నపేట మండల, క్లస్టర్, యూనిట్,మండల కమిటీ ముఖ్య నాయకులుతో మాజీ శాసన సభ్యులు,ఇంచార్జ్ బగ్గు రమణమూర్తి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులను కార్యకర్తల ఉద్దేశించి మాట్లాడిన రమణమూర్తి గత నాలుగు సంవత్సరాల 10 నెలల కాలంగాఅనేక ఇబ్బందులు ఎదుర్కొని,పార్టీ పిలుపు ఇచ్చిన ప్రతి కార్యక్రమంలో కార్యకర్తలు నాయకులు పార్టీకి వెన్నుదన్నుగా ఉన్నారని, రానున్న రెండు నెలల కాలం ప్రతి కార్యకర్త, నాయకుడు శ్రమించి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా చేయడానికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని, ఇన్నాళ్లు పడ్డ కష్టానికి మరో రెండు నెలల్లో ప్రతిఫలం రానుందని, మనందరం కలిసికట్టుగా పనిచేసే సమిష్టి విజయాన్ని సాధిద్దామని, తెలుగుదేశం పార్టీకి కష్ట సమయాల్లో వెన్నుదన్నుగా ఉన్న ప్రతి కార్యకర్త రుణం తీర్చుకోలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట పోలాకి మండలాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో డి వార్మింగ్ డే



**నరసన్నపేట, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** నరసన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ నులుపురుగులు నిర్మూలన కార్యక్రమం. భాగంగావిద్యార్థిని విద్యార్థులకు నులిపురుగుల నిర్మూలన మాత్రలను నమిలి మింగించే కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు వెంకట్రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. నరసన్నపేట మండల విద్యాశాఖ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు డి వార్మింగ్ టాబ్లెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీ విడుదల చేయాలి

### - అప్రెంటిస్ విధానం రద్దు చేయాలి
### - 11వ తేదీన సీఎం కార్యాలయం ముట్టడి



**పలాస, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని నిరుద్యోగ సమస్య పరిష్కరించడంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విఫలమయ్యారని, మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని కాశీబుగ్గ సిపిఐ పార్టీ ఆఫీసులో పత్రికా విలేకర్లల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.అనంతరం ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మొజ్జాడ యుగంధర్, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు గోరు వాసు లు మాట్లాడుతూ ఎన్నికల ముందు మెగా డీఎస్సీ ఇస్తామని చెప్పి ఐదేళ్లుగా నిరుద్యోగులను ఊరించి మెగా మోసం చేశారని అంతేకాకుండా అప్రెంటిస్ విధానం తీసుకువచ్చి నిరుద్యోగులను నిలువునా మోసం చేశారని వారు అన్నారు. ఎన్నికల ముందు రాష్ట్రంలో 25 వేల ఉపాధ్యాయులు ఖాళీగా ఉన్నాయని, వాటిని మెగా డీఎస్సీ ద్వారా భర్తీ చేస్తామని చెప్పి నేడు 6100 పోస్టులు ఇవ్వడం నిరుద్యోగుల పక్షాన మోసానికి నిదర్శనమని, ఐదేళ్లుగా కోచింగ్ సెంటర్లలో హాస్టల్ రూమ్లలో ఉంటూ డీఎస్సీ కోసం నిరుద్యోగులు సిద్ధమవుతున్నారని, ఐదేళ్ల కాలంతో పాటు డబ్బు, యువశక్తి ప్రభుత్వ విధానాల వలన వృధా అయ్యింది అన్నారు. ఏదేమైనా మెగాడిఎస్సి ఇవ్వకపోతే అఖిల భారత యువజన సమాఖ్య, ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగ పోరాట సమితి ఆధ్వర్యంలో ఈనెల 11వ తేదీన సీఎం కార్యాలయం ముట్టడిస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు వల్లభ రావు, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లు నిర్మాణం చేసినట్లు వైసీపీ నేతల ప్రకటనలపై గిరిజన నేతలు ద్వజం

### వేయని రోడ్లు వేసినట్లు ఎలా ప్రకటించారు



**కొత్తూరు, ఫిబ్రవరి 9, మేజర్ న్యూస్:** కొత్తూరు మండలం గొట్టిపల్లి, అడ్డంగి పంచాయితీ పరిధిలో రోడ్లు వేయకుండా వేసినట్లు వైసీపీ నేతలు ప్రకటించడం పై గొట్టిపల్లి సర్పంచ్ ప్రతినిధి నిమ్మక రామకృష్ణ, అడ్డంగి సర్పంచ్ కూరంగి మల్లేశ్వ రరావు, యంపిటిసి సవర సుశీక తీవ్ర అభ్యంతరం తెలియజేశారు. గొట్టి పల్లి పం చాయితీ కాకర గూడ నుండి చీపురుపల్లి మీదుగా ఉల్లిమాను గూడవరకు 18లక్షల రూపాయలవ్యయం తో సిసి రోడ్డు, అడ్డంగి పంచాయితీ పుట్టిగాం నుండి అబ లాసింగి వరకు 1.50 కోట్ల రూపాయలతో బిటి రోడ్డు వేసినట్లు వైసీపీ నేతలు సమావేశాలు పెట్టి చేసిన ప్రకటనలు పై వారు ద్వజమెత్తారు. రోడ్లు వేయకుండా వేసినట్లు కొత్తూరు మండల గిరిజనులను వైసీపీ నేతలు మోసాగిస్తున్నారని వారు దుయ్య బట్టారు. ఎమ్మెల్యే ను తప్పుత్రోవ పట్టించి ఇటువంటి తప్పుడు ప్రకటనలు ఇచ్చి తమ కార్యకలాపాలు సాగించుకో డానికి తప్ప రోడ్లు ఎక్కడున్నాయని వారు ప్రశ్నించారు. ప్రకటనలు ఇచ్చిన వార్తల పై ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వెళ్తామని వారు వెల్లడించారు. రోడ్లు వేయకుండా వేసినట్లు ప్రకటించి వేయకుండా నిధులు దుర్వినియోగం చేశారా అన్న విషయం బయటకు వెల్లడించాలని కోరారు. ఇటు వంటి నేతలు ఉండబట్టే మా గిరిజన గ్రామాలు అభివృద్ధి లేకుండా ఉన్నాయని వారు ఆరోపించారు.ఇటువంటి తప్పుడు ప్రకటలను ఇచ్చే నేతల పదవులను తొల గించి తమకు న్యాయం చేకూర్చాలని వారు విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా రోడ్లు వేసామని ప్రకటించిన రోడ్లు గిరిజనులతో దర్శనమిస్తున్నాయని తెలియజేశారు.



## పేరుకే నిషేధం.. బాహాటముగా అమ్మకం!

### - హానికర ఖైని, గుట్కా బహిరంగ అమ్మకం
### - అమ్మకం దారులకు సహకరిస్తున్న అధికారులు!



**నరసన్నపేట, ఫిబ్రవరి 9, మేజర్ న్యూస్:** నరసన్నపేట పట్టణము పరిసర ప్రాంతాలలో నిషేధిత ఖైని, గుట్కా అమ్మకాలు బాహాటంగా జరుగుతున్నాయి. ప్రభుత్వం నిషేధించిన ఖైని, గుట్కా, పాన్ పరాగ్ అన్ని షాపులలో బహిరంగంగా విక్రయిస్తున్నారు. హోల్ సేల్ విక్రయ దారులు, రిటైల్ వర్తకులు భయము బెదురు లేకుండా అమ్మకాలు సాగిస్తున్నారు. ఎవరికి ఇవ్వవలసిన మామూలు వాళ్లకి ఇస్తున్నాం కాబట్టి భయపడవలసిన అవసరం మాకేంటి అని విచ్చలవిడిగా అమ్మకాలు జరుపుకుంటున్నారు. నిషేధిత జాబితాలోని నాణ్యత ప్రమాణాలు లేని ఖైని, గుట్కా, పాన్ పరాగులు తినడం వల్ల ప్రజల ఆరోగ్యము పై తీవ్ర ప్రభావం చూపుతుందని వైద్యులు తెలియజేస్తున్నారు. కానీ సంబంధిత అధికారులు మాత్రం ఎటువంటి చర్యలకు ఉపక్రమించకుండా అమ్మకం దారులకు సహకరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఖైని గుట్కా వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## జమ్ము జంక్షన్‌లో శంఖారావం సభాస్థలి



**నరసన్నపేట, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈనెల 12వ తేదీన నరసన్నపేట నియోజకవర్గంలోని ఎన్నికల శంఖారావం కార్యక్రమంలో భాగంగా పర్యటిస్తున్న నేపథ్యంలో సభాస్థలి ఏర్పాట్లను పరిశీలించిన నరసన్నపేట నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి. ఈ కార్యక్రమంలో భాగంగా కార్యకర్తలు నాయకులతో నారా లోకేష్ మాట్లాడనున్నారు. భారీ ఎత్తున కార్యకర్తలు నాయకులు ప్రజలు హాజరవుతారని భావిస్తున్న తెలుగుదేశం పార్టీ ప్రతినిధులు అందుకు తగ్గ ఏర్పాట్లను పర్యవేక్షించే కార్యక్రమంలో భాగంగా జమ్ము జంక్షన్ లో ఉన్న ఖాళీ స్థలంలో బహిరంగ సభ వేదికను ఖరారు చేస్తూ కార్యకర్తలకు నాయకులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సౌకర్యాలు కల్పనకుప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ట్రాఫిక్ సమస్య లేకుండా సభ కార్యక్రమాలు సజావుగా నిర్వహించుకోవాలని, సభాస్థలి పరిసరాలను పరిశీలించిన నరసన్నపేట సి. ఐ, బి. ప్రసాదరావు తెలుగుదేశం పార్టీ నాయకులకు విజ్ఞప్తి చేశారు.

## నారా లోకేష్ శంఖారావం సభను జయప్రదం చేయండి



**పలాస, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** శంఖారావం కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పలాస నియోజకవర్గానికి వస్తున్న సందర్బంగా గౌతు శిరీష పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. శంఖారావం కార్యక్రమం, కేదరిపురం దగ్గర్లో కంబిరిగాం కూడలిలో వి.బి.సిటీలో మధ్యాహ్నం 1గంటకు విచ్చేయుచున్న సందర్భంగా కార్యకర్తలు, అభిమానులు నాయకులు ప్రజలు పెద్దయెత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలి




**శ్రీకాకుళం, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలి జిల్లా న్యాయ సేవధికార సంస్థ కార్యదర్శి ఆర్ సన్యాసినాయుడు గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ వారి ఆదేశం మేరకు శ్రీకాకుళం జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు అధ్యక్షులు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జునైద్ అహ్మద్ భావన సూచనపై కార్యదర్శి జిల్లా న్యాయ సేవ అధికారసంస్థ మరియు సీనియర్ సివిల్ జడ్జ్ ఆర్ సన్యాసినాయుడు శ్రీకాకుళం జిల్లాలోని అంపోలలోని కేంద్ర కారాగారము సందర్శించారు ఈ కార్యక్రమంలో జడ్జి గారు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో జడ్జిగారు అందరితో వ్యక్తిగతంగా ముచ్చటించి వారికి అందు తున్న వసతులపై ఆరా తీశారు 18 సంవత్సరాలు కంటే తక్కువ వయసు ఉన్న వారు ఎవరు కారాకారములో ఉండరాదని మైనర్ ఎవరైనా ఉంటే వారిని మైనర్లకే ప్రత్యేకంగా నిర్దేశించిన హోమల్లో మాత్రమే ఉండాలని తెలిపి కారాగారంలోని ఖైదీల అందరి వయసు తదితర వివరములు అడిగి తెలుసుకున్నారు అంతేకాకుండా ఖైదీల కు అందు తున్న న్యాయ సహాయము వైద్య సహాయం మరియు ఇతర వివరములపై ఆరా తీశారు ఎవరైనా ఖైదీకి ఖైదీలకు న్యాయవాదులు పెట్టుకునే ఆర్థిక స్తోమత లేకపోయినట్లయితే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఉచితంగా న్యాయవాదిని నియమించి కేసు నడిపిస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జైలర్ ఉదయభాస్కర్ జైలు సిబ్బంది పెద్ద సంఖ్యలో ముద్దాయిలు పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలి

## ప్రధాన నీటి సరఫరా కేంద్రాన్ని పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి



**బొబ్బిలి, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** పట్టణం లో త్రాగు నీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత ఇంజినీరింగ్ సిబ్బంది పై ఉందని మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి సూచించారు. ఈ మేరకు కమిషనర్ శ్రీమతి ఎల్. రామలక్ష్మి క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా శుక్రవారం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అసిస్టెంట్ ఇంజనీర్లు మరియు పైప్ లైన్ ఫిట్టర్లతో భోజరాజపురం ప్రధాన నీటి సరఫరా కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం భోజరాజపురం ప్రధాని నీటి సరఫరా కేంద్రం వద్ద గల ఇన్ఫిల్టరేషన్ బావులు పరిశీలించి అందులో ఉన్న మోటార్ల పనితీరును అడిగి తెలుసుకున్నారు. 100 హెచ్పి మరియు 30 హెచ్పి మోటార్లను పరిశీలించి స్టాండ్ బై గా ఉన్న మోటార్లను మరమ్మత్తులు చేయించి తిరిగి వినియోగంలోకి తీసుకురావలసిందిగా ఆదేశించారు. క్లోరినేషన్ నిల్వలు మరియు రానున్న వేసవి దృష్ట్యా తీసుకోవలసిన ముందస్తు నీటి ఎద్దడి నివారణ చర్యలను అడిగి తెలుసుకున్నారు. నదీ ప్రవాహం తక్కువగా ఉన్నందున ఇన్ఫిల్టరేషన్ బావులకు నీరు చేరేలా ఏర్పాట్లు చేయాలని చర్యలు తీసుకోవాలని సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్లకు మరియు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారికి ఆదేశించారు. తదుపరి ఐటిఐ కాలనీ వద్ద నిర్మాణ దశలో ఉన్న ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను పరిశీలించి పని జరుగుతున్న తీరును అక్కడే ఉన్న సూపర్వైజర్ ని అడిగి తెలుసుకున్నారు.

# 20686 మందికి ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

## పూసపాటిరేగ జడ్పీ ఉన్నత పాఠశాలలో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీపీ కళ్యాణి



**పూసపాటిరేగ, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా ఆల్బెంజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఎంపీపీ మహంతి కళ్యాణి అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పూసపాటిరేగ జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కళ్యాణ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా మానవ ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఇటీవల కాలంలో మండలంలోని అన్ని గ్రామాలకు ఉచిత ఆరోగ్య శిబిరాలను నిర్వహించే వ్యాధి నిర్ధారణ పరీక్షలతో పాటు అందుకు అవసరమైన ఉచిత మందుల పంపిణీ కార్యక్రమాన్ని కూడా నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. తాజాగా నులిపురుగుల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలకు చెందిన విద్యార్థులందరికీ ఆల్బండ్ జోలు మాత్రలు పంపిణీ కార్యక్రమాన్ని సరఫరా చేయడమే కాకుండా వాటిని దగ్గరుండి వేయించే కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వైద్యాధికారి రాజేష్ వర్మ మాట్లాడుతూ 98.5% మాత్రలు పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేసినట్లు ఈ సందర్భంగా తెలిపారు. 21 వేల మంది గాను ఇప్పటివరకు 20686 మందికి మాత్రలు పంపిణీ పూర్తి చేసినట్లు ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ మహంతి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ చంటి రాజు, సర్పంచ్ సీతారాంల, ప్రధానోపాధ్యాయులు శంకర్రావు, ఆరోగ్య సిబ్బంది ఆర్ వి రమణ తదితరులు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీ కాదు దగా డీఎస్సీ



**బాడంగి, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ ద్వారా వేలాది ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని హామీలు గుప్పించిన జగన్‌మోహన్‌రెడ్డి కేవలం 6,100 పోస్టులతో డీఎస్సీ ప్రకటించబోవడం దారుణమని టిడిపి పార్టీ బాడంగి మండల అధ్యక్షులు తెంటు రవిబాబు విజయనగరం పార్లమెంట్ బీసీ సాధికార కొప్పల వెలమ కన్వీనర్ కొల్లి అప్పలనాయుడు టిడిపి పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ పాలవలస గౌరుఅన్నారు. బాడంగి లో శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఇది మెగా డీఎస్సీ కాదు.. దగా డీఎస్సీ? అని వారు విమర్శించారు. రాష్ట్రంలో 26 వేలు ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉంటే కేవలం 6,100 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చి చేతులు దులుపుకోవడం దారుణమన్నారు. మెగా డీఎస్సీ అంటూ పాదయాత్రలో ఇచ్చిన హామీ ఏమైందని వారు ప్రశ్నించారు. రాష్ట్రంలో టెట్ క్వాలిఫై అయినవారు దాదాపు 10 లక్షల మంది వరకు ఉన్నారని, వారందరూ డీఎస్సీ రాయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. నిరుద్యోగులపై జగన్ సర్కారుకు నిజమైన ప్రేమ ఉంటే 26 వేల ఉపాధ్యాయ పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. వారందరికి ఉద్యోగాలు వస్తే 26 వేల కుటుంబాలు బాగుపడినట్లేనని వారు అన్నారు.

**అంతే కాకుండా జాబ్ క్యాలెండర్ ఏదీ? అని**

ఏటా జనవరి 1న జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని, ఉద్యోగాల భర్తీ ప్రక్రియ చేపడతామని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెప్పి నాలుగున్నరేళ్లు గడిచినా అతీ గతీ లేదన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కల్లబొల్లి మాటలు చెప్పి నిరుద్యోగులను వంచించేందుకు మరో డ్రామాను తెరపైకి తీసుకువచ్చారన్నారు. నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుతున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి డ్రామాలను ఎవరు నమ్మే స్థితిలో లేరని వారు ఎద్దేవా చేశారు. రోజు రోజుకు నిరుద్యోగుల్లో అగ్రహజ్వాలలు మిన్నంటుతున్నాయని అన్నారు. ఒక వైపు తల్లిదండ్రులకు భారమవుతున్నామనే బాధ.. మరో వైపు వయోపరిమితి పెరిగిపోతుందనే ఆందోళన వారిలో కనబడుతోందని వారు అన్నారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఉద్యోగాలన్నీ భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వారితోపాటు వివిధ గ్రామాల తాజా మాజీ ప్రజాప్రతినిధులు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కనకదుర్గమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే శంబంగి



**బొబ్బిలి, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** విజయవాడ ఇంద్రకీలాద్రిపై వేంచేసియున్న కనకదుర్గమ్మను శుక్రవారం ఉదయం బొబ్బిలి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ శంబంగి వెంకట చిన అప్పలనాయుడు ఆయన సతీమణి చిన్నమ్మలు కలిసి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్ర,నియోజకవర్గ ప్రజలందరిపై దుర్గమ్మ ఆశీస్సులు ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం ఆలయ పండితుల ఆశీర్వచనాలు తీసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## విద్యార్థులుకు నులి పురుగులు

# నివారణకు మాత్రలు పంపిణీ



**బొబ్బిలి, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** బొబ్బిలి మండలం పిరిడి గ్రామంలో శుక్రవారం హై స్కూల్ నందు నులిపురుగులు నివారణ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు టాబ్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవికుమార్, మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్, వైద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు ఇతర ఉపాధ్యాయులు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# తైక్వాండోలో బ్లాక్ బెల్ట్స్ సాధించిన బొబ్బిలి క్రీడాకారులు

## క్రీడాకారులును అభినందించిన బేబీ నాయనా



**బొబ్బిలి, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** నవంబర్ 26వ తేదీన విజయనగరం జిల్లా తైక్వాండో అసోసియేషన్ సెక్రెటరీ అయినా చెలికానీ వేణుగోపాలరావు ఆధ్వర్యంలో జరిగిన బ్లాక్ బెల్ట్ టెస్ట్ లో బొబ్బిలి తైక్వాండో క్లబ్ క్రీడాకారులైన జి.చరిత , ఎస్.తేజేశ్వర్, బి.భరద్వాజ్, యు.సుసాన్ నేస్సి, డి. జాహ్నవి, డి.ఆదిత్య, యువ కిషోర్ బ్లాక్ బెల్స్ సాధించారని బొబ్బిలి తైక్వాండో సీనియర్ కోచ్ బంకురు ప్రసాద్ తెలిపారు. ఈ క్రీడాకారులు తైక్వాండో లో బ్లాక్ బెల్ట్ సాధించినందుకు బొబ్బిలి తైక్వాండో క్లబ్ అధ్యక్షులు శ్రీ బేబీ నాయున ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. మరియు ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు కళ్యాణ్ బద్రి, కిరణ్ కుమార్ మరియు క్రీడాకారుల యొక్క తల్లిదండ్రులు కూడా పాల్గొన్నారు.

# సూర్య విజయనగరం

## నాలుగేళ్ళు తరువాత కేసులు

# పెట్టడం ఎంతవరకు సమంజసం



**బొబ్బిలి, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** వైసిపి ప్రభుత్వం 2021 లో ఆస్తి పన్ను, చెత్త పన్ను ప్రజలపై భారాలు వేసినందుకు నిరసనగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బొబ్బిలి మున్సిపల్ ఆఫీసు ముందు ధర్నా జరిగింది. ఆస్తి విలువ ఆధారిత పన్ను అన్యాయమని, చెత్త మీద పన్ను అన్యాయమని ప్రభుత్వం తక్షణమే వీటిని రద్దు చేయాలని ఆందోళన చేస్తే ప్రభుత్వం సి ఆర్ నెం. 211/ 2021 కేసు నమోదు చేసి సమన్లు పంపించారు. ఈ మేరకు శుక్రవారం కోర్టుకు హాజరవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసులు పెట్టి ప్రజల తరపున పోరాడే వాళ్లను భయపెట్టాలని చూస్తే పోరాటాలు ఆగవని సిపిఎం పార్టీ నాయకులు పి. శంకర్రావు, వేమిరెడ్డి లక్ష్మి నాయుడు, బి.గోపాల్ అన్నారు. 2021 లో జరిగిన కార్యక్రమాన్ని నాలుగు సంవత్సరాలు తరువాత కేసులు పెట్టడం ఏంటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తక్షణమే అక్రమ కేసులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

# చందులూరులో ఆరోగ్య సురక్ష -2 కార్యక్రమం

## - ప్రారంబించిన జె సి ఎస్ కన్వీనర్ కిశోర్



**లక్కవరపుకోట, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** మండలం లోని చందులూరు గ్రామంలో ప్రభుత్వము రెండో విడత చేపట్టిన ఆరోగ్య సురక్ష -2 కార్యక్రమాన్ని చందులూరు ఎంపీటీసీ జె సి ఎస్ కన్వీనర్ యడ్ల కిశోర్ ప్రారంబించారు ఈ కార్యక్రమం లో ప్రభుత్వ వైద్యులు అజయ్ కుమార్ అద్వర్యం లో గ్రామం లోని రోగులను పరీక్షించి మందులు అందజేశారు ఈ సందర్భంగా యడ్ల కిశోర్ మాట్లాడుతూ ప్రభుత్వము ప్రజల ఆరోగ్యము పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని ప్రతి సచివాలయ పరిధిలో వెల్నెస్ కేంద్రాలు ఏర్పాటు 104 ద్వారా ఆరోగ్య సేవలు తో పాటు ఆరోగ్య సురక్ష కార్యక్రమము నిర్వహించి ఇంటి వద్దకె డాక్టర్ వచ్చేలా చేస్తున్నారన్నారు అలాగే ఆరోగ్య శ్రీ ద్వారా 25 లక్షల ఖర్చు వరకు వివిధ రకాల ఆపేరెసన్స్ చికిత్సలు కార్పొరేట్ హాస్పిటల్స్ లో చేయించుకునే అవకాసం కల్పించింది అని సీఎం జగన్ నిరంతరం ఇలాంటి సంక్షేమ పదకాలు అమలు చేస్తూ పేద మధ్య తరగతి ప్రజలకు అండగా వుంటున్నారన్నారు ఇటువంటి ముఖ్యమత్రి కి ప్రజలందరూ అండగా ఉండాలని కోరారు.

# సూర్య పార్వతీపురం

## నారా లోకేష్ శంఖారావం

# సభను జయప్రదం చేయండి

## నియోజకవర్గ ఇన్చార్జ్ జగదీశ్వరి పిలుపు



**పార్వతీపురం, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** ఈనెల 13వ తేదీన కృప నియోజకవర్గ పరిధిలోని గరుగుబిల్లి మండలం ఎర్రన్న గుడి వద్ద నిర్వహించ తలపెట్టిన తెలుగుదేశం పార్టీ శంఖారావం సభను విజయవంతం చేయాలని నియోజకవర్గం పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జిల్లా పర్యటనలో భాగంగా జరప తలపెట్టిన శంఖారావం ఎన్నికల ప్రచార సభను తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు శ్రేణులు అత్యధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. శుక్రవారం ఉదయం మండలం చినమేరంగి గ్రామం మాజీ మంత్రి శత్రు చర్ల విజయరామరాజు కోటలో ఆయన అధ్యక్షతన నియోజకవర్గస్థాయి సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు కార్యదర్శులతో పాటు రాష్ట్రస్థా యి అరకు పార్లమెంటు స్థాయి నాయకులను హాజరై శంఖారావం సభ విజయ వంతానికి చేపట్టాల్సిన కార్యక్రమం పైదిసా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా శత్రుచర్ల మాట్లాడుతూ రానున్నది తెలుగుదేశం పార్టీ ప్రబంధమైనని రాష్ట్ర ప్రధానికం వైకాపా పాలనతో విసిగిపోయిందని సీఎం జగన్ రెడ్డి చేష్టలతో విసుకుచింది ఎన్నికలు ఎప్పుడు వస్తాయో చంద్రబాబు నాయుడుని సీఎంగా చేస్తామన్న ఆతృత్తో ఎదురుచూస్తున్నారని ఇప్పుడు చేయాల్సినదల్లా ప్రజల ఆకాం క్షలను ఆలోచనలను ఒడిసిపెట్టి తెలుగుదేశం నాయకగణం ఎన్నికలవేళ ఓటు రూపంలో దక్కించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజా శ్యామలాదేవి యాగం

# బ్రహ్మశ్రీ మురపాక



**పార్వతిపురం రూరల్, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** స్థానిక రైల్వే గేట్ సమీపంలో ఉన్న దుర్గా చెట్టు ఆవరణలో వెలిసి ఉన్నటువంటి శ్రీ విద్యా సర్వమంగళ దేవి పీఠం ఆధ్వర్యంలో శనివారం నుంచి 64 రోజులు పాటు శ్రీ రాజ శ్యామల దేవి మహాయాగం జరుగునని పీఠ వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ మురపాక కాళిదాసు శర్మయ్య జి తెలిపారు. యాగానికి సంబంధించి ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన శుక్రవారం అన్నారు ఇందులో అత్యంత ప్రధానమైన యాగశాల ఏర్పాటు గోపూ పూజ తో పాటు మొదలుపెట్టడం జరిగిందని వేదమంత్రాలు మధ్య అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రముఖ వేద పండితులు యాగానికి హాజరవుతారని , 64 రోజులు పాటు జరిగే రాజ రాజేశ్వరి యాగంలో పాల్గొని అమ్మవారి కరుణాకటాక్షాలు పొందాలని కోరారు.

## సచివాలయం ఇచ్చిన ఇల్లు పత్రాలు

# నిరాకరించిన బ్యాంకు అధికారులు



**సాలూరు, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** పట్టణంలో 11వ వార్డు జన హరిజన పేట దళితులకు గ్రామ సచివాలయం సిబ్బంది ఇల్లు రిజిస్ట్రేషన్ పత్రాలు మంజూరు చేశారు లబ్ధిదారులు రుణం కోసం బ్యాంకుకు వెళితే అధికారులు ఋణము ఇవ్వడం అవ్వదు అని నిరాకరించారు లబ్ధిదారులు సాలూరు టౌన్ పోలీసులకు శుక్రవారం ఉదయం ఫిర్యాదు చేశారు అనంతరం విలేకరులతో మాట్లాడుతూ 40 మంది దళితులకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారని ఇల్లులు శిథిల వ్యవస్థకు చేరుకోవడంతో వైయస్సార్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇల్లు స్థలాలు రిజిస్ట్రేషన్ ఫీజు సచివాలయంలో చెల్లిస్తే రిజిస్ట్రేషన్ చేసి హక్కులు కల్పిస్తామని ప్రకటించారని తెలిపారు రిజిస్ట్రేషన్ పత్రాలు బ్యాంకు అధికారులు వద్దకు రుణం కోసం వెళ్తే బ్యాంక్ అధికారులు నిరాకరించి రుణము ఇవ్వడం జరగదని చెప్పారు లబ్ధిదారులు న్యాయం కోసం సాలూరు పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు అధికారులు జిల్లా కలెక్టర్ స్పందించి లబ్ధిదారులకు న్యాయం చేయాలని మహిళలు కోరుతున్నారు.

# ప్రజల దాహార్తిని తీర్చలేరా..?

## - మహిళలతో కలిసి ఖాళీ బిందెలుతో నిరసన
## - తెదేప నియోజకవర్గ ఇన్చార్జ్ బోనెల



**పార్వతిపురం రూరల్, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** వేసవి రాకముందే మండల ప్రజలకు మంచినీటి ఎద్దుల నెలకొందని ,కనీసం ప్రజల దాహార్తిని తీర్చలేని పరిస్థితిలో జగన్ ప్రభుత్వం ఉందని తెదేపా నియోజకవర్గ ఇన్చార్జి బోనాల విజయ్ చంద్ర ఎద్దేవ చేశారు. మండలంలోని డోకి సెల గిరిజన గ్రామ ప్రజలు గత కొద్దిరోజులుగా త్రాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విషయం తెలుసుకున్న తెదేపా నాయకులు శుక్రవారం గ్రామంలో పర్యటించి వాస్తవ పరిస్థితులను చూశారు. ఈ సందర్భంగా మహిళలతో కలిసి ఖాళీ బిందెలతో ప్రభుత్వ పనితీరును ఎండగడుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈ మేరకు విజయ్ చంద్ర మాట్లాడుతూ కేవలం పైలట్ ప్రాజెక్టు పేరిట కోట్ల ప్రజాధనాన్ని దుర్యోధన చేశారు తప్ప, ప్రజలకు మాత్రం తాగునీరు అందించడంలో విఫలమ య్యారని ప్రభుత్వం పై మండిపడ్డారు. వేసవి రాకముందే గ్రామాల్లో పరిస్థితి ఇలా ఉంటే రానున్న వేసవిలో ప్రజలు నీటి కోసం రోడ్ ఎక్కాల్సిన పరిస్థితి లేకపోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నీటి ఎద్దడి నివారించకపోతే రానున్న రోజులతో మహిళలతో కలిసి మండల పరిషత్ కార్యాలయం ముట్టడిస్తా మని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మండల అధ్యక్షులు బోన్ చంటి, కార్యదర్శి చంద్రమౌళి గొట్ట వెంకట్ నాయుడు కార్యకర్తలతో పాటు పెద్ద సంఖ్యల మహిళలు పాల్గొన్నారు.

# 12 మంది పేకాటరాయల్లు అరెస్ట్



**పాచిపెంట, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** మండలంలో గురువు నాయుడు పేట గ్రా మానికి సంబంధించిన 12 మంది పేకాట రాయు లను శుక్రవారం మధ్యాహ్నం అరె స్టు చేసినట్లు ఎస్సై పి నారా యణ రావు తెలిపారు. గురువు నాయుడు పేట గ్రామం సమీపంలో పేకాట ఆడుతుండగా ఎస్సై పి నారాయణ రావు కి వచ్చిన సమాచారం మేరకు దాడులు నిర్వహించగా 12 మందిని అదుపులోనికి తీసుకోవడం జరిగిందని వారి వద్ద నుండి 18 వేల ఒక వంద రూపాయలను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. 12 మంది పేకాట రాయలపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

## భవిష్యత్ మనుగడ సాగాలంటే

# బాబూ సీయం కావాలి

## పోలిట్ బ్యూరో సభ్యురాలు సంధ్యారాణి



**మక్కువ, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** రానున్న రోజుల్లో రాష్ట్ర భవిష్యత్ మనుగడ సాగాలంటే చంద్రబాబునాయుడు సీయం కావాలని పోలిట్ బ్యూరో సభ్యురాలు, నియోజకవర్గ ఇంచార్జ్ గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. మండల కేంద్రం మక్కువలో "బాబు ష్యూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ" కార్యక్రమాన్ని ఘనంగా శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్ రెడ్డి పాలనలో రాష్ట్ర ప్రజలు తీవ్ర యిబ్బందులుకు గురైయారని, చెప్పుకుంటూ పోతే ఇంకొక నాలుగున్నరేలు కూడా సరిపోదేమోనని ఏద్దేవా చేశారు. ఏ గ్రామానికి వెళ్లిన రహదారులు, లేక నానా అవస్థలుపడుతున్నారన్నారు. ఓ వైపు నిత్యావసర ధరలు, మరో వైపు విద్యుత్ బిల్లులు ధరలు పెంచి సామాన్యులు నడ్డి విరిచేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానికులు ప్రధాన రహదారులు చూస్తే చాలా బాధాకరంగా వుందని, కాలువలు మురికితో పేరుకుపోయి వ్యాధుల బారినపడుతున్నామని, విద్యుత్ బిల్లులు, గ్యాస్ రెట్లు, నిత్యావసర వస్తువుల రేట్లు విపరీతంగా పెరిగిపోయాయని, రోజూ కూలీ చేసుకొనే మాకు ఎలా బ్రతకాలో తెలియటం లేదని ఆమె ముందు వారి గోడు వినిపించారాన్నారు. రానున్న రోజుల్లో టీడీపీ అధికారంలోనికి రాగానే రహదారులు వేయిస్తామని, నిత్యావసరాల వస్తువులు అందరికీ అందుబాటు అందిస్తూ సరళమైన ధరలలో అందించడం జరుగుతుందని, అర్హులైన ప్రతీ లబ్ధిదారులకు అన్ని పథకాలు వర్తింప జెస్తామని హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా టీడీపీ అమలుజేసే పథకాలను తెలియచేస్తూ, పేదలను సంపన్నులు చేస్తాం, ఆదాయం రెట్టింపు చేస్థామని వివరిస్తూ కరపత్రాలను ఇంటి ఇంటికి పంచి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రామంలో రచ్చబండ కార్యక్రమాలను నిర్వహించి ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయిలో వైసీపీ ప్రభుత్వం యొక్క వైఫల్యాలను ఎండగట్టాలని కోరేమన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుల్ల వేణుగోపాల్ నాయుడు, సీనియర్ నాయకులు మావుడి ప్రసాద్నాయుడు, బొంగు వాసుదేవరావు, పట్నాన మల్లేశ్వరరావు, గొంగాడ భూషణ్, చింతల తవిటినాయుడు, బుడిసెట్టి గౌరి, మింది సింహాచలం, పెంట సత్యం, గోదావరి, మింది శ్రీను కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, పాల్గొన్నారు.

# మన ఇంటి పంటే మనకు ఆరోగ్యకరం

**- ప్రతి విద్యార్థి ఇంటి వద్ద కూరగాయలు ఆకుకూరలు పండించు కోవాలి**
**- పర్యావరణ హితంగా జీవించుదాం, ప్రకృతి వనరులు కాపాడుకుందాం**
**- కె ఎం రావు, బి ఎస్ ఎన్ ఎల్ విశ్రాంత డివిజనల్ ఆఫీసర్**



అనకాపల్లి, ఫిబ్రవరి 9 మేజర్‌న్యూస్:మన ఇంటి పంటే మనకు ఆరోగ్యకరం అని బి ఎస్ ఎన్ ఎల్ విశ్రాంత డివిజనల్ ఆఫీసర్ కె ఎం రావు పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం ఉషోదయ జంక్షన్ చెరువులో ఉన్న జి వి ఎం సి ప్రాథమిక పాఠశాల ఎదురుగా ఉన్న కె ఎం రావు ఇంటి వద్ద ప్రకృతి ఆధారంగా పంటలు పండించడాన్ని వీక్షించడానికి 200 మంది విద్యార్థులను గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ తీసుకుని వెళ్ళడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పర్యావరణ హితంగా జీవించాలని, ప్రతి విద్యార్థి తమ ఇంటి వద్ద ప్రకృతి ఆధారంగా కూరగాయలు, ఆకుకూరలు పండించు కోవాలి అని కోరారు. నగరం విస్తీర్ణం పెరగడం తో కూరగాయలు పండించే ప్రాంతం తగ్గుతుందని, రసాయన ఎరువులు రసాయన క్రిమి సంహారకాలు రసాయన కలుపు తీత మందులు విపరీతంగా పెరిగిపోయింది అన్నారు. దీని వల్ల భూమి, జల వనరులు విషతుల్య రసాయనాలతో నిండి పోతున్నాయి ఇది అత్యంత ప్రమాదకరం అని ప్రతిఒక్కరూ తెలుసు కోవాలి అన్నారు. రసాయనాలతో కూడిన ఆహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యం దెబ్బతింటుందని వివరించారు. విశాఖపట్నం లో ఎకో వైజాగ్ లో భాగంగా ఎవరి ఇంటి వద్ద వాళ్ళే కూరగాయలు,



ఆకుకూరలు, పండ్లు పండించు కోవాలి అని జివిఎంసి కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మ ప్రోత్సాహం అందించడం అభినందనీయం అని వివరించారు.ఈ కార్యక్రమంలో మద్దిలపాలెం లోని శ్రీ భావన విద్యా సంస్థ, ఇసుక తోట లోని అక్షర విద్యా సంస్థల విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ కార్యదర్శి జెవి రత్నం, వాలంటీర్లు రాజేశ్వరి రవితేజ తదితరులు పాల్గొని మాట్లాడారు

## ఆడుదాం ఆంధ్ర ఏర్పాట్లను పరిశీలించిన నగర మేయర్



విశాఖపట్టణం, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:-రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి ఎందరో క్రీడాకారులు వస్తున్నందున వారందరికీ ఎటువంటి అసౌకర్యం త్ కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని నగర మేయర్ గొలగని హరి వెంకట కుమారి తెలిపారు శుక్రవారం ఆమె విశాఖ రైల్వే గ్రౌండ్ లో ఏర్పాటు చేస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమ ఏర్పాట్లను రాష్ట్ర పర్యాటక సాంస్కృతి శాఖామాత్యులు ఆర్కే రోజా, పలువురు ఐఏఎస్ అధికారులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో విశాఖ నగర వేదికగా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ముగింపు ఉత్సవాలు విశాఖ నగరంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అందుకు తగిన ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఈనెల 9వ తేదీ నుండి 13వ తేదీ వరకు జరిగే ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుండి ఎంతోమంది క్రీడాకారులు పాల్గొంటున్నారని వారందరికీ వసతితో పాటు త్రాగునీరు పారిశుద్ధ్య నిర్వహణ విద్యుత్తు మొదలైనవి కల్పించడం జరుగుతుందన్నారు.

## మూలుకుద్దిలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం



భీమునిపట్నం రూరల్, ఫిబ్రవరి 09, మేజర్ న్యూస్ : భీమునిపట్నం మండలం లో మూలకుద్దు గ్రామ పంచాయతీలో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల నందు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భముగా శ్రీమతి డా.వి.జానకి,మండల పరిషత్ అభివృద్ధి అధికారి, భీమునిపట్నం ఆధ్వర్యములో జరిగిన కార్యక్రమము నందు విద్యార్థులకు కొన్ని సూచనలు జారీ చేసియున్నారు. నులి పురుగుల నుండి రక్షణకు పరిసరాలను పరి శుభ్రముగా ఉంచాలని మరియు చేతి గోళ్ళను చిన్నవిగా శుభ్రముగా ఉంచుకోవాలని, ఎప్పుడు శుభ్రమైన నీటిని త్రాగాలని, భోజనం చేసే ముందు చేతులు శుభ్రం చేసుకోవాలని సూచించి యున్నారు మరియు వారి చేతులు మీదుగా ఆల్బండాజోలు -400 ఎమ్. జి. టాబ్లెట్లు పిల్లలకి ఇచ్చియున్నారు. ఈ కార్యక్రమములో యం.శివరాణి, మండల విద్యాశాఖాధికారి,భీమునిపట్నం మండలం, ప్రదానోపాధ్యాయులు డి. దాలయ్య బాబు, ఎ.ఎన్.ఎమ్.,శ్రీమతి కవిత, కుమారి పావని , సి.హెచ్.వో. పాల్గొన్నారు

## ఘనంగా జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం

భీమునిపట్నం, ఫిబ్రవరి 09, మేజర్ న్యూస్ : ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగులను నులిమేద్దాం" అనే నినాదంతో జి. వి. యం.సి. ప్రాథమిక పాఠశాల, బంగ్లామెట్ట ఉపాధ్యాయ మరియు ఛాత్రోపాధ్యాయ సిబ్బంది అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా భావించిన ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ దిగ్విజయం చేయాలని ఏ.ఎన్.ఎం ఎస్. హేమలత ఆధ్వర్యంలో ఒకటో వార్డు లో ర్యాలీ నిర్వహించారు. నులి పురుగుల నుండి రక్షణకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, "బహిరంగ ప్రదేశాలలో మలవిసర్జన చేయకూడదని"," ఎప్పుడూ మరుగుదొడ్డిని ఉపయోగించాలని", "చేతి గోళ్లను చిన్నవిగా శుభ్రంగా ఉంచుకోవాలని ","ఎప్పుడూ శుభ్రమైన నీటిని తాగాలని"ప్రధానోపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు తెలియజేశారు. పాఠశాలలోని విద్యార్థులందరికీ "ఆల్బెండ జోల్ మాత్రలు " అందించి ప్రతి ఒక్కరి చేత బాగా నమిలించి మింగించి నీళ్లు తాగించారు. ఒకటి నుండి 19 సంవత్సరాల వయసులోపు పిల్లలకు ఇవి ఎంతో ఉపయోగకరమైనవని హేమలత



తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరహరశెట్టి రమేష్, బుగత మల్లిక, చాత్రోపాధ్యాయులు స్నిగ్ధ, వజీద బషీరా, రమ మరియు జ్యోతి లు పాల్గొన్నారు.

## రహదారి భద్రత అందరి బాధ్యత.



అనకాపల్లి, ఫిబ్రవరి 9, మేజర్ న్యూస్: రహదారి భద్రతా మహోత్సవాల్లో భాగంగా అనకాపల్లిలోని సచివాలయాల సిబ్బందికి ఫ్యూచర్ వరల్డ్ స్కూల్ ఆవరణంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు భద్రతా అంశాలను సచివాలయం సిబ్బందికి వివరించారు. అనంతరం రహదారి భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ట్రాఫిక్ సిఐ పైడపు నాయుడు, పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ నరసింగరావు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రకాష్ రావు, ఎం మురళి కృష్ణ, కే శిరీష, డీఆర్డీఏ పీడీ కె. సాచి దేవి తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఎంటి వి. కెమెరామెన్ ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసిన కలెక్టర్



విశాఖపట్టణం, ఫిబ్రవరి 09 : విధి నిర్వహణలో భాగంగా శుక్రవారం వడదెబ్బకు గురై వైద్య చికిత్స నిమిత్తం కింగ్ జార్జి ఆసుపత్రిలో చేరిన హెచ్.ఎం.టి.వి. కెమెరామెన్ నిఖిల్ (32) ఆరోగ్య పరిస్థితిపై జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున ఆరా తీశారు. కేజీహెచ్ సూపరింటెండెంట్ డా. అశోక్ కుమార్,

**మెరుగైన వైద్య సేవలందించాలని అధికారులకు ఆదేశాలు**

సమాచార పౌర సంబంధాల శాఖ డీడీ వి. మణిరామ్ లకు ఫోన్ చేసిన ఆయన నిఖిల్ తాజా పరిస్థితి, యోగక్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఏ వార్డులో చికిత్స అందుతోంది. కోలుకోవడానికి ఎన్ని రోజులు పడుతుందని అడిగారు. మెరుగైన వైద్య చికిత్స అందించాలని కేజీహెచ్ సూపరింటెండెంట్ ను ఆదేశించారు.ఇదిలా ఉండగా అస్వస్థతకు గురై చికిత్స నిమిత్తం కేజీహెచ్ లో చేరిన నిఖిల్ కు కేజీహెచ్ వైద్యులు పలు వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య స్థితిని తెలుసుకున్నారు. ఎదురు ఎండలో విధులు నిర్వహించటం వల్ల అస్వస్థతకు గురయ్యారని, భయపడాల్సిన పరిస్థితి ఏమీ లేదని వైద్యులు తెలిపారు. రెండు రోజుల్లో పూర్తిగా కోలుకుంటారని వివరించారు. నిఖిల్ కు ప్రస్తుతం కేజీహెచ్ లోని ఈ.ఎం.డి. వార్డులో వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందుతోంది.లజిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ డీడీ వి. మణిరామ్, కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న నిఖిల్ ను పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు

## ఉక్కు ప్రయివేట్ రద్దు అయ్యే వరకూ ఢిల్లీ వదలొద్దు:

**ఆడారి కిషోర్ కుమార్**

**ఢిల్లీ చేరిన స్టీల్ ఉద్యమం, సంఘీభావం తెలిపిన తెలుగు దేశం యువనేత**




విశాఖపట్టణం, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్: విశాఖ పట్నం స్టీల్ ప్లాంట్ (రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్) పరిశ్రమను ప్రైవేటు పరం చేయనీయకుండా పూర్తి స్థాయిలో కాపాడుకున్న తరువాతే ఢిల్లీ నుంచి వెనక్కి వెళ్లాలని తెలుగుదేశం పార్టీ యువనాయకులు ఆడారి కిషోర్ కుమార్ పిలుపు నిచ్చారు. శుక్రవారం ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మిక సంఘాలు, ఉద్యోగ సంఘాలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చేస్తున్నధర్నా శిబిరానికి ఆడారి కిషోర్ కుమార్ సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆంధ్రుల హక్కు..మన విశాఖ హక్కు ఉద్యమ నినాదం తో ఏర్పడిన ఈ స్టీల్ ప్లాంట్ కోసం వెయ్యిరోజుల పాటు ఉద్యమం చేసిన ఉక్కుకార్మికుల సంకల్పం చాలా గొప్పదన్నారు. నాటి ప్రధాని ఇందిరా గాంధీతో పోరాడి సాధించుకున్న ఉత్తరాంధ్రాకి చెందిన స్టీల్ ప్లాంట్ నేడు ప్రైవేటు పరం అయితే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెరిగేలా ఢిల్లీలోనే ఉక్కుకోసం గొప్ప సంకల్పంతో ఆందోళన చేపడుతున్న కార్మికుల కష్టానికి ఫలితం దక్కితీరుతుందన్నారు. ప్రజల మెప్పు కోసం మాట్లాడే ఎంపీలంతా పార్లమెంటు వేదికగా విశాఖ స్టీలు ప్లాంట్ ప్రైవేటైజేషన్ కాకుండా గట్టిగా అడగాల్సిన అవసరం ఉందన్నారు. అధికార పార్టీ ఎంపీలు దీనిపై పార్లమెంట్ లో నోరెత్తిన పాపాన పోలేదన్నారు. విశాఖ ఉక్కును కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ తెలుగువాడిపైనా ఉందన్నారు. చాలా మంది ఎంపీ లు కేంద్రానికి వ్యతిరేకంగా విశాఖ స్టీలు ప్లాంట్ కోసం మాట్లాడితే వారి పై ఈడి దాడులు జరుగుతాయని భయపడుతుండడం సిగ్గుచేటన్నారు. ఎట్టిపరిస్థితుల్లోనైనా స్టీల్ ప్లాంట్ ను రక్షించుకొని ప్రైవేటు పరం కాకుండా అడ్డుకోవాలన్నారు. ఈ ధర్నా లో టిఎన్టీయూసి విళ్లా రామ్మోహనరావు, పోరాట జేఏసి అధ్యక్షులు ఆయోధ్య రామ్, సిఐటియు ఆదినారాయణ, ఐఎన్టీయూసి మంత్రి రాజశేఖర్, ఆంధ్రా మేధావుల ఫోరం అధ్యక్షులు చలసాని శ్రీనివాసరావు, సిబిఐ మాజీ ఐపిఎస్ అధికారి వివి లక్ష్మీనారాయణ, సిపిఐ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# మార్చి 9న జాతీయ లోక్ అదాలత్

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.వి. శేషమ్మ**

విశాఖపట్టణం, ఫిబ్రవరి 09, మేజర్‌న్యూస్: విశాఖపట్టణం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మార్చి 9వ తేదీన జిల్లాలోని అన్ని న్యాయ స్థానాల్లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎం.వి. శేషమ్మ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని న్యాయ స్థానాల్లో పెండింగ్ కేసులు, సివిల్, చెక్ బౌన్స్, బ్యాంకింగ్, మోటార్ ప్రమాదాల నష్ట పరిహారాల కేసులు, సెక్షన్ 138 నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్ చట్టం కేసులు, ఆర్థిక లావాదేవీలు, భూ వ్యవహారాలకు సంబంధించిన కేసులు, కుటుంబ తాగాదాలు, కార్మిక, పారిశ్రామిక వివాదాలు లోక్ అదాలత్ లో పరిష్కారానికి వస్తాయని ఆమె పేర్కొన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు జిల్లా కోర్టు ప్రాంగణంలో ఉన్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో లేదా 0891 - 2560414, 2575046 నంబర్లలో, మెయిల్ vskpdlsa@yahoo.com, dlsa.vsp@gmail.com%\qT సంప్రదించవచ్చని తెలిపారు.

# టీడీపీతోనే దళిత వాడల అభివృద్ధి సాధ్యం

**జగన్ రెడ్డి దళితులపై కక్షతోనే ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు దారిమళ్లింపు.**
**టీడీపీ అధికారంలోకి రాగానే దళిత యువకులను పారిశ్రామిక వేత్తలుగా చేస్తాం.**
**- మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ పీలా గోవింద సత్యనారాయణ**

అనకాపల్లి, ఫిబ్రవరి 9, మేజర్ న్యూస్: పట్టణంలోని 82వ వార్డు పరిధిలోగల పెద్ద రెల్లివీది, ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రాంతాలల్లో వార్డు ఇంచార్జి పోలారపు త్రినాధ్, సూరి సతీశ్ కుమార్ అధ్యక్షతన భవిష్యత్తుకు గ్యారెంటీ- బాబు శ్యూరిటి కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రానికి పట్టిన వైకాపా జబ్బుకు టీడీపీ- జనసేన పోత్తే వ్యాక్సిన్ అని అన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలను అర్హులందరికీ అందిస్తామన్నారు. టీడీపీతోనే దళిత వాడల అభివృద్ధి సాధ్యమని, జగన్ రెడ్డి దళితులపై కక్షతోనే ఎస్సీ సబ్ ప్లాన్



నిధులు దారిమళ్లించేసారని అన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే దళిత యువకులను పారిశ్రామిక వేత్తలుగా చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి భవిష్యత్తుకు గ్యారెంటీ రిజిస్ట్రేషన్లు చేసి పథకాలను ప్రజలకు, మహిళలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొణతాల రత్న కుమారి, ఆకుల నానాజీ, సోమాదుల ఈశ్వరరావు, చెన్నా సత్యవతి, ఏర్రంశెట్టి పోలారావు, గైపురి త్రినాథ్, ఆళ్ళ జగన్, బుద్ధ భూలోక నాయుడు, రాజ్ కుమార్, అనిల్, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పరిహారం, ప్యాకేజీ చెల్లించేవరకు పనులు చేపట్టవద్దు.

నక్కపల్లి(మేజర్ న్యూస్)నక్కపల్లి మండలం లో వైజాగ్ చెన్నై ఇండస్ట్రీల్ కారిడార్ కొరకు సేకరించిన భూములలో ముఖ్యమంత్రి రాష్ట్ర రాజధాని విజయవాడ నుండి ఇక్కడ బల్క్ డ్రగ్స్ ఏర్పాటు చేయడానికి వర్చ్యువల్ గా శంఖుస్థాపన చేస్తారని సమాచారం ఉండటం తో చందనాడ రెవెన్యూ భూములలో కి ఈ ఐదు రెవెన్యూ గ్రామాలు పరిదిలో గల భూములు కోల్పోయిన రైతులు, కూలీలు, మత్స్యకారులు, చేతి వృత్తిదారులకు ఎక్కువ సంఖ్యలో చేరుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ త్రినాథరావు కు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు,నాయకులు, నిర్వాశితులు మాట్లాడుతూ సాగు భూములు కు, చెట్లు కు పూర్తి స్థాయిలో పరిహారం,2013 భూ సేకరణ చట్టం ప్రకారం 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు కు పదిహేను లక్షలు, ఇళ్ళు కోల్పోతున్న వారు కి పునరావాసం, ఇరవై ఐదు లక్షలు రూపాయలు ప్యాకేజీ చెల్లించాలని, వెంటనే ప్రతీ గ్రామంలో గ్రామ సభలు ఏర్పాటు చేసి నిర్వాశితులు సమస్యలు తెలుసుకోవాలని మరియు గ్రామాలు వారీగా ఉన్న సమస్యలు జోనల్ మేనేజర్ దృష్టికి తీసుకుని వెళ్ళారు. జోనల్ మేనేజర్ మాట్లాడుతూ కాగిత రెవెన్యూ పరిధిలోని ఇక్కడ ఇళ్లు కోల్పోయిన ఏడువందల తొంబై ఐదు కుటుంబాలు వారికి ఇళ్లు స్థలాలు ఇచ్చి పునరావాసం కల్పిస్తామని తెలిపారు, సాగు భూములకు పరిహారం చెల్లిస్తామని తెలిపారు, గ్రామ సభలు, ప్యాకేజీ విషయం ఉన్నతాధికారులు దృష్టికి తీసుకుని వెల్తామని తెలిపారు.ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి ఎం.రాజేష్, బుచ్చిరాజుపేట గ్రామ సర్పంచ్ కాళ్ళ శ్రీనివాస్,



అమలాపురం గ్రామ సర్పంచ్ పెదపూడి శంకర్రావు, నాయకులు ఆర్.గోవిందరావు,జీ.వెంకటరమణ,మాజీ ఉప సర్పంచ్ ఎస్.అప్పలరాజు,పి.గంగరాజు,పి.సత్తిబాబు,ఎస్.గోవిందరావు, బాబ్జీ, ప్రసాద్ మత్స్యకార సంఘ నాయకులుశివ, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## టోల్ ప్లాజా తొలగిస్తాం - ఎంపి జీవీఎల్



గాజువాక ,మేజర్ న్యూస్:అగనంపూడి టోల్ ప్లాజా తొలగించాలని పార్లమెంటులో కేంద్ర మంత్రి నితిన్ గట్కారీని గట్టిగా డిమాండ్ చేసిన బీజేపి ఎంపి జీవీఎల్ నరసింహారావుకి న్యూడిల్లీలో ఆయన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కలసి సాలువాతో సత్కరించి విశాఖ వాహనదారుల తరపున ధన్యవాదాలు గాజువాక బీజేపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు జాతీయ యువ మోర్చా కార్యవర్గ సభ్యులు వంశీ యాదవ్ తెలిపారు. అనంతరం ఎంపి జీవీఎల్ మాట్లాడుతూ విశాఖ నగర వాసుల ఎన్నో యేల్ల కళ నెరవేరుస్తూ,మద్యతరగతి ప్రజలపై టోల్ చార్జీల బారాన్ని తొలగించాలని తాను పార్లమెంటులో కోరగా అందుకు సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ నుండి త్వరలో శుభ వార్త వస్తుందని ఆశా బావం వ్యక్తం చేసారు.

## జిల్లా ఎస్పీ గ్రీవెన్స్‌కు 8 అర్జీలు

**సానుకూలంగా స్పందించిన ఎస్పీ కె.వి.మురళీకృష్ణ.**



అనకాపల్లి, ఫిబ్రవరి9, మేజర్ న్యూస్: జిల్లా పోలీసు సిబ్బంది సమస్యలు పరిష్కరించేందుకు ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఐపిఎస్., జిల్లా పోలీసు కార్యాలయంలో వినతులు స్వీకరించేందుకు ఈ గ్రీవెన్స్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ గ్రీవెన్స్ కార్యక్రమంలో 8 మంది పోలీసు సిబ్బంది, జిల్లా పోలీసు కార్యాలయం నందు హాజరై అనారోగ్య, ఉద్యోగ, వ్యక్తిగత సమస్యలను జిల్లా ఎస్పీకి విన్నవించుకోగా ఎస్పీ వారి విన్నపములను పరిశీలించి, సానుకూలంగా స్పందించి, అర్హమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## జీవీఎంసీ గవరపాలెం హైస్కూల్ విద్యార్థులకు ఘంటసాల పాటల పోటీలు.

**విజేతలకు బహుమతు ప్రధానం.**



అనకాపల్లి, ఫిబ్రవరి 9, మేజర్ న్యూస్: స్థానిక సిద్దార్థ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు బల్లా నాగభూషణము ఆధ్వర్యములో పట్టణ జి.వి.ఎం.సి. గవరపాలెము హైస్కూల్లో అమరగాయకులు పద్మశ్రీ ఘంటసాల వెంకటెశ్వరరావు 50 వ వర్ధంతిని పురస్కరించుకొని విద్యార్థులకు ఘంటసాల పాటల పోటీలు కార్యక్రమం నిర్వహించారు. ముందుగా కార్యక్రమంలో ఘంటసాల చిత్ర పటానికి సంస్థ అధ్యక్షులు బల్లా నాగభూషణము పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. హైస్కూల్లో గల విద్యార్ధిని,విద్యార్థులకు నిర్వహించిన ఘంటసాల పాటల పోటీల్లోసుమారు 25 మంది విద్యార్థులు పాల్గొన్నారు. గెలుపొందిన కుమారి బొప్పా వాసవి మహాలక్ష్మీ (ప్రధమ బహుమతి), కుమారి బోడాల ధనశ్రీ (ద్వితీయ బహుమతి),కుమారి దాడి చంద్రిక (తృతీయ బహుమతి),కుమారి ఎం.శ్యామల (నాల్గవ బహుమతి), కుమారి ఎ.గ్రీష్మ సాయిశ్రీ (ఐదవ బహుమతి)లకు హైస్కూల్ హెడ్ఎం ఆదిరెడ్డి సూర్యనారాయణ,ఉపాధ్యాయులు కలసి ప్రశంసా పత్రాలను, ఘంటసాల పురస్కార మెడల్స్ (జ్ఞాపికలు) ను అంద జేసారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి హెచ్ ఎం సూర్యనారాయణ మాట్లాడుతూ శ్రీ ఘంటసాల తెలుగు చలన చిత్ర రంగములో 10 వేల పాటలు, పద్యాలు,శ్లోకాలు, భగవద్గీత, పుష్ప విలాపం వంటి ఎన్నో కావ్యాలను తన గొంతు ద్వారా ఆలపించి మహోన్నత కీర్తిని అంతర్జాతీయ పటం మీద నిలబెట్టారని అన్నారు. నిర్వాహక సంస్థ అధ్యక్షుడుబల్లా నాగభూషణము మాట్లాడుతూ తెలుగు సినీ పరిశ్రమలో గాయకునిగా పద్మశ్రీ బిరుదు పొందిన ప్రముఖ గాయకుడు శ్రీ ఘంటసాల ఆని, వారు తెలుగు జాతికి,తెలుగు సినిమా పాటల ద్వారా తెలుగు భాష ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప మహనీయుడని ఇటువంటి మహోన్నత గాయకుని విగ్రహాన్ని అనకాపల్లి పట్టణంలో ఏర్పాటు చేసి వారి స్మృతికి చిహ్నముగ, చిరస్థాయిగా ఘంటసాల ఖ్యాతికి తార్కాణముగా నిలిచి పోయేలా నిర్మించాలని స్థానిక ప్రజా ప్రతినిధులకు, జిల్లా కలెక్టర్ కి, జి.వి.ఎం.సి(విశాఖ) కమీషనరుకి విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. అలాగే ప్రభుత్వం ఘంటసాలకి భారత రత్న పురస్కారాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమములో సిద్దార్ద సంస్థ ఉపాధ్యక్షులు పట్నాల కృష్ణ మోహన్, కార్యదర్శి వినకోట నీలేశ్ గుప్తా, సహాయ కార్యదర్శి రొబ్బి మల్లేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు బొడ్డు సోమరాజు,కొత్తూర్తి రామారావు, హైస్కూల్ ఉపాధ్యాయులు కె.దుర్గా ప్రసాదరావు, కె.రాము, ఎ.అచ్చియ్య నాయుడు, ఎమ్.రత్న కుమారి, పూర్ణిమ, స్వర్ణమయి పాలేశ్వరి, స్కూల్ విద్యార్ధిని విద్యార్థులు పాల్గొన్నారు

## పాండ్రంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ట్యాబ్ లు పంపిణీ



పద్మనాభం, ఫిబ్రవరి9, మేజర్ న్యూస్ :మండలంలో పాండ్రంగి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం ఎంపీపీ. క.రాంబాబు ట్యాబ్ లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలను అన్ని విదాల అభివృద్ధి చేసి అహ్లాదకరమైన వాతావరణం కల్పించిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. ఈ ట్యాబ్ ల ద్వారా ఉత్తమమైన విద్యను నేర్చుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ నారాయణమ్మ, పి.ఎ.సి.ఎస్.చైర్మన్ అముజూరి అప్పారావు,నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాడంగిలో డీవార్మింగ్ డే



**బాడంగి, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** బాడంగి జడ్పీ పాఠశాలలో జాతీయ నులుపురుగుల నిర్మూలన డే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం విద్యార్థులకు ప్రజా ప్రతినిధులు ఎంపీడీవో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేతుల మీదుగా ఆల్బెండజోల్ మాత్రలను విద్యార్థులకు వేయించారు ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ విద్యార్థులు పరిశుభ్రంగా ఉంటూ తమ పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉంచుకుంటే నులిపురుగులు శరీరంలోకి రావని నులుపురుగులు ఉంటే విద్యార్థులలో రక్తహీనత పోషకాహార లోపం,ఆకలి మందగించడం, నీరసం ఆందోళన కడుపునొప్పి,వికారం వాంతులు, విరోచనాలు, బరువు తగ్గటం వంటి ఇబ్బందులు వస్తాయని కావున ప్రతీ విద్యార్థి తప్పకుండా ఆల్బాండజోల్ మాత్రలు మింగాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయులు, ఎంఈఓ రాజేశ్వరి ప్రధానోపాధ్యాయులు సత్యన్నారాయణ జడ్పిటిసి రామారావు స్థానిక ఎంపీటీసీ డి. శ్రీనివాసరావు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అజోల్ల సాగుపై రైతులకు అవగాహన

## సెంచూరియన్ యూనివర్సిటీ విద్యార్థులు మేఘన, చైతన్య



**సీతంపేట, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** అజోల్ల సాగుపై దాని ఉపయోగాలపై మరియు పెంపకంపై జాగ్రత్తలను సెంచూరియన్ (పర్లాకిమిడి ) యూనివర్సిటీ వ్యవసాయ విభాగం విద్యార్థులు సీతంపేట కు చెందిన మేఘన, చైతన్యలు శుక్రవారం ఓ ప్రకటన లో తెలిపారు. గుసాని లోని దేవిటి గ్రామంలో రైతులకు అల్లా కోసం అవగాహన కల్పించారు. ఇది ఇతర అన్ని మొక్కలు మాదిరి కాకుండా దానికి అవసరమైన నత్రజని ఎరువులను వాతావరణం నుంచి నేరుగా పొందుతుందన్నారు. అంటే పంటలకు అవసరమైన నత్రజని ఎరువులను వాతావరణ నుంచి నేరుగా పొందగలదు. జీవ ఎరువులు, పశువుల మేత, చేపలు మేకలు, గొర్రెలు నాటు కోళ్లు సహా ఇతర జీవాలకు అవసరమైన నత్రజని సహజీవన ఇంధన ఎరువులను స్వయంగా ఉత్పత్తి చేయగలదు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విద్యార్థులు. మేఘన, ఎస్ చైతన్యలుతోపాటు యూనివర్సిటీ విద్యార్థులు సమీరా, అక్షయ, అనూష పాల్గొన్నారు.

# కాళికాదేవికి పంచామృతాలతో కూడిన అభిషేకాలు



**పూసపాటిరేగ, ఫిబ్రవరి 9, మేజర్ న్యూస్:** మండలంలోని కుమిలి పురాతన ద్వాదశ దేవాలయంలో వహించేసి ఉన్న కాళికాదేవి ఆలయంలో చొల్లంగి అమా వాస్య సందర్భంగా పంచామృతా లతో కూడిన అభిషేకాలను శుక్రవారం ఘనం గా జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకు లు కొమ్మాపల్లి కామేశ్వర శర్మ ఆధ్వర్యంలో అభిషేకాలను నిర్వహించా రు. అమ్మవారికి శుద్ధోదన స్నానం తో పాటు పట్టు వస్త్రా లు వివిధ రకాల పూలతో అమ్మవారిని అలంకరించారు. పలు రకాల పళ్ళ రసాల తో పాటు పంచామృతాలతో కూడిన అభిషేకాలను నిర్వహించారు. శక్తి స్వరూప ి ణి అయిన అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలను కూడా నిర్వహించారు. లోక కళ్యాణార్థం అమ్మవారికి ప్రత్యేక హెూమాలను కూడా నిర్వహించారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి లక్ష్మీ బుద్ధ నగేష్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

# మేడివాడ ఉపాధ్యాయుడు మహాలక్ష్మి నాయుడుకు ఒంగోలులో సన్మానం



**రావికమతం, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** మండలంలో మేడివాడ జిల్లా పరిషత్ హైస్కూల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు బి. మహాలక్ష్మి నాయుడు ను ప్రకాశం జిల్లా కేంద్రం ఒంగోలులో శుక్రవారం ఘనంగా సన్మానించారు. దివ్యాంగ విద్యార్థులకు ట్యాబులలో బోధన చేసే ప్రత్యేక ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చేందుకు మహాల క్ష్మినాయుడును ప్రభుత్వం నియమించింది. ఒంగోలు సాయిబాబా సెంట్రల్ స్కూ ల్లో నిర్వహించిన శిక్షణ పూర్తి అయిన సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్యేక ఉపాధ్యాయులు మహాలక్ష్మి నాయుడు లో ఘనంగా సన్మానించారు.

# పెసర, మినుము పంటలకు సోకిన బూడిద తెగులు

## వ్యవసాయ అధికారిణి రూప



**రావికమతం, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** పెసర మినుము పంటలకు సోకిన తెగులు నివారించనీ యెడల దిగుబడి గణనీయంగా తగ్గుతుందని మండల వ్యవసాయ అధికారిణి రూప తెలిపారు. చినపాచిలి గ్రామంలో సాగులో ఉన్న మినుము పెసర పంటలను ఆమె శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పంటలకు బూడిద తెగులు సోకినట్టు గుర్తించారు. ఈ తెగులు నివారణకు వేటబుల్ సల్ఫర్ మూడు గ్రాములను లీటరు నీటికి కలిపిన ద్రావణాన్ని పైరుపై పిచికారి చేయాలని రైతులకు సూచించారు.

# పోలింగ్ కేంద్రాలలో అన్ని సౌకర్యాలు ఉండాలి

## - విద్యుత్తు నీటి సదుపాయం తప్పనిసరి
## - జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ దిశ నిర్దేశం

**పార్వతీపురం, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** ఎన్నికల నిబంధన వలి మేరకు పోలింగ్ కేంద్రాలలో అవసరమైన అన్ని సదుపాయాలు తప్పక ఉండాల్సిందేనని అందులో ఇతరత్రా ఆలోచనలకు రాజీకి పోకూడదని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం కురుపాం నియోజకవర్గ పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. అందులో భాగంగా గుమ్మలక్ష్మం పురం మండలం దుడ్డుకల్లు బాలేసు భద్రగిరి కేంద్రాలను పరిశీలించి ఉన్నటువంటి మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో విద్యుత్తు, నీటి సదుపాయము మరుగుదొడ్లు ర్యాంపు సౌకర్యము తో పాటు బౌలింగ్ నిర్వహణకు అనుకూలమైన సదుపాయాలు అన్ని ఉండాలని ఆదేశించారు. దుడ్డుకల్లో ఆశ్రమ పాఠశాల తనిఖీ.. పర్యటనలో భాగంగా దుడ్డుకలు వద్ద ఉన్న గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు విద్యార్థుల హాజరు విద్యాభ్యాసము పిల్లల ఆసక్తి రానున్న పదవ తరగతి పరీక్షలలో హాజరుకానున్న విద్యార్థుల వికాసాన్ని పరిశీలించారు. పది పరీక్షలకు విద్యార్థులను ఏ మేరకు తర్ఫీదు ఇస్తున్నది వారి యొక్క సామర్థ్యాన్ని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆరోగ్యమే మహాభాగ్యం నా నుండి నా ముందుగా విద్యార్థులు ఆరోగ్యంగానూ ఉండాలన్న ఆలోచనతో వారికి అందిస్తున్న భోజన సదుపాయాలను స్వయానా చూసి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం విద్యార్థులు అందరికీ భోజన సదుపాయాలు క్రమం తప్పకుండా అందుతున్నాయో లేదో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల బాధ్యులను మాట్లాడుతూ చేయవద్దని చదువుతోపాటు



ఆటలు ఆరోగ్యం ముఖ్యమని ఆఫీసుగా ఉపాధ్యాయులు ముందుకు పోవాలని సూచించారు.

**అంగన్వాడీలు పట్టుదిట్టంగా పనిచేయాలి**

మండలంలోని భద్రగిరి నందున్న అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేపట్టారు.కేంద్రంలో ఉన్న పిల్లల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు వారి ఎత్తు వయసుకు తగ్గ బరువు ఉన్నది లేనిది తనిఖీ చేసి మరి చూశారు. గర్భిణీలకు అందిస్తున్న పౌష్టికాహారం పై నిర్వాహకురాలు అడిగి తెలుసుకున్నారు ముఖ్యంగా ఇస్తున్న పౌష్టికాహారం నేరుగా గర్భిణీలకే అందుబారని వారే తీసుకునే విధంగా జాగ్రత్తలు చేపట్టాలని కుటుంబంలో ఇతరులు పౌష్టికాహారాన్ని తీసుకోకుండా గర్భిణీలకు అందిస్తే వారి ఆరోగ్యం అంతగా ఉండి ఆరోగ్యవంతమైన బిడ్డలను కంటారని ఈ దశలో వారు ఆరోగ్యమే ప్రధానమని తెలిపారు ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

# ఏపీ ఫుడ్ కమిషన్ మెంబర్ కాంతారావు పర్యటన

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** భాగంగా కోటబొమ్మాళి మండలం లోని చీపురుతోట గ్రామం లోని రేషన్ డిపోని తనిఖీ చేయగా కాటని పరిశీలించగా సరిఅయిన సమయానికి రెన్యువల్ చేయించుకోలేదు అందువలన ఫైన్ వేయమని తునికల శాఖలను అదేచించడం జరిగింది మరియు స్టాక్ బోర్డ్ లేనందువలన మెమో ఇవ్వలని సివిల్ సివిల్ సప్లై అధికారులను ఆదేశించడం జరిగింది అలాగే అంగన్వాడీని పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అం దించాలని లేకపోతే తదుపరి చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది కోటబొమ్మాళి జడ్పీ హైస్కూల్ మధ్యాహ్నం భోజన పథకాన్ని తనిఖీ చేయడం జరిగింది తనిఖీల్లో భాగంగా పప్పు తగిన మోతాదు లేదని గ్రహించారు దీని మీద తగు చర్యలు తీసుకోవాల్సిందిగా పౌర సరఫరా శాఖకు ఆదేశించడం జరిగింది ఫుడ్ కమిషన్ మెంబర్ మరియు అధికారులు దగ్గరుండి విద్యార్థులకు భోజనం వడ్డించడం జరిగింది అనంతరం విద్యార్థులు యోగక్షేమాలు తెలుసుకోవడం జరిగింది అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఏపీ ఫుడ్ కమిషన్ నెంబర్ కాంతారావు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధి కోసం అమ్మ ఒడి నాడు నేడు విద్యా కానుక గోరుముద్ద జగనన్న ఆణిముత్యాలు జగనన్న విదేశీ విద్యా దీవెన లాంటి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి విద్యారంగ అభివృద్ధి కోసం గౌరవ



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారు కావున విద్యార్థులు వారి అవకాశం చేసుకొని వారి అవకాశాలను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని చెప్పి ఆకాంక్షించారు కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారులు గోపాల్ రావు దామోదర్ రావు ఫుడ్ సేఫ్టీ అధికారులు తూనిక కొలతలు అధికారులు విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# సిపి ఆక్వా పరిశ్రమ వ్యర్థాలను అరికట్టాలంటూ నిరసన

## పరిశ్రమ పరిసర ప్రాంతాలకు చెందిన మహిళతో కలిసి తాసిల్దార్‌కు వినతి

**పూసపాటిరేగ, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** మండలంలోని గీతలు చోడవరం సమీపంలో ఉన్న సిపి (చరోన్ పోక్ పాండ్) ఆక్వా పరిశ్రమ వ్యర్థాలను అరికట్టేలా చర్యలు తీసుకోవాలంటూ చోడవరం, కనిపెట్ట, అగ్రహారం గ్రామాలకు చెందిన మహిళలు కార్మిక పక్ష నాయకుడు నల్ల అప్పలరాజు తో కలిసి తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని శుక్రవారం చేపట్టారు. ముందుగా కార్యాలయంలో ఉన్న తాసిల్దార్ ప్రవల్లికను కలిసి సిపి ఆక్వా పరిశ్రమ వ్యర్థాలపై తాసిల్దారు ప్రవల్లికకు వినతి పత్రాన్ని అందజేశారు. పరిశ్రమ వ్యర్థాలు వలన మంచినీటి బావులతో పాటు బోర్లు కూడా పూర్తిగా పెద్ద జలాలుగా మారి ఆ నీటిని తాగడం వలన పలు రోగాల బారిన పడుతున్నామంటూ తాసిల్దార్ కి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. నీటి కాలుష్యంతో పాటు గాలి కాలుష్యం వలన కూడా తమ గ్రామాల్లో నివసించలేని పరిస్థితి ఏర్పడిందని ఇలా అయితే గ్రామాలను తాము ఖాళీ చేయాల్సి ఉంటుందని ఇప్పటికైనా తమ మొర ఆలకించి పరిశ్రమ




యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలంటూ మహిళలంతా తాసిల్దార్ ప్రవల్లిక తమ గోడును వెల్లబోసుకున్నారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయం ముందు సిపి ఆక్వా పరిశ్రమ విడిచి పెడుతున్న వ్యర్థాలకు ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు.

# జాతీయ నులి పురోగుల నివారణ దినోత్సవ వేడుకలు

**తెర్లాం, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ వేడుకలు శుక్రవారం తెర్లాం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో బి మధుసూదన రావు మాట్లాడుతూ ముఖ్యంగా విద్యార్థులు నులుపురుగుల నివారణ కోసం విధిగా ఈ మాత్రలు వాడాలని సూచించారు. అలాగే తాసిల్దార్ ఎస్ దిలీప్ చక్రవర్తి మాట్లాడుతూ పిల్లల్లో రక్తహీనత రానీయకుండా ను నివారణ కోసం ఈ మాత్రలు విద్యార్థులు వాడేలా చూడాలని ఉపాధ్యాయులను కోరారు. అలాగే తెర్లాం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిని డాక్టర్ దివ్యభారతి మాట్లాడుతూ నులిపురుగుల వలన రక్తహీనత క్షీణించి తద్వారా అనారోగ్యానికి గురవుతారని అందుకు విధిగా విద్యార్థులు ఈ మాత్రలు నమలి మింగి ఆరోగ్యం కాపాడు కోవాలనే ఆమె సూచించారు. అదేవిధంగా మండల విద్యాశాఖ అధికారి జే త్రినాధ రావు మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన నులిపురుగుల నివారణ మాత్రలు అన్ని పాఠశాలల విద్యార్థులు వినియోగించుకునేలా ఉపాధ్యాయులు చూడాలని ఆయన కోరారు. అలాగే బాడంగి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని రాజ్యలక్ష్మి కుసుమూరు అంగనవాడి కేంద్రంలో పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వీరితోపాటు తెర్లాం జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు



రమేష్ ఉపాధ్యాయులు ఐసిడిఎస్ తెర్లాం సెక్టార్ సూపర్వైజర్ ఉషారాణి లోచర్ల పెరుమాలి నెమలం క్లస్టర్ సూపర్వైజర్ వెంకటలక్ష్మి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర హెల్త్ అసిస్టెంట్ గంగు నాయుడు అంగనవాడి కేంద్ర 5 కార్యకర్త వై శ్రీదేవి కార్యక్రమంలో ఉపాధ్యాయ వైద్య సిబ్బంది ఆశా వర్కర్లు అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి ఓటమి ఖాయం

## జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు



**వి మాడుగుల, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** వచ్చే ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటమి ఖాయమని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు పిలుపునిచ్చారు. శుక్రవారం మాడుగుల ఘాట్ రోడ్డు జంక్షన్‌లో నియోజకవర్గ జనసైనికుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ టిడిపి, జనసేన పొత్తులో ఎవరికి సీటు కేటాయించినా గెలుపే లక్ష్యంగా కృషి చేయాలన్నారు. వైసిపి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. జనసేన పార్టీ సిద్ధాంతాలను, పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలన్నారు. పార్టీ నిర్ణయాలకు కట్టుబడి అందరూ నడుచుకోవాలని కోరారు. ఉమ్మడి విశాఖ జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ మాడుగుల ఎమ్మెల్యే సీటు ఎవరికి కేటాయించిన సమిష్టిగా పని చేసి విజయం సాధించుకోవాలన్నారు. సొంత చెల్లి, తల్లి ఇద్దరూ వైసిపి ప్రభుత్వం పోవాలని కోరుతున్నారంటే జగన్‌మోహన్‌రెడ్డి పాలన ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ సుందరపు విజయ్ కుమార్, ఉత్తరాంధ్ర ఇన్‌చార్జ్ సుందరపు సతీష్ కుమార్, మాడుగుల నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ రాయపురెడ్డి కృష్ణతో పాటు మండలంలోని జనసేన నాయకులు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# విజయ బాబు సేవలు మరువలేనివి

## మార్కెట్ కమిటీ చైర్మన్ - ఏడువాక వెంకట సత్యారావు



**చోడవరం, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** చోడవరం వ్యవసాయ మార్కెట్ లో కార్యదర్శిగా పనిచేస్తున్న కె.విజయబాబు సేవలు మరువలేనివని, చోడవరం మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక వెంకట సత్య రావు అన్నారు. గత రెండు ఏళ్ళుగా పని చేస్తున్న విజయబాబు పదోన్నతి పై కొత్తవలస బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో అనకాపల్లి లో సూపర్వైజర్ గా పనిచేసిన ఎస్ .బంగారు రాజు చోడవరంకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం మార్కెట్ కమిటీ చైర్మన్ సత్య రావు ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసి, విజయబాబును ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కెటింగ్ జిల్లా అధికారి బి. రవి కిరణ్ పాల్గొని విజయబాబు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నయవంచక పాలనను తరిమి కొట్టి టిడిపిని గెలిపించండి

## మండలకన్వీనర్ తోట మొఖలింగం



**సీతంపేట, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** గుడ్ మార్నింగ్ సీతంపేటగిరిజన మనుగడే లక్ష్యంగా చేసుకుని ప్రతి గిరిజన అభివృద్ధే ధ్యేయంగా ముందుకు వెళ్దాం అని గుడ్ మార్నింగ్ సీతంపేట కార్యక్రమం కి ప్రాణం పోసిన తెలుగు దేశం పార్టీ ఇంఛార్జి నిమ్మక జయకృష్ణ ఆదేశాల మేరకు సొమగండి శుక్రవారం వెళ్ళటం జరిగింది. గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి శూన్యం చేసిన ఈ నయవంచక పాలన నీ తరిమి కొట్టే దాకా ఈ గుడ్ మార్నింగ్ సీతంపేట కార్యక్రమం నిర్వహించి ప్రజలలో మరింత సూపర్ సిక్స్ పథకాలు చేరే విధంగా కృషి చెయ్యాలి అని నాయకులకు, కార్యకర్తలకు, అలాగే టిడిపికి ఓటేసి జయకృష్ణని గెలిపించాలని మొఖలింగం కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఐటిడిపి కోఆర్డినేటర్ ఇమరక పవన్,మండల కన్వీనర్ సవర తోట ముఖలింగం, సవర సొడంగి, సూర్య రావు, బి ఎల్ ఎసుధ, బాలరాజు తదితరులు పాలుగొన్నారు.

# సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

## ఎంపీపీ కళ్యాణి వెల్లడి



**పూసపాటిరేగ, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** జగనన్న ప్రభుత్వం ఆరోగ్యమే మహాభాగ్యం అన్న లక్ష్యంగా పనిచేస్తుందని ఎంపీపీ మహంతి కళ్యాణి అన్నారు. మండలంలోని చౌడమ్మ అగ్రహారం సచివాలయం పరిధిలో రెండో విడతలో భాగంగా జగనన్న ఆరోగ్య శిబిరాన్ని ఎంపీపీ మహంతి కళ్యాణి జే సి ఎస్ మండల కన్వీనర్ మహంతి శ్రీనివాసరావు వైస్ ఎంపీపీ చంటిరాజు, స్థానిక సర్పంచ్ కొత్తకోట శ్రీరాములు తో కలిసి లాంఛనంగా శుక్రవారం ప్రారంభించారు. ఆరోగ్య సిబ్బంది పర్యవేక్షణలో వివిధ వ్యాధులకు సంబంధించి వైద్య పరీక్షలను నిర్వహించారు. కంటి వెలుగు కింద కంటి పరీక్షలను నిర్వహించగా అందులో 14 మందికి కంటి అద్దాల తో పాటు ఉచితంగా మందులను ఎంపీపీ కళ్యాణి చేతుల మీదుగా అందజేశారు.

# ఘనంగా జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం



**లక్కవరపుకోట, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** మండలము లోని జమ్మదేవి పేట జ్యోతిరావు పూలే బాలికల పాటశాలలో శుక్రవారం జాతీయ నిలుపురుగుల నివారణ దినోత్స వాన్నీ ఎచ్ ఎం యూ విజయకుమార్ అద్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భముగా మేజర్ ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగుల ను నులిమేద్దాం' అనే నినాదంతో పాఠశాల, సిబ్బంది అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నులి పురుగుల నుండి రక్షణకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, 'బహిరంగ ప్రదేశాలలో మలవిసర్జన చేయకూడదని ఎప్పుడూ మరుగుదొడ్డిని ఉప యోగించాలని', 'చేతి గోళ్లను చిన్నవిగా శుభ్రంగా ఉంచుకోవాలని ఎప్పుడూ శుభ్రమైన నీటిని తాగాలని ప్రధానోపాధ్యాయులు విజయ కుమార్ తెలియజేశారు. పాఠశాలలోని విద్యార్థులందరికీ "ఆల్బెండ జోల్ మాత్రలు " అందించి ప్రతి ఒక్కరి చేత బాగా నమిలించి మింగించి నీళ్లు తాగించారు. ఒకటి నుండి 19 సంవత్సరాల వయసులోపు పిల్లలకు ఇవి ఎంతో ఉపయోగకరమైనవని సచివాలయ ట ఏ ఎన్ ఎం తెలియ జేసారు.

# పోస్టల్ బ్యాలెట్‌పై డిక్లరేషన్ సరి చూసుకోవాలి

## డ్వామా పిడి చిట్టిరాజు



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** పోస్టల్ బ్యాలెట్ పై ఉన్న డిక్లరేషన్, సంబంధిత ఫారాలు అన్ని సరి చూసుకోవాలని డ్వామా పిడి చిట్టిరాజు చెప్పారు. సర్వీసు ఓటర్లు, డ్యూటీ చేసిన వారి ఓట్లనేవి రెండు రకాలుగా ఉంటాయన్నారు. పోస్టల్ బ్యాలెట్ కు అవసరమైన పేపర్లు కలిపి పెట్టాలని వివరించారు. పోస్టల్ బ్యాలెట్ కు అన్ని పక్కాగా ఉంటేనే ఆ ఓట్లను పరిగణనలోకి తీసుకుంటారని చెప్పారు. డిక్లరేషన్లు శాసన సభ, పార్లమెంటులకు వేర్వేరుగా ఉంటాయన్నారు. ఎన్నికల కమిషన్ ఇచ్చిన సూచనలు చూసుకోవాలని తెలిపారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సార్వత్రిక ఎన్నికలు - 2024లకు సంబంధించి శుక్రవారం (ఎఎల్ఎంటి) మాస్టర్ ట్రైనర్స్ శిక్షణ తరగతులలో జిల్లా మాస్టర్ ట్రైనర్స్ చిట్టిరాజుతో పాటు మెప్మా పిడి కిరణ్ కుమార్, గార మండలం ఉప్పరవానిపేట పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. శేషగిరిరావులు పాల్గొని పోస్టల్ బ్యాలెట్, ఈవిఎంలు, పోలింగ్ సంబంధిత అంశాలపై అవగాహన కల్పించారు. మెప్మా పిడి కిరణ్ కుమార్ సెక్టోరియల్ అధికారులు ఎన్నికల్లో ఎలాంటి విధులు నిర్వహిస్తున్నదీ అవగాహన కల్పించారు. ప్రతీ అంశంపైన చాప్టర్ వారీగా చర్చ రూపంలో నిర్వహించారు. ఎన్నికల కమిషన్ ఇచ్చిన సూచనలు బాగా చదువుకోవాలన్నారు. సూక్ష్మ పరిశీలకులు చేయవలసిన విధులు, బాధ్యతలుపై అవగాహన కల్పించారు. ఈవిఎంలపై మెప్మా పిడి కిరణ్ కుమార్, కె.శేషగిరిరావులు అవగాహన కల్పించారు. పోలింగ్ పై ప్రధానోపాధ్యాయులు కె. శేషగిరిరావు మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఇచ్చిన సూచనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. పోలింగ్ అంశాలపై చర్చించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో శాసన సభ స్థాయి మాస్టర్ ట్రైనర్స్, తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు

## ఎంపీపీ బి. ప్రమీల



**పాచిపెంట, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల్లో క్రికెట్ విభాగానికి సంబంధించి జిల్లాలో మొదటి స్థానం సాధించిన సాలూరు నియోజకవర్గ జట్టును అధికారులు డిస్క్వాలిఫై చేయడంపై పాచిపెంట ఎంపీపీ బి ప్రమీల స్పందిస్తూ శుక్రవారం తన చాంబర్లో పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గిరిజన మారుమూల ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారుల యొక్క ప్రతిభను వెలికి తీయాలని ప్రధాన ఉద్దేశంతో ఆడుదాం ఆంధ్ర అనే మెగా క్రీడా సంబరానికి శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. ఈ క్రీడా సంబరం రాష్ట్రవ్యాప్తంగా సక్సెస్ ఫుల్ గా జరిగినప్పటికీ కూడా పార్వతీపురం మన్యం జిల్లా కి వచ్చేసరికి కొంతమంది అధికారుల ఏకపక్ష నిర్ణయాలు పక్షపాత ధోరణితో ఈ క్రీడా సంబరం అపహాస్యపాలు చేశారు అని అన్నారు. ఈనెల రెండవ తేదీ నుంచి పార్వతీపురం మన్యం జిల్లాలో జిల్లాస్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం జరిగిందని, క్రికెట్ విభాగానికి సంబంధించి సాలూరు నియోజకవర్గం జట్టు మరియు పార్వతిపురం నియోజకవర్గం జట్టు ఫైనల్ లో తలపడగా, పార్వతీపురం జట్టుపై పాచిపెంట జట్టు సుమారు 40 పరుగుల తేడాతో విజయం సాధించడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్, జెసి, డి ఎస్ డి ఓ క్రికెట్లో ప్రథమ స్థానాన్ని పొందిన పాచిపెంట జట్టుకు బహుమతులు అందిస్తూ ప్రశాంసా పత్రాలు ఇవ్వడం జరిగిందని అయితే పోటీ జరిగిన నాలుగు రోజుల తర్వాత పార్వతీపురం జట్టుకు చెందినటువంటి కొంత మంది సభ్యులు పాచిపెంట జట్టు సభ్యులు నిబంధనలకు విరుద్ధంగా అడడం జరిగింది అని కలెక్టర్ కు ఫిర్యాదు చేశారని, ఆ మాట పాచిపెంట క్రీడాకారులకు ఫోన్లో చెప్పి పాచిపెంట జట్టును జిల్లా క్రీడా అధికారులు డిస్ క్వాలిఫై చేయడం జరిగిందన్నారు...నిజంగా అలా చేయవచ్చా అన్నారు. ఒక్కసారి విజయం ప్రకటించిన తర్వాత ఆ జట్టును ఎలా డిస్క్ క్వాలిఫై చేస్తారన్నారు. నిజంగా అ జట్టు నిబంధనలకు విరుద్ధంగా ఆడినట్లు అయితే ఆట ఆడించే సమయంలో అక్కడ ఉన్నటువంటి అధికారులు ఏం చేశారని, ఆట ముగిసి బహుమతులు అందించిన నాలుగు రోజుల తర్వాత పాచిపెంట జట్టు డిస్క్ క్వాలిఫై చేయడం అంటే ఏదో దురుద్దేశం తో చేశారని అనుమానం వ్యక్తం చేశారు. ఒకవేళ జట్టు నిబంధనలకు విరుద్ధంగా ఆడినట్లు అయితే జట్టు డిస్క్ క్వాలిఫై చేయడంతో పాటు సంబంధిత అధికారులపై కూడా వెంటనే చర్యలు తీసుకోవాలి, అలా చర్యలు తీసుకోకుండా ఒక టీం నే డిస్క్ క్వాలిఫై చేసారు అంటే చాలా అనుమానాలకు త్రావిస్తుందన్నారు. అధికారులు వ్యవహరించిన తీరుతో ప్రభుత్వానికి పూర్తిస్థాయిలో చెడ్డ పేరు వస్తుంది. ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటే భవిష్యత్తులో ఇంకెప్పుడైనా ఇటువంటి మెగా క్రీడా సంబరాలు ఏర్పాటు చేస్తే యువత పాల్గొనడానికి ఆసక్తి చూపుతారా అని ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్ ఈ విషయంపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేసి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని లేదంటే న్యాయ పోరాటం చేస్తామన్నారు. యువతకు అన్యాయం చేస్తూ. ఈ ఎన్నికల సమయం లో ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావాలని ప్రధాన ఉద్దేశంతోనే, దుశ్చర్యకు పాల్పడిన ఏ అధికారిని కూడా విడిచిపెట్టే పరిస్థితి లేదన్నారు.

# 16 నుంచి కళాశాలలో లాంగ్ టర్మ్ ఇంటెన్షిప్స్



**అరకులోయ, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో లాంగ్ టర్మ్ ఇంటెన్షిప్స్ కార్యక్రమం చేపట్టనున్నట్టు స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్.రామకృష్ణ తెలిపారు. స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఆయన విలేకరులతో శుక్రవారం మాట్లాడుతూ కళాశాలలో ఈనెల 16వ తేదీ నుంచి మే నెల 15వ తేదీ వరకు లాంగ్ టర్మ్ ఇంటెన్షిప్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. కళాశాలలో విద్యనభ్యసిస్తున్న చివరి సంవత్సరం విద్యార్థినీలందరూ ఈ లాంగ్ టర్మ్ ఇంటెన్షిప్స్ కార్యక్రమంలో విధిగా పాల్గొనాల్సి ఉంటుందని ఆయన చెప్పారు. డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థినీల విద్యా ప్రగతిపై అంచనా వేసేందుకు ఈ కార్యక్రమం చేపడుతున్నామ న్నారు. విద్యార్థినీలు అతి సులువుగా ఉద్యోగ ప్రయత్నాలు చేసుకోవడానికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని, ఈ లాంగ్ టర్మ్ ఇంటెన్షిప్స్ విద్యార్థినీలకు మరింతగా ప్రయోజనకరంగా ఉంటుందని ఆయన తెలిపారు. డిగ్రీ కళాశాలకు చెందిన అధ్యాపకులుమెంటార్లుగా వ్యవహరించి ఈ కార్యక్రమం చేపట్టనున్నారని, ఈ మేరకు విద్యార్థినీలందరూ అవకాశాన్ని సద్వినియోగ పరుచు కోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్. రామకృష్ణ కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పట్టాసీ. చలపతిరావు, అధ్యాపకులు డాక్టర్ బలరాం, డాక్టర్ మురళి, డాక్టర్ సుభాన్ ప్రసాద్, డాక్టర్ స్వర్ణలత, డాక్టర్ లక్ష్మి, దివ్య మౌనిక, ప్రణీత, రోజారాణి, అన్నపూర్ణ, లాలికుమారి, సంధ్య, బోధనేతర సిబ్బంది గోపాలకృష్ణ, సునీల్, సుందరరావు, రిచా, చంటిబాబు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# ఉచిత డీఎస్సీ శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు డిమాండ్




**అరకులోయ, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** పాడేరు సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) పరిధిలో ఉచిత డీఎస్సీ శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి ఆదివాసీ అభ్యర్థులకు శిక్షణ ఇవ్వాలని అల్లూరి సీతారామరాజు జిల్లా, ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్ చేసింది. స్థానిక ఆదివాసీ గిరిజన సంఘం కార్యాలయ భవనంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి పొద్దు. బాలదేవ్ మాట్లాడారు. పాడేరు ఐటీడీఏ పరిధిలోకి వచ్చే చింతపల్లి, అరకులోయ, పాడేరు వంటి ప్రధాన కేంద్రాల్లో ఉచిత శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి డీఎస్సీ అభ్యర్థులకు ఉచితంగా శిక్షణ ఇవ్వాలని అధికారులను ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయడంతో ఉన్నత చదువులు చదివి ఇళ్లల్లో ఖాళీగా ఉన్న లక్షలాదిమంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం శిక్షణ పొందేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. పట్టణాల్లో గల కోచింగ్ సెంటర్లకు లక్షలు చెల్లించి శిక్షణ పొందేందుకు ఆర్థిక స్తోమత లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆదివాసి బిడ్డలు ఐటిడిఏ శిక్షణ ఇప్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారని ఆయన తెలిపారు. పేదరికంలో మగ్గుతున్న ఆదివాసి నిరుద్యోగుల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని ఐ టి డి ఏ అధికారులు ముఖ్య కేంద్రాల్లో శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన డీఎస్సీ నోటిఫికేషన్ కు అనుబంధంగా ఆదివాసీ ప్రత్యేక డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గిరిజన సంక్షేమ శాఖ, మండల ప్రజా పరిషత్ పాఠశాలలలో గత కొంతకాలం నుంచి భర్తీ కాకుండా ఉన్న ఉపాధ్యాయ పోస్టులలో అర్హులైన నిరుద్యోగులను నియమించి ఉద్యోగ అవకాశాలను కల్పించి ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఉచిత డీఎస్సీ శిక్షణ కేంద్రాల ఏర్పాటు, ఆదివాసీ స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ జారీచేసే అంశాలపై పాలకులు, ఉన్నతాధికారులకు వినతి పత్రాలు అందజేయనున్నట్టు పొద్దు.బాలదేవ్ తెలిపారు. విలేకరుల సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం మండల శాఖ నాయకులు బుజ్జిబాబు, నాని బాబు,కె.బుజ్జి బాబు తదితరులు పాల్గొన్నారు.

# అరకులోయలో నేషనల్ డీ వార్మింగ్ డే



**అరకులోయ, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** అరకులోయ మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, అంగన్వాడి కేంద్రాల్లో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని (నేషనల్ డీ వార్మింగ్ డే) శుక్రవారం నిర్వహించారు. ప్రభుత్వ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విద్యాసం స్థలు, అంగన్వాడి కేంద్రాలలో కళాశాలల అధ్యాపకులు, పాఠశాలల ఉపాధ్యాయు లు, అంగన్వాడి కేంద్రాల కార్యకర్తలు, క్షేత్రస్థాయి వైద్య సిబ్బంది కలిసి ఈ కార్యక్రమాన్ని సంపూర్ణంగా చేపట్టారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులు, అంగన్వాడి కేంద్రాలలోని పిల్లలకు నులి పురుగుల నివారణ మాత్రలను వేయించారు. గ్రామస్థాయి వైద్య సిబ్బంది పర్యవేక్షణలో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేపట్టిన నేషనల్ డీ వార్మింగ్ డే కార్యక్రమం ముగింపు సందర్భంగా ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భరత్ కుమార్ నాయక్ మాట్లాడుతూ పొట్టలో ఉన్న వ్యర్థాలను ఈ మందులు నాశనం చేస్తాయన్నారు. రక్తహీనత నివారణకు నులి పురుగుల మందు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్ర మంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్స్ వై.విజయలక్ష్మి, ఎం.అనిత కుమారి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. పుష్పరాజ్,కో ఆర్డినేటర్ పి. కొండబాబు, అధ్యాపకులు గణేష్, సుందరీరాణి, గురయ్య, లచ్చన్న, కామేష్, అప్పారావు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## డి వార్మింగ్ డే ను బహిష్కరించిన ఆశా కార్యకర్తలు



**రావికమతం, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** మండలంలో శుక్రవారం నిర్వహించిన డి వార్మింగ్ డే ను ఆశా కార్యకర్తలు బహిష్కరించారు. కనీస వేతనం పెంచడం తో పాటు వివిధ డిమాండ్ల సాధనకై విజయవాడ ధర్నాకు వెళుతున్న ఆశాలను గృహ నిర్బంధం చేసినందుకు నిరసనగా నులి పురుగు మాత్ర లు పంపిణీ కార్యక్రమాన్ని బహిష్కరించమని ఈ సంఘ కార్యదర్శి వి సత్యవతి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఆశ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించి స్థానిక నాలుగు రోడ్లు కోడల వద్ద మానవారంగా ఏర్పడ్డారు . సందర్భంగా సత్యవతి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు వేతనాల పెంచాలన్న న్యాయమైన డిమాండ్ సాధనకై ఈనెల 7 న విజయవాడలో ధర్నా తలపెట్టిన విషయం తెలిసిందే అన్నారు. దీనికి వెళ్ళనీయకుండా ఆశా కార్యకర్తలను ఎక్కడకక్కడే గృహనిర్బంధం చేశారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. చర్చలకు పిలిచిన రాష్ట్ర నాయకులును అన్యాయంగా అరెస్ట్ చేశారని ధ్వజమెత్తారు.. రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరి కి తగిన సమయంలో సరైన రీతిలో తమ సంఘ సభ్యులు ప్రతీకారం తీర్చుకో అన్నారని ఆమె హెచ్చరించారు.

# ఆశా కార్యకర్తలు నిరసన



**గొలుగొండ, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని ఆశా కార్యకర్తలు శుక్రవారం గొలుగొండ తహశీల్దార్ కార్యాలయం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పని భారం తగ్గించాలని, చనిపోయిన కార్యకర్తల కుటుంబాలను ఆదుకోవాలని, ఆశా కార్యకర్తలకు గ్రూపు ఇన్స్యూరెన్స్ ఏర్పాటు తదితర డిమాండ్లు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆశా కార్యకర్తల అధ్యక్షులు కె.చిట్టమ్మ, మండల అధ్యక్షురాలు ఎం.కుమారి, మండల కన్వీనర్ మాతమ్మ, కె.గౌతమి, ఆశ కార్యకర్తలు పాల్గన్నారు.

# చోడవరంలో ఆశ వర్కర్ల నిరసన




**చోడవరం, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** ఆశా వర్కర్లపై ప్రభుత్వం నిరంకుశ ధోరణికి చోడవరం లో ఆశ వర్కర్లు శుక్రవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నుండి కొత్తూరు జంక్షన్ వరకు ర్యాలీగా వచ్చి తమ సమస్యలు పరిష్కరించాలంటూ నినాదాలు చేసుకుంటూ నిరసన తెలిపారు. శాంతి యుతంగా తమ సమస్యలపై నిరసన వ్యక్తం చేస్తున్న ఆశా వర్కర్లపై ప్రభుత్వం అణచివేత ధోరణి అవలంబించడం సరి కాదని, ప్రభుత్వం తక్షణం స్పందిం చి తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ల తో పాటు వారికి మద్దతుగా ఎస్ఎఫ్ఐ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నేత శంకర్ పై దాడి



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** ఎచ్చెర్ల మండల వైస్ ఎంపీపీ ప్రతినిధి, వైయస్సార్సీపీ నేత జరుగుల శంకర్ పై గుర్తు తెలియని వ్యక్తులు శుక్రవారం రాత్రి దాడి చేశారు. తన వాహనంపై వస్తున్న శంకర్ ను ఎచ్చెర్ల సమీపంలోని ట్రిబుల్ ఐటీ వద్ద త్రోవకాసి దుండగులు దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో తీవ్రం గా గాయ పడిన శంకర్ ను చికిత్స కోసం శ్రీకాకు ళం లోని ఆసుపత్రికి తరలించారు. దాడికి పాల్పడిన వారి కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఈ ఘటనతో ఎచ్చెర్ల లో టెన్షన్ వాతావరణం నెలకొంది. పూర్తి వివరాలు తెలియవలిసిఉంది.

# మాడుగులలో టీడీపీ సమావేశం



**వి మాడుగుల, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** మాడుగుల టిడిపి కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు అద్దేపల్లి జగ్గారావు అధ్యక్షతన మండల టీడీపీ నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జగ్గారావు మాట్లాడుతూ బాబు షూరిటీ కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకి ఉచిత బసౌకర్యం, 18 సంవత్సరాల నుండి నిండిన 59 సంవత్సరాల వరకు ఉన్న ప్రతి మహిళకి నెలకి 1500 చొప్పున ఇస్తున్నారని, ప్రతి కుటుంబానికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నారని, నిరుద్యోగులకు ప్రతి నెల 3000 రూపాయలు జీవన భృతి ఇస్తున్నారని, రైతులకి వ్యవసాయ పెట్టుబడి నిమిత్తం సంవత్సరానికి 20వేల రూపాయలు ఇస్తున్నారని, తల్లికి వందనం పేరున ఎంతమంది పిల్లలు చదివిన ప్రతి ఒక్కరికి సంవత్సరానికి 15 వేల రూపాయలు చొప్పున ఇస్తున్నారని ఇలా పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ప్రతి గ్రామంలో ఓటర్ లిస్ట్‌లో తప్పుడు నమోదులు ఉంటే వాటిని తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు, ఓంద్రు గంగమ్మ కృష్ణ, తెలుగు యువత అధ్యక్షుడు వడ్డీ రాజ్ కుమార్, క్లస్టర్ ఇన్‌చార్జ్ పి.రమేష్, బి.శ్రీనివాస్,జి.శ్రీరామ్మూర్తి, మాజీ సర్పంచ్ సన్యాసిరావు, మండల ఉపాధ్యక్షులు బుద్దాల రమణ, టౌన్ ప్రెసిడెంట్ రంజిత్ వర్మ, బీసీ సెల్ జిల్లా సెక్రెటరీ కాశి బాబు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి మార్వాడి ఈశ్వరరావు, వమ్మలి సర్పంచ్ ఎస్ఎస్.నాయుడు, గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు అనుబంధ సంఘ సభ్యులు, యూనిట్ ఇన్చార్జులు, బూత్ ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు.

## మరుపాక మోడల్ స్కూల్‌కు చెందిన ఎనిమిది మంది విద్యార్థులకు

**రావికమతం, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** మండలంలో మరుపాక మోడల్ స్కూల్ కు చెందిన ఎనిమిది మంది విద్యార్థులకు నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్షిప్లు మంజూరు అయ్యాయని ప్రిన్సిపల్ కె సత్య సునీల్ తెలిపారు. ఈ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న 30 మంది విద్యార్థులు ఈ స్కాలర్షిప్ కోసం ప్రవేశ పరీక్షలో పాల్గొన్నరని ప్రిన్సిపల్ తెలిపారు. వీరిలో వర్షిని, తులసి, అంజలి, సతీష్, కుమార్ రాజా, వెంకట హర్ష, మురళి, సుహాన్ లకు స్కాలర్షిప్లు మంజూరు చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ అయ్యాయని ప్రిన్సిపాల్ తెలిపారు. వీరికి 9 నుంచి ఇంటర్మీడియట్ వరకు ఏడాదికి 12,వేలు చొప్పున స్కాలర్షిప్ విడుదల అవుతుందన్నారు.

## తనకు న్యాయం చేయాలని వృద్ధురాలు వినతి



**గొలుగొండ, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** తనకు న్యాయం చేయాలంటూ మం డలంలోని పాతకృష్ణదేవిపేటకు చెందిన వృద్ధురాలు నడిగట్ల నూకాలమ్మ శుక్రవారం ఆవేదన వ్యక్తం చేసింది. సుమారు 50ఏళ్లుగా తనకు చెందిన స్థలంలో నివాసం ఉంటుండగా గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు దౌర్జన్యం చేసి తాను ఉంటున్న పాకను కూల్చివేశారన్నారు. దీనిపై తనకు న్యాయం చేయాలంటూ తహశీల్దార్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందని ఆమె తెలిపారు.

## ఏఎల్‌పురంలో నులిపురుగుల నిర్మూలన దినోత్సవం



**గొలుగొండ, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** గొలుగొండ మండలం ఏఎల్ పురం మేజర్ పంచాయతీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహిచారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెల భాస్కర్ నాయుడు, గ్రామ సర్పంచ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు లోచల సుజాత, ఎంపిపి గజ్జలపు మణికుమారిలు అల్బెండోజోల్ మాత్రలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు మంచి ఆహారాన్ని తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో రోజుకో మెనూ చొప్పున పౌష్టికాహారాన్ని అదిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యాధికారులు ఆశ వర్కర్లు పాల్గన్నారు.

# ట్రాఫిక్ నియమాలు పాటించాలి : సి.ఐ

## కళాశాల కూడలిలో వాహన తనిఖీలు



**నరసన్నపేట, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణం కళాశాల కూడలి ప్రాంతంలో నరసన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. ప్రసాదరావు ఆధ్వర్యంలో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. ప్రతి ఒక వాహన చోదకులు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగి ఉండాలని, శిరస్త్రాణం ధరించి ద్విచక్ర వాహనాలు నడపడం శ్రేయస్కరమని, తల్లిదండ్రులు 18 సంవత్సరాలు నిండని పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని, అన్నారు. యువకులు అతివేగంతో వాహనాలను నడపడానికి గమనించిన సిఐ వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. అతివేగం ప్రమా దకరమని, పట్టణ ప్రాంతాలలో వేగవంతమైన వాహన చోదన వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని, డ్రైవింగ్ లైసెన్స్, సి బుక్ వాహన చోదకుడు వెంట ఉంచుకోవాలని, ట్రిబుల్ రైడింగ్ చేయకూడదని యువతకు ఉద్బోధించారు.

# దొండపూడి ఓటర్లకు అవగాహన



**రావికమతం, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** రానున్న ఎన్నికలలో ఈవీఎం లో ఓటు వేయడంపై దొండపూడి ఓటర్లకు శుక్రవారం అవగాహన కల్పించారు. పోలింగ్ కేంద్రాల వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఈవీఎం, వివి పాట్ పరికరాలు ప్రదర్శించారు.. ఇక్కడ కు వచ్చిన ఓటర్లు ఓటు వేయడంలో లేవనెత్తిన అనుమానాలను ఎమ్మార్వె సతీష్ నివృత్తి చేశారు. ఈవీఎంలో అభ్యర్థికి వేసిన ఓటు సక్రమంగా ఉన్నది లేనిది వివి పాట్ లో చ్చు నని తెలిపారు.

## మైనర్ బాలికపై అత్యాచారం చేసిన వ్యక్తిని పోస్కో కేసు నమోదు

**పెదబయలు, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** మండలం, అడుగులు పుట్టు పంచాయతీ లకే పుట్టు గ్రామంలో మైనర్ బాలికపై అదే గ్రామానికి చెందిన వ్యక్తి యాచారం చేయడంతో పోస్కో కేస్ నమోదు చేశామని ఎస్సై మనోజ్ కుమార్ తెలిపారు శుక్రవారం విలేకరులకు అందించిన వివరాల మేరకు లకే పోటు గ్రామానికి చెందిన 22 సంవత్సరాల వయసు గల వ్యక్తి, 07 సంవత్సరాలు గల మైనర్ బాలికపై పాప స్కూలుకు వెళ్ళుచున్న క్రమంలో, స్కూలుకు వెల్లే మార్గం మధ్యలో మాయ మాటలు చెప్పి పాపను, పాప వాళ్ళ అక్క చదువుకున్న తురకలవలస స్కూలుకు తీసుకువెళ్లి మీ అక్కను చూసి వద్దామని, చెప్పి, తీసుకువచ్చే క్రమంలో గ్రామానికి సమీపంలో గల అటవీ ప్రాంతంలో తీసుకెళ్లి కుమార్తెను అత్యాచారం చేసి నట్లు బాలిక తల్లిదండ్రులు ఫిర్యాదులో పేర్కొన్నరు మైనర్ బాలిక అత్యాచార ఘటనపై పోస్కో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తూ బాలికకు మెడికల్ టెస్ట్ కు పంపినట్లు ఎస్సై మనోజ్ కుమార్ తెలిపారు.

## 36మందికి స్కూల్ అసిస్టెంట్‌లుగా పదోన్నతులు

### డిప్యూటీ డైరెక్టర్ ఎం అన్నదొర



**సీతంపేట, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** సీతంపేట ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిని కల్పనా కుమారి ఆదేశాలు మేరకు శుక్రవారం ఐటీడీఏ పనిచేస్తున్న తెలుగు 16మందికి, హిందీ 14మందికి, పిడి లుగా అరుగురికి స్కూల్ అసిస్టెంట్ లుగా పదోన్నతులు కల్పించామని గిరిజన సంక్షేమ డిప్యూటీ డైరెక్టర్ ఎం అన్న దొర ఓ ప్రకటన లో తెలిపారు. పదోన్నతులు పొందిన వారికి తమ కార్యాలయంలో ఉత్తర్వులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీడిఈఓ ఏ. లిల్లిరాణి, సూపరేండెంట్ దేస్, సీనియర్ అసిస్టెంట్ హరగోపాల్, ఏఎంఒ కోటిబాబు, సిఎం ఓ చిరంజీవి, కమిటీ సభ్యులు శ్రీనివాస్ రావు, కామేశ్వరరావు, సూర్యం పాల్గొన్నారు

## మంచినీటి ప్రాజెక్ట్ సంరక్షణకి పూనుకున్న ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు



**గొలుగొండ, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** గొలుగొండ మండలం లింగంపేట పంచాయతీలో భారీ మంచినీటి ప్రాజెక్టును 2013-14 మధ్య సుమారు 12 కోట్ల వ్యయంతో గొలుగొండ మండలంలో ఉన్న 16 గ్రామాలకు మంచినీరు అందించేందుకు నిర్మించారు. ప్రాజెక్టు చుట్టూ ఇసుక నిల్వలు పెరిగి వేసవిలో కూడా నీటి ఎద్దడిని లేకుండా చేయుట కొరకు నీటిపారుదల శాఖ అధికారులు ప్రాజెక్టు నిర్మించిన బద్దేరు గెడ్డలోనే కరకట్ట నిర్మించారు. ఇదే అదునుగా పంచాయతీలోని కొందరు వ్యక్తులు ఒక సమూహంగా ఏర్పడి ప్రాజెక్టు చుట్టూ ఉన్న ఇసుక మొత్తాన్ని తవ్వుకుంటు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండానే ఇసుక ర్యాంపులు ఏర్పాటు చేసుకుంటున్నారు. ఈ ర్యాంపుల నుండి ఇసుకను నాటు బండ్లు ద్వారా బద్దేరు గెడ్డ లోపల నుండి లింగంపేట మెయిన్ రోడ్డుకి దేవాదాయశాఖ భూమిలో నుండి ఏర్పాటు చేసుకున్న ప్రత్యేక మార్గం ద్వారా ముందుగా ఏర్పాటు చేసుకున్న స్టాకు పాయింట్‌కి తరలించి , అక్కడ నుండి మండలంలో గల పలు గ్రామాలకు ట్రాక్టర్లతో సరఫరా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇలా ప్రాజెక్టు చుట్టూ ఉన్న ఇసుకను అక్రమంగా తరలించడంతో ప్రోజెక్టు చుట్టూ పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి నీటి ప్రవాహం నిలిచిపోవడంతో ప్రోజెక్టు చుట్టూ ఉన్న నీరంతా కలుషితమైంది. ఈ సమాచారం తెలుసుకున్న ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ప్రాజెక్టును సంరక్షించే పనిలో పడ్డారు. దానిలో భాగంగా శుక్రవారం ప్రాజెక్టు ఉన్న ప్రాంతంలోకి ఇసుక బండ్లు వెళ్లకుండా జేసీబీ సహాయంతో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు గోతులు తవ్వించారు. ఈ చర్యల పట్ల గ్రామస్థులు, రైతులు హర్షం వ్యక్తం చేశారు.